www.bharathasakthi.com

# భారత శక్తి

VOICE OF INDIAN

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి : 21 | సంచిక : 03 | ఆదివారం,జూన్ 7 , 2026 | పేజీలు : 12 | వెల : 1.00

## హైదరాబాద్‌కు ఉపశమనం.. పలు ప్రాంతాల్లో వర్షం



**హైదరాబాద్ (భారత శక్తి)** గత కొద్దిరోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమైన ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులకు శనివారం ఉపశమనం లభించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురియడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. శనివారం సాయంత్రం గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, బోరబండ, యూసుఫ్‌గూడ, ఎస్ఆర్ నగర్, సనత్‌నగర్, ఉప్పల్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై వర్షం కురిసింది. దీంతో ఎండ వేడిమి నుంచి నగరవాసులకు ఊరట లభించింది. ఇక పొరుగున ఉన్న రంగారెడ్డి జిల్లాలోని కొహెడ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

### ఆ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే

## చర్యలు తప్పవు

### - మంత్రి సీతక్క వార్నింగ్



**హైదరాబాద్ (భారత శక్తి)** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సర్ అధికారులతో మంత్రి సీతక్క ఈరోజు(శనివారం) సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఆ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు.. మంత్రి సీతక్క వార్నింగ్ హైదరాబాద్, జూన్6 (ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సర్ అధికారులతో మంత్రి సీతక్క సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మహిళా భవనాల నిర్మాణ పురోగతిని రోజూ పరిశీలిస్తామని తెలిపారు. మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. 8 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు.ఇవి మహిళల ఆత్మగౌరవ భవనాలని మంత్రి సీతక్క అభివర్ణించారు. ఈ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఎంపీడీవోలు ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత, పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పనుల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి పనుల్లో లక్ష్యాల సాధించాలని అధికారులకు.. మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.




# విద్యావ్యవస్థ వైఫల్యాలపై

# రగిలిన జంతర్ మంతర్!

**- లీకేజీలపై 'బొద్దింకల' పోరు.. విద్యాశాఖ మంత్రి రాజీనామాకు డిమాండ్.. ఢిల్లీని చుట్టుముట్టిన యువత!**




**న్యూఢిల్లీ జూన్ 6,(భారత శక్తి బ్యూరో):** దేశ విద్యావ్యవస్థను కుదిపేస్తున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) ప్రశ్నపత్రాల లీకేజీ, కేంద్ర మాధ్యమిక విద్యా మండలి (సీబీఎస్ఈ) ఆన్‌లైన్ మార్కుల మూల్యాంకన (ఓఎస్ఎం) వ్యవస్థలోని అక్రమాలకు వ్యతిరేకంగా దేశ రాజధానిలో శనివారం ఉవ్వెత్తున నిరసన వ్యూహం ఎగిసిపడింది. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలనే ప్రధాన డిమాండ్‌తో 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) పిలుపునిచ్చిన నిరసన ప్రదర్శన.. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. అంతర్జాల వేదికగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ సామాజిక మాధ్యమ ఉద్యమ సంస్థ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అమెరికాలోని బోస్టన్ నగరం నుండి నేరుగా ఢిల్లీ చేరుకుని ఈ ఆందోళనకు నాయకత్వం వహించారు.

### విమానాశ్రయం నుంచే సమర శంఖం

ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన అభిజీత్ దీప్కే.. 'భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆత్మకథ' పుస్తకాన్ని చేతితో పట్టుకుని ప్రదర్శిస్తూ విమానాశ్రయం నుండి నేరుగా ఉదయం 11 గంటలకు జంతర్ మంతర్ నిరసన ప్రాంతానికి చేరుకున్నారు. ఈ పిలుపుతో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి

2లో..



## గవర్నర్‌ను కలిసిన

## రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ బృందం

**- స్థానిక సంస్థల బలోపేతంపై చర్చ; 'అభయ హంట్ ది సమ్మర్' రెండో దశ ప్రారంభం**

**హైదరాబాద్, జూన్ 6 (భారత శక్తి):** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య శనివారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. చైర్మన్‌తో పాటు ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి, రంగరాజు, మెంబర్ సెక్రటరీ పి. కాత్యాయని దేవి ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలు, స్థానిక సంస్థల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారు సంక్షిప్తంగా చర్చించారు.

మరోవైపు, జేఎన్‌టీయూ (JNTU) ఉపకులపతి టి. కిషన్ కుమార్ రెడ్డి, భారత ప్రభుత్వ మింట్ చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ రమాకాంత్ దీక్షిత్, బీజేపీ తెలంగాణ శాఖ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె. మాధవి కూడా లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిశారు.

### 'అభయ హంట్ ది సమ్మర్ 2026' రెండో దశ ప్రారంభం

ఎండ తీవ్రతకు, వడదెబ్బ బారిన పడే వీధి వ్యాపారులు, రోజువారీ కూలీలు, రోడ్డు పనుల కార్మికులు, నిరాశ్రయులను రక్షించే లక్ష్యంతో అభయ ఫౌండేషన్ రూపొందించిన "అభయ హంట్ ది సమ్మర్ 2026" రెండో దశ కార్యక్రమాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శనివారం లోక్‌భవన్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో 500 గొడుగుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. షార్ ప్రాజెక్ట్స్, యతపు కన్సల్టింగ్ సంస్థల సీఎస్ఆర్ (CSR) ఆర్థిక సహకారంతో, సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో సేకరించిన 3000 గొడుగులను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వామి బాలచంద్ర, ధర్మకర్త గుబ్బ విద్యాసాగర్, షార్ ప్రాజెక్ట్స్, యతపు కన్సల్టింగ్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

2లో..

## ఏపీ సీఎం చంద్రబాబుతో

# రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు

**- సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే హక్కు రేవంత్ కు లేదన్న హరీశ్**

**- కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదని వ్యాఖ్య**

**- ఈ ఏడాది 75 శాతం కృష్ణా నీటిని ఏపీ వాడుకుందని ఆరోపణ**



**హైదరాబాద్, (భారత శక్తి)** పాలమూరు ప్రాజెక్టు సందర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు.ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన హరీశ్ రావు...బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్ర భయంతోనే సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కరువైందని, సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని స్పష్టం చేశారు. "అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల

2లో..

### కోటిచెరువు భూమిని

## వెంటనే వెనక్కివ్వు

**పవన్ కల్యాణ్‌పై కవిత ఫైర్**



**హైదరాబాద్, (భారత శక్తి)** తెలంగాణ రాజకీయాల్లో భూకబ్జాల వ్యవహారం ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్సెస్ కవితగా మారి సరికొత్త వివాదానికి తెరలేపింది. హైదరాబాద్‌లోని 'కోటిచెరువు' శిఖం భూమిని పవన్ కల్యాణ్ కబ్జా చేశారంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లోని పార్టీ ఆఫీస్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. పవన్ గనుక ఆ భూమిని ఆక్రమించలేదని చెబితే, వెంటనే ఆ స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించి, అక్కడి నిర్మాణాలను, మట్టిని తొలగించాలని డిమాండ్ చేశారు.(నీటిపారుదల శాఖ రికార్డుల ప్రకారం ఆ 10 ఎకరాల భూమి పూర్తిగా 'శిఖం' (ప్రభుత్వ) భూమి అని కవిత స్పష్టం చేశారు. కానీ రిజిస్ట్రేషన్ సమయంలో కేవలం 3 ఎకరాలను మాత్రమే శిఖం భూమిగా చూపి, మిగిలిన 7 ఎకరాలను 'మాగాణి' (ప్రైవేట్) భూమిగా మార్చేశారని.. ఇది స్పష్టమైన నిబంధనల ఉల్లంఘనే అని ఆమె ఎండగట్టారు. ఇటీవల పవన్ చేసిన "తెలంగాణ మీ అబ్బ సొత్తా.. మీ జాగీరా?" అనే వ్యాఖ్యలపై కవిత అత్యంత ఘాటుగా స్పందించారు. "అవును, ఇది కచ్చితంగా మా జాగీరే! 1,200 మంది అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ ఇది. ఇది తెలంగాణ ప్రజల సొత్తు, ఎవరి ముత్తాతలదో కాదు'' అని కవిత ప్రతిస్పందించారు.ఆంధ్రప్రదేశ్‌లో రాజధానిని కూడా నిర్మించలేకపోయిన పవన్.. ఇప్పుడు

2లో..



### సర్వే చేస్తాం.. తేడాగా ఉన్నవాళ్లను

# వదిలించుకుంటాం

**- పనితీరు ఆధారంగానే పార్టీలో గుర్తింపు ఉంటుందని చంద్రబాబు స్పష్టీకరణ**

**- తప్పులు చేసేవారిని వదిలించుకుంటానని హెచ్చరిక**

**- డీఎస్సీపై 'గొడ్డలి పార్టీ' దుష్ప్రచారాన్ని ఆధారాలతో తిప్పికొట్టామన్న ముఖ్యమంత్రి**

**- లోకేష్ పట్టుదలతో పనిచేసి మంగళగిరిని టీడీపీకి కంచుకోటగా మార్చారని ప్రశంస**

**- ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నామని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని శ్రేణులకు సూచన**

2లో..

## ఐరాసలో పాక్‌కు భారత్ గట్టి కౌంటర్..

### కశ్మీర్‌పై మరోసారి స్పష్టత

**- ఐరాసలో జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన పాకిస్థాన్‌కు భారత్ కౌంటర్ - కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని, విడదీయరానిదని స్పష్టీకరణ**

**- గిల్గిట్-బల్టిస్థాన్‌లో పాక్ ఎన్నికల నిర్వహణపై తీవ్ర నిరసనం- ఆక్రమించిన ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని డిమాండ్**

జమ్మూకశ్మీర్ అంశంపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) వేదికగా పాకిస్థాన్ చేసిన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. జమ్మూకశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని, అది తమ అంతర్గత వ్యవహారమని గట్టిగా స్పష్టం చేసింది. శుక్రవారం ఐరాస సర్వసభ్య సమావేశంలో భద్రతా మండలి వార్షిక నివేదికపై చర్చ సందర్భంగా ఈ పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్ ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించగా, ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పి. హరీశ్ తీవ్రంగా స్పందించారు. "జమ్మూకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతం భారత్‌లో అంతర్భాగం, ఎప్పటికీ విడదీయలేనిది. దీనికి విరుద్ధంగా చేసే వాదనలకు చారిత్రక ఆధారాలు లేవు. పాకిస్థాన్ చేస్తున్న నిరాధార వాదనలు ఈ వాస్తవాన్ని మార్చలేవు" అని ఆయన తేల్చిచెప్పారు. ఐరాస వేదికలను పాకిస్థాన్ తన రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు.మరోవైపు, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని గిల్గిట్-బల్టిస్థాన్‌లో జూన్ 7న ఎన్నికలు నిర్వహించాలన్న పాకిస్థాన్ నిర్ణయంపై భారత విదేశాంగ శాఖ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఆ ప్రాంతాన్ని పాకిస్థాన్ ఆక్రమించుకుందని స్పష్టం చేసింది. అక్కడ జరుగుతున్న



మానవ హక్కుల ఉల్లంఘనలు, ఆర్థిక దోపిడీని కప్పిపుచ్చుకోవడానికే ఈ ఎన్నికల నాటకానికి తెరలేపిందని ఆరోపించింది. ఆక్రమిత ప్రాంతాలను తక్షణమే ఖాళీ చేయాలని భారత్ డిమాండ్ చేసింది.అయితే, గిల్గిట్-బల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ చేసిన వ్యాఖ్యలను పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం తోసిపుచ్చింది. భారత్ ఆరోపణలు నిరాధారమైనవని పేర్కొంది.

### లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో

## కేంద్రం చెలగాటం: మహేశ్ గౌడ్

**హైదరాబాద్, (భారత శక్తి)** నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో పరీక్షను రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని చేతగానితనం వల్ల లక్షలాది విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు.



దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. నీట్ పరీక్ష వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యావ్యవస్థ వైఫల్యాలపై రగిలిన జంతర్ మంతర్!




తరలివచ్చిన వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత రాజధాని వీధులను నిరసన నినాదాలతో హోరెత్తించారు. నిరసన ప్రాంగణానికి చేరుకున్న నాయకుడికి మద్దతుదారులు 'భారత మాతకు జై', 'విప్లవం వర్ధిల్లాలి' (ఇంక్విలాబ్ జిందాబాద్), 'జై భీమ్' అంటూ ఆకాశాన్ని తాకేలా నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు.

### 'బొద్దింకల' వేషధారణతో వినూత్న నిరసన

ఈ ఆందోళనలో అనేకమంది యువకులు 'బొద్దింకల' వేషధారణలో (కాక్రోచ్ దుస్తులు ధరించి) హాజరై నిరసన తెలపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండగడుతూ విద్యార్థులు..
"మేము మేక్ ఇన్ ఇండియా (భారత్‌లోనే నిర్మిద్దాం) అని అడిగితే.. మీరు లీక్ ఇన్ ఇండియా (భారత్‌లోనే లీక్ చేద్దాం) ఇచ్చారు"
అంటూ రాసి ఉన్న నిరసన పలకలను (ప్లకార్డులను) ప్రదర్శించారు. కేంద్ర మంత్రి తక్షణమే వైదొలగాలంటూ పెద్ద ఎత్తున ఒత్తిడి తెచ్చారు.

### "బొద్దింకలకు భయం ఉండదు.. చావు లేదు!"

ఈ సందర్భంగా నిరసనకారులను ఉద్దేశించి అభిజీత్ దీప్కే చేసిన ప్రసంగం ఆలోచింపజేసేలా సాగింది.
"బొద్దింకలకు భయం ఉండదు, విపత్కర పరిస్థితుల్లోనూ అవి చనిపోవు. దేశ యువత కూడా ఇకపై దేనికీ భయపడదు. తమ హక్కుల కోసం, భవిష్యత్తు కోసం చివరి వరకు పోరాడుతుంది. వరుసగా పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు ఎదురవుతున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోంది. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసే వరకు ఈ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదు, అప్పటివరకు విశ్రమించబోం," అని భీష్మించుకూర్చున్నారు.

### దేశవ్యాప్తంగా నిఘా నీడ.. వాంగ్‌చుక్ మద్దతుతో పెరిగిన సెగ

ముందుగా ప్రకటించిన ప్రణాళిక ప్రకారం జూన్ 6న ఈ నిరసన కార్యక్రమం జరగకుండా ఢిల్లీ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జంతర్ మంతర్ వద్ద భారీ భద్రతా బలగాలను మోహరించారు. ముందస్తు జాగ్రత్త చర్యగా మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీనగర్‌లో ఉన్న అభిజీత్ నివాసం వద్ద కూడా పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.మరోవైపు, ఈ ఉద్యమానికి ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఇప్పటికే తన పూర్తి మద్దతు ప్రకటించారు.

ఒకవేళ ఈ నిరసనల్లో భాగంగా పోలీసులు అభిజీత్‌ను కానీ, ఆ సంస్థ సభ్యులను కానీ అరెస్టు చేస్తే తాను ఏకంగా 42 రోజుల పాటు నిరాహార దీక్ష చేపడతానని వాంగ్‌చుక్ హెచ్చరించడంతో ఈ విద్యార్థి ఉద్యమం దేశవ్యాప్తంగా మరింత రాజకీయ, సామాజిక వేడిని రగిల్చింది. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తున్న ఈ యువ పోరాటం మున్ముందు ఎలాంటి మలుపులు తిరుగుతుందోనన్న ఉత్కంఠ ఇప్పుడు దేశవ్యాప్తంగా నెలకొంది.

## సర్వే చేస్తాం.. తేడాగా ఉన్నవాళ్లను
# వదిలించుకుంటాం

తెలుగుదేశం పార్టీలో ఇకపై పనితీరే ప్రామాణికమని, తప్పులు చేసే వారిని, తేడాగా వ్యవహరించే వారిని వదిలించుకుంటానని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పార్టీ పదవుల నుంచి ఎన్నికల టిక్కెట్ల కేటాయింపు వరకు నిరంతరం సర్వేలు చేయిస్తానని, ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన తేల్చి చెప్పారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొని, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇకపై పార్టీకి ఓటమి లేదు, రాదు. ఆ స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ప్రజలతో మంచిగా ఉంటున్నాం, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నాం, సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తున్నాం. అన్నింటికీ మించి ఆత్మవిమర్శ చేసుకుంటున్నాం. అందుకే ఓటమి మన దరికి చేరదు. రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వారిని, తేడాగా ఉన్నవారిని వదిలించుకోవడానికి వెనుకాడను" అని స్పష్టం చేశారు. గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచిస్తూ, మంగళగిరి నియోజకవర్గాన్ని ఉదాహరణగా చూపారు. "మంగళగిరిలో పార్టీ గెలిచి చాలా కాలమైంది. 2019లో లోకేష్ ఓడినా పట్టు వదలకుండా పనిచేసి, 2024లో అద్భుత విజయం సాధించారు. ఇప్పుడు ఆ నియోజకవర్గాన్ని టీడీపీకి కంచుకోటగా మార్చారు. అందరూ లోకేష్‌లా పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. మంచి సంకల్పంతో పనిచేస్తే దానికి తగ్గ వాతావరణం దానంతట అదే ఏర్పడుతుందని, 'ది సీక్రెట్' పుస్తకాన్ని ప్రతి కార్యకర్తా చదవాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "మద్యపానం నిషేధం, సీపీఎస్ రద్దు, జాబ్ క్యాలెండర్ వంటి హామీలిచ్చి 'గొడ్డలి పార్టీ' చేతులెత్తేసింది.

వారు చెప్పినవి చేయకపోగా, మేం నిర్వహిస్తున్న డీఎస్సీ-2025పై బురదజల్లారు. వివేకా హత్య విషయంలో ఎలా దుష్ప్రచారం చేసి లబ్ధి పొందారో, డీఎస్సీ విషయంలోనూ అదే ప్రయత్నం చేశారు. కానీ మేం ఆధారాలతో సహా కౌంటర్ ఇవ్వడంతో వారు డిఫెన్స్‌లో పడ్డారు. ఫేక్ రాజకీయాలు చేయడమే గొడ్డలి పార్టీ సిద్ధాంతం" అని ఆయన విమర్శించారు. తాము అధికారంలో ఉన్నందున సహనంతో ఉంటామని, అయితే ప్రతిపక్షం ఆగడాలు శ్రుతి మించితే సహించేది లేదని హెచ్చరించారు. కూటమి ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. "కూటమిగా వెళ్లాం కాబట్టే 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిచాం. ఓట్లు చీలకూడదనే బీజేపీతో పొత్తులో ఉన్నా టీడీపీతో కలుస్తానని పవన్ కల్యాణ్ చెప్పారు. ఈ స్ఫూర్తిని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కొనసాగించాలి" అని సూచించారు. "యుద్ధాన్ని గెలిపించే బాధ్యత నాది, నాతో పాటు అలుపెరగకుండా యుద్ధం చేసే బాధ్యత మీది. రాష్ట్రంలోని ప్రతి బూత్‌లో గతానికి మించి ఓట్లు రావాలి" అని శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గడప గడపకు వెళ్లి వివరించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ప్రజలకు గుర్తు చేయాలని ఆదేశించారు.

# ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు

దాటుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు తీవ్ర ద్రోహం చేస్తున్నారు. అందుకే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ 75 శాతం కృష్ణా నీటిని వాడుకుంటే, తెలంగాణ కేవలం 25 శాతానికే పరిమితమైంది" అని హరీశ్ రావు ఆరోపించారు.

ఈ వైఫల్యానికి గానూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు పరిధిలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. పాలమూరు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని, రాబోయే రోజుల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని మళ్లీ ఓడించి, పాలమూరు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు

తెలంగాణలో కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీకి సరైన స్థానిక నాయకులు లేకపోవడం వల్లే పవన్‌ను వాడుకుంటున్నారని విమర్శించారు.ప్రజా గాయకుడు గద్దర్‌కు తాను కారు కొనిచ్చి సాయం చేశానన్న పవన్ వ్యాఖ్యలను కూడా కవిత తప్పుబట్టారు. నైజాం ఏరియా నుంచి తన సినిమాల ద్వారా కోట్లాది రూపాయల రెవెన్యూ సంపాదిస్తున్న పవన్.. ఇక్కడి జానపద కళాకారులను గానీ, చిన్న నిర్మాణాత్మక శక్తులను గానీ ఎప్పుడైనా ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. పైగా జానపద కళాకారుల ట్యూన్లను వాడుకుంటూ వారికి కనీస గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపించారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆమె ఒక ఆసక్తికరమైన పోలికను తెరపైకి తెచ్చారు. "అప్పట్లో ఖ.ం.= (కేసీఆర్, టి. హరీశ్ రావు, రామారావు (కల్వకుంట్ల తారకరామారావు) పాలన అనుకుంటే.. ఇప్పుడు కూడా నడుస్తోంది ఖు= (కొండారెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి) పాలనే" అంటూ వ్యగ్యంగా కామెంట్ చేశారు. గతంలో దోపిడీకి కిటికీలు తెరిస్తే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా తలుపులే బార్లా తెరిచిందని ఆరోపించారు. ప్రభుత్వ భూములను ఇలాగే అమ్మేసుకుంటూ పోతే రాబోయే తరాలకు ఏమీ మిగలదని, ఈ ల్యాండ్ స్కామ్‌లన్నింటినీ తాము త్వరలోనే బయటపెడతామని కవిత హెచ్చరించారు.

# రెండు ప్రభుత్వాల్లో తేడా లేదు...

**నెల్లూరు,** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అంటే ఒకప్పుడు ఎమ్మెల్యేలు భయపడే వారు. ఆయన నిత్యం డేగకళ్లతో వారి పనితీరును గమనించే వారని ఒకింత కంట్రోల్ లో ఉండేవారు. కానీ 2024 ఎన్నికల్లో కొత్తవారు ఎన్నికయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చంద్రబాబు ఎదుట ఒకింత భయం నటిస్తున్నా నియోజకవర్గాల్లో వారు చేయాల్సింది చేస్తున్నారు. చంద్రబాబు ఇచ్చిన వార్నింగ్ లను అసలు లెక్క చేయడం లేదు. తమ పని తాము చేసుకుపోతున్నారు. గెలిచింది ఒకేసారి అయినప్పటికీ గత ఎన్నికల్లో ఖర్చు చేసిన డబ్బును సంపాదించుకోవడం కోసమే ఎక్కువ దృష్టి పెట్టారు. ఇది పార్టీని నియోజకవర్గాల్లో డ్యామేజీ చేస్తుంది.జనంలోనూ గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి పెద్దగా తేడా ఏం లేదన్న భావన ప్రజల్లో కలుగుతుంది. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులనే ఇప్పటి కూటమి ప్రభుత్వం కూడా చేస్తుంది. అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు ఇవేమీ ఓట్లు సంపాదించి పెట్టే అవకాశాలు లేవని గుర్తించకపోవడమే అధికార పార్టీ చేస్తున్న తప్పిదం. గత ఎన్నికల్లో 164 స్థానాలు రావడంతో ఇక తమకు తిరుగులేదన్న ధీమాలో ఉన్నారు. కానీ పెరుగుతున్న ధరలు, లంచాలు, అవినీతి, అరాచకాలు ఈ ప్రభుత్వంలో కూడా ప్రజలకు స్పష్టంగా కనపడుతున్నాయి. దీంతో దెందూ దొందే అని ప్రజలు డిసైడ్ అయినట్లు కనిపిస్తుంది. రానున్న కాలంలో ఇది కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందులుగా మారే అవకాశముందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి.వీళ్లకీ వాళ్లకీ పెద్దగా తేడా లేనప్పుడు ఎవరు వస్తే ఏం అన్న భావనలో ప్రజలు ఉన్నట్లు కనపడుతుంది. అమరావతినే తీసుకుంటే ఎన్నికలకు ముందు చెప్పింది వేరు. ఇప్పుడు జరుగుతుంది వేరు. గతంలో ఒకసారి ల్యాండ్ పూలింగ్ కు స్వచ్ఛందంగా రైతులు అమరావతికి భూములు ఇచ్చారు. కానీ ఇక ప్రతి పనికీ వరసగా భూ సేకరణ చేయాలని నిర్ణయించడం నియంతృత్వంగా ఆ ప్రాంత రైతులు కూడా భావిస్తున్నారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ అందడం లేదు. ఆరోగ్య శ్రీసేవలు సక్రమంగా చేరడం లేదు. ప్రభుత్వ సేవల విషయంలోనూ పెద్దగా మార్పులేదు. దీంతో కూటమి ప్రభుత్వంపై ప్రజలకు రెండేళ్లలోనే భ్రమలు తొలిగిపోయాయని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణల్లో కొంత వాస్తవముంది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల లో కూడా అలజడి, వ్యతిరేకత మొదలైంది. చాపకింద నీరులా వ్యతిరేకత మొదలయిందన్న విశ్లేషణలు మాత్రం వెలువడుతున్నాయి. సో... కూటమి సర్కార్ పారాహుషార్.

# జగన్ కోసం షర్మిళకు హ్యాండ్...

**విజయవాడ,** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల చుట్టూ తిరుగుతున్న రాజ్యసభ సీటు వ్యవహారం ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తాజా రాజ్యసభ అభ్యర్థుల అధికారిక జాబితాలో ఆమె పేరు లేకపోవడం రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేసింది. ఏపీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన సమయం నుండి, ఆమెను కర్ణాటక లేదా ఇతర రాష్ట్రాల నుండి పెద్దల సభకు పంపుతారనే బలమైన ప్రచారం సాగింది. సాక్షాత్తూ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ప్రచారం నడిచినప్పటికీ, చివరి నిమిషంలో ఆమెకు మొండిచేయి ఎదురుకావడం వెనుక ఢిల్లీ వేదికగా భారీ హైడ్రామా నడిచినట్లు రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యూహం వల్లనే షర్మిలకు రాజ్యసభ దక్కలేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. షర్మిలకు రాజ్యసభ సీటు దక్కితే పార్లమెంట్ వేదికగా ఆమె వాయిస్ మరింత బలంగా వినబడుతుంది. అదే సమయంలో రాష్ట్రంలో మరింత దూకుడుగా ఆమె పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు హోదా లభిస్తుంది. అది ఏపీలో కాంగ్రెస్ పునరుజ్జీవనానికి దారితీస్తుంది.ఇది అంతిమంగా జగన్ కు నష్టం జరుగుతుంది. ఎందుంటే వైసీపీ ఓటు బ్యాంక్ అంతా.. కాంగ్రెస్ ఓటు బ్యాంకే. దళితులు, క్రిస్టియన్లు, ముస్లింలు మొదటి నుంచి కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా ఉండేవారు. జగన్ పార్టీ పెట్టుకున్నాక ఆయన వెంట వెళ్లారు. గత ఎన్నికల్లో పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల వల్లే వైసీపీ అభ్యర్థులు ఓడిపోయారు. ఈ ప్రమాదం గమనించిన జగన్ .. కాంగ్రెస్ బలోపేతం దిశగా అడుగులు వేయకుండా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. మొదట్లో ఇండీ కూటమి సపోర్టులో ఢిల్లీలో ధర్నా నిర్వహించారు. ఇటీవల ౹ాఎఖీ సహా ఇతర అంశాల్లో కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్‌కు ఇస్తున్న సిగ్నల్స్ కారణంగానే షర్మిలకు రాజ్యసభ సీటు చివరి క్షణంలో మిస్ అయినట్లుగా రాజకీయవర్గాలుచెబుతున్నాయి. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో ఎన్డీయే కూటమిని గద్దె దించేందుకు లేదా బిల్లుల విషయంలో అవసరమైనప్పుడు తాము ఇండియా కూటమికి మద్దతు ఇస్తామనే బలమైన సంకేతాలు పంపినట్లు ఢిల్లీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇటీవలి కాలంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలపై జగన్ చేసిన కొన్ని పరోక్ష వ్యాఖ్యలు, పార్లమెంట్‌లో గతంలో లాగా కాకుండా కొన్ని బిల్లుల విషయంలో తీసుకున్న తటస్థ వైఖరి.. కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి ఆయన ఇచ్చిన శాంపిల్స్ అనే చర్చ నడుస్తోంది. షర్మిల వల్ల ఏపీలో కాంగ్రెస్‌కు వచ్చే తాత్కాలిక మైలేజ్ కంటే, జగన్ మోహన్ రెడ్డి ద్వారా జాతీయ స్థాయిలో లభించే రాజకీయ ప్రయోజనాలే ఎక్కువని కాంగ్రెస్ అధిష్టానం లెక్కలు వేసుకున్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ కేంద్రంలో అధికారం సాధించాలంటే దక్షిణాది సీట్లే కీలకం. ఉత్తరాదిలో ఆ పార్టీ తేలిపోతోంది. దక్షిణాదిలో ఇప్పటికి ఏపీ మినహా అన్నింటిలోనూ కాంగ్రెస్ లేదా మిత్రపక్షాల ప్రభుత్వాలు ఉన్నాయి. ఈ పొలిటికల్ ఈక్వేషన్స్ వల్లే కాంగ్రెస్ హైకమాండ్ షర్మిల సీటు విషయంలో వెనక్కి తగ్గిందని, ఫలితంగా ఆమెకు దక్కాల్సిన పదవి చివరి నిమిషంలో చేజారిందని భావిస్తున్నారు. వైఎస్ కుటుంబంలో మొదలైన ఆస్తి వివాదాలు, ఆరోపణలు ఇప్పుడు ఢిల్లీ పీఠాన్ని కూడా కదిలిస్తున్నాయి.

# 30 కిలోల బరువు తగ్గిన లోకేశ్

**గుంటూరు** తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ ఐటీ, హెచ్‌ఆర్డీ మంత్రి నారా లోకేశ్ లుక్‌లో ఊహించని మార్పు కనిపిస్తోంది. ప్రతిపక్షంలో ఉండగా చేపట్టిన 'యువగళం' పాదయాత్రకు ముందు నుంచే బాడీ ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టిన లోకేశ్, ఈ మధ్య మరీ స్లిమ్‌గా మారిపోయారని అంటున్నారు. అంతేకాదు మునుపటి కంటే చాలా యాక్టివ్‌గా కనిపిస్తున్నారని ప్రశంసలు అందుకుంటున్నారు. ఒకప్పుడు చాలా బొద్దుగా ఉండే లోకేశ్ ఏకంగా 30 కిలోల బరువు తగ్గారు. దీనికోసం ఆయన సెపరేట్ డైట్ ప్లాన్ చేసుకున్నారు. తన వెయిట్ లాస్ సీక్రెట్ ను యువనేత తాజాగా బయటపెట్టారు. దీంతో జంక్ ఫుడ్, ఊబకాయం సమస్యలతో సతమతమవుతున్న యువతీయువకులు లోకేశ్ డైట్ సీక్రెట్ గురించి విస్తృతంగా చర్చించుకుంటున్నారు. లోకేశ్ కామెంట్స్ వైరల్ సాధారణంగా బరువు తగ్గాలనుకునే వారు అన్నం పరిమాణాన్ని తగ్గిస్తారు. కానీ లోకేశ్ ఏకంగా రైస్‌కు పూర్తిగా దూరమయ్యారు. తాజాగా తన డైట్ ప్లాన్‌పై స్పందించిన లోకేశ్.. "నేనసలు రైస్ తినను, జీరో రైస్" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే అన్నం తన ఆహార జాబితా నుంచి పూర్తిగా తొలగించడమే తన తాజా వెయిట్ లాస్ వెనుక ఉన్న ముఖ్య కారణమని ఆయన స్పష్టం చేశారు. అధిక బరువు సమస్యను ఎప్పుడో అధిగమించినప్పటికీ, ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలనే ఆలోచనతోనే ఆయన ఈ సరికొత్త 'జీరో రైస్' డైట్‌ను ఫాలో అవుతున్నట్లు చెబుతున్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**- జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి శేషిధర్.**

**రుద్రవరం** .ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా స్థాయిలో 05/06/2026 నిర్వహించిన వ్యాస రచన పోటీలలో రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి శేషిధర్ ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సంరక్షణ మరియు హరితాభివృద్ధి అంశాలపై నిర్వహించిన ఈ పోటీలలో తన ప్రతిభను చాటుకున్న శేషిధర్ జిల్లా స్థాయిలో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో డిప్యూటీ డీఈఓ శంకర్ ప్రసాద్,జిల్లా అధికారులు చేతుల మీదుగా ప్రశంసాపత్రం మరియు బహుమతిని అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొని విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు విద్యార్థి శేషిధర్‌ను అభినందిస్తూ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే వ్యాస రచన పోటీలకు విద్యార్థిని సిద్ధం చేయడంలో విశేష కృషి చేసిన సైన్స్ ఉపాధ్యాయురాలు సుప్రియ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థి సాధించిన ఈ విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేయగా, ఉపాధ్యాయులు మరియు సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## దివ్యాంగ పిల్లలకు అండగా ప్రభుత్వం సహాయ పరికరాలు, విద్యా కిట్లు, ఉచిత ఉపకరణాల పంపిణీ




**అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు, జూన్ :6,** జిల్లా ప్రత్యేక అవసరాలు గల (దివ్యాంగ) పిల్లల సమగ్ర వికాసానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ నిషాంతి. టి వెల్లడించారు. సమగ్ర శిక్షా అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కో - ఆర్డినేటర్ స్వామి నాయుడు ఆధ్వర్యంలో, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ సమన్వయంతో దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ పరికరాలు 11 మండలాలకు సంబంధించి స్పెషల్ లీగల్లి రికగ్నైజడ్ డిసబిలిటీస్ కి, ఫిజికల్ డిసబిలిటీస్ వారికి 6మందికి, సెన్సరీ డిసబిలిటీస్ 4 మందికి, న్యూరో డెవలప్ మెంటల్ 3 మందికి, క్రోనిక్ న్యూరాజికల్ ఇద్దరు పిల్లలకు, బ్లైండ్ డిజార్డ్ ముగ్గురు పిల్లలకు, ఇతర కేటగిరీస్ వారికి ము 3, మొత్తం జిల్లాలో 185మందికి వివిధ రకాల ప్రత్యేక కిట్స్ అలాగే విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతులు మీదుగా పంపిణి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మార్చి నెలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రత్యేకంగా మెడికల్ అసెస్‌మెంట్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులలో నిపుణులైన వైద్యుల ద్వారా ప్రతి బిడ్డను క్షుణ్ణంగా పరీక్షించి, వారికి ఎలాంటి పరికరాలు అవసరమనేది గుర్తిస్తామన్నారు.వైద్యుల సిఫార్సుల మేరకు 'అలింకో' సంస్థకు నివేదికలు పంపి, ప్రభుత్వం ద్వారా వీల్ చైర్స్, వాకింగ్ స్టిక్స్, జనరల్ ఎడ్యుకేషన్ కిట్లు మరియు అంధ విద్యార్థుల కోసం బ్రెయిలీ కిట్లను ఉచితంగా సమకూర్చినట్లు పేర్కొన్నారు. ఈ రోజు లబ్ధిదారులైన పిల్లలందరికీ ఈ సహాయక సామగ్రిని అందజేశామని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, డి డి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పి బి కె పరిమళ, సమగ్ర శిక్షాఅధికారి స్వామి నాయుడు, భాస్కర్ రావు తదితర సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తులకు చల్లగా చూసుకో రావయ్యా

**హోళగుంద** గ్రామంలో కి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శనివారంవెలసిన శ్రీ అగ్రహారం ఆంజనేయ స్వామి దేవాలయమునకు వెళ్లే రెస్తానందు గ్రామంలోని భక్తుల సహకారంతో ముఖ ద్వారం నిర్మించడం జరిగింది ముఖద్వారానికి రంగులు.. కలర్ వేసేందుకు దాతలు ముందుకొచ్చి విరాళం ఇవ్వడం జరిగింది ఇచ్చిన వారిలో హోళగుంద గ్రామపంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ తనయుడు పంపాపతి అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శి బి రాజశేఖర్ గౌడ్ వీరు గ్రామ పెద్దలకు విరాళం అందజేసినారు. ముఖద్వారానికి అలాగే రంగులు వేసేందుకు ముందుకు వచ్చినటువంటి భక్త బృందానికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని గ్రామ పెద్దలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎస్ పంపాపతి దిడ్డి వెంకటేష్ చిన్న ఎర్రి స్వామి ఆకుల బసవరాజ్ కోకిల తోట శశిరెడ్డి ఆంజనేయులు తదితర భక్తులు పాల్గొన్నారు

## ఎ. పి లో యాప్ ద్వారా
# ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయాలి

- **పాత ధరలకే ఎరువులు సరఫరా చేయండి.**
- **అదనపు రేట్లతో విక్రయిస్తున్న ఎరువుల డీలర్ల పై చర్య తీసుకోండి.**
- **ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.**

**రుద్రవరం.**మండల కేంద్రం రుద్రవరంలో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి రామచంద్రుడు మీడియాతో మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ లో వివిధ వాతావరణంగల భౌగోలిక ప్రాంతాలు, వైవిద్యం గల పంటలు రైతులు సాగు చేస్తారు. ఎరువుల వాడకంలో కూడా చాలా తేడా ఉంటున్నది. కానీ దానికి భిన్నంగా ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ నుండి ప్రభుత్వం రెండు ఎకరాలకు నాలుగు యూరియా, నాలుగు డిఎపి బస్తాలు మాత్రమే ఇస్తామంటున్నారు. అలాకాకుండా రైతుల అవసరాలను బట్టి ఎరువులు ఇవ్వాలణి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం చెప్పే యాప్ పనిచేయాలంటే స్మార్ట్ ఫోన్ ఉండాలి. నెట్ ఉండాలి, వాడటం తెలియాలి. గ్రామీణ రైతులకు ఇది అందరికీ సాధ్యం అయ్యేది కాదు. దీని కొరకు అధికారుల చుట్టూ తిరగాలి. వారి దయా దాక్షిణ్యాలపై ఆధారపడి రైతులకు ఎరువులు దక్కుతాయి. గత సంవత్సరం సీసీఐ పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్ పెట్టారు. ఆ యాప్ ను వినియోగించుకోవడం రైతులకు సాధ్యం కాలేదు. గత సంవత్సరం పత్తి కొనుగోలులో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ రైతుల కంటే వ్యాపారులకు ఎక్కువ ఉపయోగపడింది. ఇప్పుడు ఎరువుల అమ్మకంలో ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న యాప్ లో ఎరువులు అమ్మే విధానం రైతులకు ఎరువులు అందకుండా చేసేందుకే ఉపయోగపడుతుంది. ఆ రకంగా రైతులకు అవసరమైన ఎరువులు రైతులకు దొరకవు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రెండూ కలిసి రైతులకు ఎరువులను అందుబాటులో లేకుండా చేసేందుకే ఈ కొత్త విధానం తెస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం భావిస్తున్నది. కనుక యాప్ లో ఎరువుల సరఫరా విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే జిల్లాలో సీజన్ ప్రారంభంలోనే ఎరువుల డీలర్లు తమ వద్ద ఉన్న పాత స్టాక్ ను అధిక ధరలకు విక్రయిస్తున్నరని, వ్యవసాయ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ప్రైవేట్ వ్యాపారస్తులు నుండి పాత ధరలకే రైతులకు ఎరువులు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని, అధిక ధరలకు విక్రయించే డీలర్ల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఇప్పటికే రుద్రవరం మండలంలో మిరప, మొక్కజొన్న, వేరుశనగ పంటలు సాగు అయినందువల్ల ప్రభుత్వం ఆలస్యం చేయకుండా రైతు సేవా కేంద్రాల్లో ద్వారా ఎరువులు ఇవ్వాలని, మండలంలోని రైతులందరికీ సరిపడినన్ని సబ్సిడీ విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు గుర్రం శంకరయ్య, రుద్రవరం మండల అధ్యక్షుడు టి. గురెడ్డి, రుద్రవరం రైతులు మద్దిలేటి, నరసింహుడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# సంపాదకీయం

భారత శక్తి
VOICE OF INDIAN

## భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు

భారత ఆర్థిక వ్యవస్థ మరోసారి బలమైన వృద్ధిని నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విడుదలైన ప్రొవిజనల్ అంచనాల ప్రకారం దేశ స్థూల దేశీయోత్పత్తి 7.7 శాతం వృద్ధి చెందింది. నామినల్ జీడీపీ 8.9 శాతం పెరిగింది. తయారీ, సేవలు, వాణిజ్య రంగాల అద్భుత ప్రదర్శనతో ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించగా, వ్యవసాయం, మత్స్య రంగాలు కూడా కీలక పాత్ర పోషించాయి.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ, భారత్ మరోసారి తన ఆర్థిక శక్తిని చాటుకుంది. గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రొవిజనల్ అంచనాల ప్రకారం దేశ స్థూల దేశీయోత్పత్తి 7.7 శాతం వృద్ధి నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో నమోదైన 7.1 శాతం వృద్ధితో పోలిస్తే ఇది మరింత మెరుగైన ఫలితం. ముఖ్యంగా తయారీ, సేవలు, వాణిజ్య రంగాల అద్భుత ప్రదర్శన దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించగా, వ్యవసాయం, మత్స్య రంగాలు కూడా కీలక పాత్ర పోషించాయి.ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలు మందగమన ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో భారత్ 7.7 శాతం వృద్ధిని నమోదు చేయడం దేశ ఆర్థిక పునాదులు ఎంత బలంగా ఉన్నాయో చూపిస్తోంది. దేశీయ వినియోగం పెరగడం, పెట్టుబడులు విస్తరించడం, పారిశ్రామిక ఉత్పత్తి పెరగడం వంటి అంశాలు ఈ వృద్ధికి దోహదపడ్డాయి. జీడీపీ అంటే ఒక దేశంలో ఒక ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి అయిన అన్ని వస్తువులు, సేవల మొత్తం విలువ. ఒక దేశ ఆర్థిక ఆరోగ్యాన్ని కొలిచే ప్రధాన ప్రమాణంగా జీడీపీను పరిగణిస్తారు పెరగడం అంటే ఆర్థిక కార్యకలాపాలు విస్తరించడం, ఉద్యోగాలు పెరగడం, ఆదాయాలు మెరుగుపడటం వంటి సంకేతాలను ఇస్తుంది.ప్రొవిజనల్ అంచనాల ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో రియల్ స్థిర ధరల వద్ద రూ.323.12 లక్షల కోట్లకు చేరుకుంది. 2024-25లో ఇది రూ.299.89 లక్షల కోట్లుగా ఉంది. మరోవైపు నామినల్ (ప్రస్తుత ధరల వద్ద) రూ.346.36 లక్షల కోట్లకు చేరుకుని 8.9 శాతం వృద్ధిని నమోదు చేసింది.ఇది కేవలం సంఖ్యల పెరుగుదల మాత్రమే కాదు. దేశంలో ఉత్పత్తి, వినియోగం, పెట్టుబడులు, సేవల రంగ కార్యకలాపాలు మరింత విస్తరించాయని సూచించే సంకేతం.దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించడంలో సేవల రంగం మరోసారి ప్రధాన పాత్ర పోషించింది. బ్యాంకింగ్, బీమా, రియల్ ఎస్టేట్, ఐటీ, కమ్యూనికేషన్, రవాణా, హోటళ్లు, వాణిజ్య రంగాల్లో నమోదైన వృద్ధి ఆర్థిక వ్యవస్థకు బలాన్ని ఇచ్చింది. సేవల రంగం 9.3 శాతం వృద్ధిని నమోదు చేయడం ద్వారా జీడీపీ పెరుగుదలలో అత్యధిక వాటా అందించింది. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ సేవలకు పెరుగుతున్న డిమాండ్ కూడా దీనికి తోడ్పడింది.'మేక్ ఇన్ ఇండియా', ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి చర్యల ప్రభావంతో తయారీ రంగం బలంగా ముందుకు సాగుతోంది. తయారీ, వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషన్ వంటి రంగాలు రెండంకెల వృద్ధి నమోదు చేయడం దేశ పారిశ్రామిక సామర్థ్యం పెరుగుతున్నదనే సంకేతం.పారిశ్రామిక, సేవల రంగాలతో పోలిస్తే వ్యవసాయ రంగ వృద్ధి తక్కువగా ఉన్నప్పటికీ, 3.2 శాతం వృద్ధితో ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని అందించింది. ముఖ్యంగా వ్యవసాయం, మత్స్య రంగాలు ప్రాథమిక రంగ వృద్ధికి కారణమయ్యాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడటం దేశీయ వినియోగాన్ని పెంచడంలో కూడా సహకరించింది.ఆర్థిక నిపుణులు ఎక్కువగా గమనించే సూచికల్లో ఒకటి. ఇది దేశంలో కొత్త ఫ్యాక్టరీలు, యంత్రాలు, మౌలిక వసతుల నిర్మాణం వంటి పెట్టుబడులను సూచిస్తుంది. 2025-26లో ఉఈఅఈ 7.5 శాతానికి పైగా వృద్ధి నమోదు చేయడం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని సూచిస్తోంది. ఇదే భవిష్యత్తులో ఉద్యోగాల సృష్టికి, ఆర్థిక విస్తరణకు బాటలు వేస్తుంది.2025-26 ఆర్థిక సంవత్సరం చివరి మూడు నెలలు (జనవరి-మార్చి) కూడా దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని నిరూపించాయి.అమెరికా, యూరప్, చైనా వంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థలు వృద్ధి మందగమనాన్ని ఎదుర్కొంటున్న సమయంలో భారత్ 7.7 శాతం ఉఆఖ వృద్ధిని నమోదు చేయడం విశేషం. ప్రపంచ పెట్టుబడిదారులకు, అంతర్జాతీయ సంస్థలకు ఇది సానుకూల సంకేతంగా మారింది.ఆర్థిక వ్యవస్థలో సేవలు, తయారీ, పెట్టుబడులు, వినియోగం వంటి కీలక రంగాలు ఒకేసారి బలపడటం భారత వృద్ధికి ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రాబోయే సంవత్సరాల్లో కూడా ఇదే ఊపు కొనసాగితే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే లక్ష్యానికి మరింత చేరువ కానుంది.రాబోయే ఆర్థిక సంవత్సరంలో వివిధ త్రైమాసికాల వారీగా జీడీపీ వృద్ధి రేటు హెచ్చుతగ్గులతో సాగనుందని ఆర్‌బీఐ నివేదిక స్పష్టం చేస్తోంది. ఇందులో భాగంగా మొదటి త్రైమాసికంలో వృద్ధి రేటు 6.6 శాతంగా నమోదవుతుందని అంచనా వేయగా, అది రెండూ త్రైమాసికం నాటికి స్వల్పంగా తగ్గి 6.3 శాతానికి పరిమితం కానుంది. అయితే ఆ తర్వాత నుంచి ఆర్థిక వ్యవస్థ మళ్లీ పుంజుకుని మూడో త్రైమాసికంలో 6.5 శాతానికి, ఇక ఆఖరిదైన నాలుగో త్రైమాసికంలో అత్యధికంగా 6.8 శాతానికి చేరుకుంటుందని ఆర్‌బీఐ లెక్కగట్టింది.మరోవైపు దేశంలో ఆహార ఉత్పత్తుల ధరలు , వాటి లభ్యతపై ప్రస్తుతం అనిశ్చితి కొనసాగుతోందని ఆర్‌బీఐ ఆందోళన వ్యక్తం చేసింది. సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్న నైరుతి రుతుపవనాల అంచనాలు, అలాగే 'ఎల్ నినో' ప్రభావం వల్ల వ్యవసాయ రంగానికి ఇబ్బందులు ఎదురై, ఆహార రంగంపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని గవర్నర్ వివరించారు. దేశంలో ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల) మరింత పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సమీక్షా కమిటీ అభిప్రాయపడింది. అయినప్పటికీ, ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, అంతర్జాతీయ , దేశీయ మార్కెట్లపై మరింత స్పష్టత వచ్చే వరకు వేచి చూడడమే ఉత్తమమని ద్రవ్య విధాన కమిటీ భావించినట్లు గవర్నర్ స్పష్టం చేశారు.

## ఏలూరులో సీబీసీ ఆధ్వర్యంలో అమ్మ పేరిట మొక్క కార్యక్రమం





**విజయవాడ, జూన్ 6(భారత శక్తి ):** సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వట్లూరు గ్రామ పరిధిలో "ఏక్ పేడ్ మా కే నామ్" (అమ్మ పేరిట మొక్క) కార్యక్రమం జరిగింది. వట్లూరు సంకల్పం పార్కులో జరిగిన కార్యక్రమంలో సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ రావులపల్లి రమేష్ చంద్ర మాట్లాడుతూ, వాతావరణ మార్పులపై భారత ప్రభుత్వం ప్రతిపాదించిన మిషన్ లైఫ్ ఉద్యమంలో భాగంగా సుస్థిరమైన, పర్యావరణ అనుకూల దైనందిన జీవన శైలి అవసరాన్ని తెలిపారు. జపాన్ కు చెందిన మియావాకి పద్దతిలో స్థానిక ప్రజాతులతో కూడిన, పట్టణ అటవీకరణ కోసం వివిధ అవసరాలకు ఉపయోగపడే మొక్కలను పార్కులో నాటారు. అమ్మ పేరిట మొక్క నాటే కార్యక్రమంలో ఏలూరు జీఎస్టీ సూపరింటెండెంట్ శ్రీమతి గుత్తా తులసి, రైతు సాధికార సంస్థ సలహాదారు శ్రీమతి ఆర్ అరుణ, మహిళా శిశు సంక్షేమ శాఖ సలహాదారు శ్రీమతి గారపాటి రోజా, ప్రముఖ హై కోర్ట్ న్యాయవాది శ్రీ జవ్వాజి శరత్ చంద్రలతో పాటు మహిళలు, పిల్లలు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామ సభలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

**- మహిళల భద్రత, భరోసా సెంటర్, షీ-టీమ్స్ పనితీరు, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**





సంగారెడ్డి,భారతశక్తి ప్రతినిధి, జూన్ 06: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాలో మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, పోక్సో, అత్యాచార కేసుల్లో భరోసా కేంద్రం పనితీరు, మహిళల రక్షణ కోసం షీ-టీమ్స్ అందిస్తున్న సేవలు, సైబర్ నేరాల నివారణ చర్యలు, అత్యవసర సేవల వినియోగం తదితర అంశాలపై ప్రజలకు వివరించారు.సబ్‌డివిజన్‌ల వారీగా ఏర్పాటు చేసిన షీ-టీమ్ బృందాలు పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టాండ్లు మరియు ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తూ ఆకతాయిలకు చెక్ పెడుతున్నాయి. అదే విధంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, పోక్సో చట్టం, అత్యాచార నిరోధక చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన పోక్సో, అత్యాచార కేసుల్లో బాధిత మహిళలకు అవసరమైన అన్ని రకాల మెడికో-లీగల్ సేవలను ఒకే గొడుగు కింద అందిస్తూ, బాధిత మహిళల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు భరోసా కేంద్రం ద్వారా సహాయ సహకారాలు అందించడం జరుగుతోంది అన్నారు. మహిళలు పని ప్రదేశాల్లో గానీ, ఇతర ప్రాంతాల్లో గానీ ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నా వెంటనే జిల్లా షీ-టీమ్ నంబర్ 8712656772 లేదా ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్-181/ డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, జిల్లా ప్రజల రక్షణలో జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని అన్నారు.సైబర్ నేరాల గురించి వివరిస్తూ, తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు వస్తాయని సైబర్ నేరగాళ్లు వేసే వలలో అమాయక ప్రజలు మోసపోతున్నారని తెలిపారు. మొదట కొంత డబ్బు వచ్చినట్లు చూపించి, అనంతరం భారీ మొత్తాలు పెట్టుబడి పెట్టేలా ప్రలోభపెట్టి మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింకులు లేదా ఏపీకే ఫైళ్లను ఓపెన్ చేసి మోసపోవద్దని సూచించారు.పార్సిల్ లేదా కొరియర్ పేరుతో కూడా మోసాలకు పాల్పడుతున్నారని, అత్యాశకు పోయి సైబర్ నేరాల బారిన పడవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో విద్యావంతులే అధికంగా ఉన్నారని, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని గ్రామ స్థాయిలో ప్రజలకు చైతన్యం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు.

సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తూ, నేరాలు జరిగిన తర్వాత వాటిని ఛేదించడానికే కాకుండా, నేరాలను ముందుగానే నివారించడంలో కూడా సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ తెలిపారు.మునిపల్లి మండలంలో నిర్వహించిన గ్రామ సభలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొని మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించారు. గ్రామస్థులు చట్టాలపై అవగాహన కలిగి, చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్, గ్రామస్థులు, మహిళలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**



**సూర్యాపేట (భారతశక్తి ప్రతినిధి) జూన్ 6:** మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను అదేశించారు.శనివారం ఆయన వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ బి హరి సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరయ్యారు.జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన వడ్లు వెనువెంటనే లారీల్లో మిల్లులు,గోదాములకు తరలించాలన్నారు. రెండు మూడు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యే విధంగా చూడాలని సూచించారు.జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం ఉందని అన్నారు.జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు.నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈఓ శిరీష, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ యాదగిరి, డీఎవో శ్రీధర్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు,డిఎంహెచ్ఓ వెంకట రమణ, ఆర్డిఓ వేణుమాధవ్, డీఈవో అశోక్, డిఐఇఓ సులోచన రాణి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉపసర్పంచ్‌లకు రద్దు కానున్న చెక్ పవర్




**జనగామ(భారత శక్తి)జూన్ 6:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ లకు చెక్ పవర్ రద్దుకానుంది.ఇక ఆ పవర్ సర్పంచ్,గ్రామ కార్యదర్శులకు చెక్ పవర్ రానుంది.దీనిపై ప్రభుత్వం త్వరలోనే అధికారిక నిర్ణయం తీసుకోనుంది.ఉపసర్పంచ్ లకు చెక్ పవర్ధానంలో గ్రామకార్యదర్శికి అప్పగిస్తూ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.పాలనా వ్యవస్థలో ఓ ప్రజాప్రతినిధి,మరొకరు అధికారి జవాబుదారీగా ఉండాలని,అందుకోసమే పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు తీసుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఉపసర్పంచ్ లకు చెక్ పవర్ రద్దు చేసి సర్పంచ్,గ్రామకార్యదర్శి సంతకంతో చెక్ పాస్అయ్యేలా చూడాలని సవరణలు తీసుకురానున్నారు.అయితే ఉపసర్పంచ్ లకు చెక్ పవర్ ద్వారా ఎదురవుతున్న సమస్యలను ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదించారు.నిధులు ఇంకా కావాలని కొన్ని శాఖలు అడుగుతుండగా,పంచాయతీరాజ్ శాఖలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉందనే ఉద్దేశంతో వెంటనే ఓకే చెప్పినట్టు తెలిసింది.నిధులు ఖర్చుకావడంలో జాప్యంపై ఆశ్చర్యం వ్యక్తం చేసినట్టు తెలిసింది.చట్టసవరణకు సంబంధించిన నిర్ణయం త్వరలో జరిగే క్యాబినెట్ ముందుకొచ్చే అవకాశం ఉందని సమాచారం.

# చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి.
- తంగళ్లపల్లి గ్రామసభలో పిలుపు.



**భారత శక్తి, రాజన్న సిరిసిల్ల, జూన్ 06:** ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పారిశుధ్య వాహనాలకు అందజేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గ్రామస్థులకు పిలుపునిచ్చారు. తంగళ్లపల్లి మండలం రామన్నపల్లిలో శనివారం నిర్వహించిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' ప్రత్యేక గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామంలో డ్రైనేజీలను శుభ్రం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని హెచ్చరించారు. తడి, పొడి, సానిటరీ, ఇతర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. వ్యవసాయంపై మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో అధికారులు సూచించిన పంటల మార్పిడిని రైతులు పాటించాలని కోరారు. ఆయిల్ పామ్, సన్న రకం వడ్లు, కూరగాయలు, పప్పుధాన్యాల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని వివరించారు. ఈ నెల 25 నుంచి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ చేపట్టనున్నట్లు, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఇందుకోసం బి.ఎల్.ఓలకు సహకరించాలని కోరారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. జల సంరక్షణలో భాగంగా ఇంకుడు గుంతలను సిద్ధం చేసుకోవాలని, తద్వారా భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రెండో స్థానంలో ఉన్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఏ.ఈ.వో కు ఘన సన్మానం



**రాజన్న సిరిసిల్ల, జూన్ 6(భారత శక్తి ):** గత 13 సంవత్సరాలుగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఏ.ఈ.వో వ్యవసాయ విస్తరణ అధికారిగా రైతులకు అనేక సేవలంధించి తంగళపల్లి మండలానికి బదిలీపై వెళుతున్న సందర్భంగా ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు, గ్రామ పంచాయతీ పాలకవర్గం, రైతుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆవునూరి గంగా మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా తనకు సహకరించిన ఇల్లంతకుంట క్లస్టర్ రైతులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు, రైతులు, వివోఏ లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులను మౌనంగా
# భరించకండి.. ఎదురించండి

- ఒక్క ఫోన్ కాల్ చేస్తే...మీకు రక్షణ కవచంలా నిలబడటానికి 'షీ టీమ్' ఎల్లప్పుడూ సిద్ధం.
- హాట్‌స్పాట్స్ ల వద్ద షీ టీమ్ మఫ్టీలో నిఘా ..
- మహిళల భద్రతకు భరోసా: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.




**భారత శక్తి న్యూస్, రాజన్న సిరిసిల్ల, జూన్ 6:** మహిళలు,బాలికలు,విద్యార్థినిలు ఎలాంటి వేధింపులు ఎదురైనప్పుడు మౌనంగా భరించకుండా నిర్భయంగా ఫిర్యాదు చేస్తే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. గడిచిన 05 నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 14 ఎఫ్ ఐ ఆర్ లు ,16 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.

ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మహిళల,విద్యార్థినిల రక్షణకై పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని,మహిళలు, విద్యార్థినిలు, బాలికలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే ఒక ఫోన్ కాల్ చేస్తే మీకు రక్షణ కవచంలా జిల్లా షీ టీమ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాదని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు. జిల్లాలో షీ టీమ్ బృందం విద్యాసంస్థల్లో, మహిళలు పని చేసే ప్రదేశాల్లో,రద్దీగాల ప్రాంతాల్లో విద్యార్థులకు, మహిళలకు,ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ సోషల్ మీడియా మోసాలు/ మహిళ చట్టలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో గుర్తించిన హాట్స్పాట్స్ వద్ద షీ టీమ్ బృందం నిత్యం మఫ్టీ డ్రెస్ లలో నిఘా ఉంచి మహిళలను,విద్యార్థిని లను వేధించే ఆకతాయిలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. విద్యాసంస్థలల్లో,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

### బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే
# కఠిన చర్యలు తప్పవు

- జిల్లాలో నేరాల నియంత్రణే లక్ష్యంగా తరచు ప్రత్యేక డ్రైవ్ లు: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.




**భారత శక్తి న్యూస్,రాజన్న సిరిసిల్ల, జూన్ 6:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ లక్ష్యంగా శుక్రవారం రోజు జిల్లా వ్యాప్తంగా పోలీసులు బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 84 మంది మందు బాబులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలగడంతో పాటు ఇతర నేరాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉందని,ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్పీ మహేష్ బి. గితే గారు హెచ్చరించారు. జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ మరింత సమర్థవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

## బిల్ల పుష్పలీల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**జనగామ(భారతశక్తి)జూన్ 6:** దేవరుప్పుల మండలం,కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు క్రీ.శే.బిల్ల సోమిరెడ్డి సతీమణి బిల్ల పుష్పలీల(75)మరణించిన విషయం తెలుసుకుని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,సర్పంచ్ చింత రవి,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్,మాజీ జీసీసీ చైర్మన్ ధారావత్ గాంధీ నాయక్,మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు,యువజన నాయకులు,వార్డు సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 8న మృగశిర కార్తె సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి

**హైదరాబాద్** ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడుఅనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, షాట్ చైర్మన్ శివసేనారెడ్డి,ఇతర అధికారులు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ కి సంబంధించి ఏర్పాటు చేసిన భారీకేడ్ లను పరిశీలించారు. చేప ప్రసాదం పంపిణీ ఈసారి 8 న రాత్రి 9 గంటలకు ప్రారంభం అవుతుండడంతో వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన మంత్రులు. క్యూలైన్ లలో తొక్కిసలాట జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని శాంతి భద్రతలకి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా లో ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారువేసవి కాలం ఉక్కపోత గా ఉండడంతో క్యూ లైన్ లు ఉన్న ప్రాంతాల్లో ఫ్యాన్ లు కూలర్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చేప ప్రసాదం పంపిణీ పూర్తయ్యే వరకు అన్ని విభాగాల అధికారులు వాట్సప్ గ్రూప్ ద్వారా పర్యవేక్షణ చేయాలని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో కంట్రోల్ రూమ్ ద్వారా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతలు,మౌలిక సదుపాయాలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాంచేప ప్రసాదంపై వందల సంవత్సరాలుగా ప్రజల విశ్వాసం ఉంది.

## జనసేన రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన పవన్ కళ్యాణ్

**బోరబండ** జనసేన రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ తల్లి భారతమ్మ మృతి పట్ల జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శనివారం బోరబండ స్వరాజ్ నగర్లోని శంకర్ గౌడ్ నివాసానికి చేరుకున్న పవన్ కళ్యాణ్, భారతమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు.

## మర్పల్లి ఘటనలో గాయపడిన వారిని పరామర్శించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**సంగారెడ్డి,భారతశక్తి ప్రతినిధి, జూన్ 06:-** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో హోటల్ భవనం పైకప్పు కూలిన ఘటనలో గాయపడి సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం పరామర్శించారు. ఈ ప్రమాదంలో గాయపడిన నలుగురు బాధితులను చికిత్స నిమిత్తం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చందన (12), తండ్రి చాంద్రు, రమేష్ (25), తండ్రి నరసింహులు లను స్పీకర్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, డిఎం అండ్ హెచ్ ఓ లలితా దేవి లను స్పీకర్ ఆదేశించారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించి, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం గోకుల్ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఎం. డి. నజీర్ (17) మరియు బాలాజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎం. శివకుమార్ (25) లను స్పీకర్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి యాజమాన్యాలను, డి ఎం అండ్ హెచ్ ఓ ను కోరారు. ఈ సందర్భంగా బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన స్పీకర్,వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా నిచ్చారు.

# బావుల తవ్వకంతో సత్ఫలితాలు

- పంటలకు సాగునీరందేలా చర్యలు
- ఉపాధి కింద వ్యవసాయ బావుల తవ్వకం
- ఆసక్తి చూపుతున్న రైతులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 06 (భారత శక్తి) కుభీర్:** గతేడాది ఆశించిన వర్షాలు లేక చెరువులు,కుంటలు ఎండిపోయాయి, బోరుబావులు ఆడుగంటడంతో భూగర్భజలాలు ఇంకిపోయాయి. కొండ ప్రాంతాల్లో రైతులు పంటలకు సాగునీరందించని పరిస్థితి, బోరుబావులు వేసిన ఫలితం లేకపోయిం ది. 500 ఫీట్లకు పైగా వేసిన నీరు రాక దిగాలు చెందుతున్నారు. తమ పంటలను ఎలా పండించేదెలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన వ్యవ సాయ బావుల తవ్వకంతో సత్ఫలిస్తోంది. రూ.5 లక్షల వరకు రాయితీపై మంజూరు చేస్తుండడం, వ్యవసాయ బావుల తవ్వకంపై పలువురు రైతులు ఆసక్తిచూపుతున్నారు. బావులు కేవలం 50, 60 ఫీట్లే చాలు, కాకపోతే నాలుగు, ఐదు గుంటల భూమి అవసరం. మండలంలో గత సంవత్సరం 14, ఈఏడాది మొలలో ఒకటి, శివుని తండాలో 3, చాతాలో 2, బెల్గాం తండాలో 7, దొడర్నాలో 4 శివుని తండాలో తవ్విన బావిలో నీరుమొత్తం 17 బావులు తవ్వారు. ఈసంవత్సరం తానూరు మండలంలో రెండు, కుంటాల మండ లంలోని 2 బావులను తవ్వుకున్నారు.

### దరఖాస్తు ఇలా..

ఆసక్తి ఉన్న రైతులు ఉపాధి కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. ఇందులో 40 శాతం మెటల్ కాంపనెంట్, 60 శాతం కూలీల ఖాతాలోకి డబ్బు వెళ్తాయి. రైతు కుటుంబానికి ఉపాధి జాబ్కార్డు ఉండాలి. పాన్, ఆధార్కార్డులు, బ్యాంక్ ఖాతా, రేషన్ కార్డులు దరఖాస్తుకు జతచేసి ఇవ్వాలి. సంబంధిత గ్రామ పంచాయతీ తీర్మానం తప్పనిసరి ఉపాధి హామీ అధికారి ఏ పి ఓ. హరిలాల్ తెలిపారు.

# ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి
- సంగారెడ్డి ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహణ



**సంగారెడ్డి, భారతశక్తి, జూన్ 06 :** ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయత మరియు భద్రతను మరింత బలోపేతం చేయడంలో భాగంగా జిల్లా కేంద్రంలోని పాత డీఆర్డీఏ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు) గోడౌన్‌ను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ టి.ఎల్. సంగీత పాల్గొన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు గోడౌన్ సీళ్లను తెరిపించి, ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలు మరియు ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. యంత్రాల భద్రత, నిల్వ విధానం, రికార్డుల నిర్వహణ, భద్రతా ప్రమాణాల అమలు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈవీఎంలు మరియు ఇతర ఎన్నికల పరికరాల నిర్వహణలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎం గోడౌన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, మాస మరియు త్రైమాసిక తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సామాగ్రి భద్రతకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ జైరాం నాయక్, పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భైంసా అభివృద్ధికి సమష్టి కృషి అవసరం

## - ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 06(భారత శక్తి)** భైంసా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం భైంసా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపాలిటీ అభివృద్ధి సమీక్ష సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించి పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో వరదల నివారణ చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ, పట్టణ పరిశుభ్రత, మొక్కల నాటకం, ఎస్ఐఆర్ ప్రక్రియ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించేందుకు త్వరలోనే మరో సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ వెల్లడించారు.



### అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలి: ఎమ్మెల్యే

మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి విభేదాలకు తావు లేకుండా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా కౌన్సిలర్లు చొరవ చూపాలని కోరారు. సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించాలని పేర్కొన్నారు.

### సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు: ఎస్పీ

ప్రజలంతా సామరస్య వాతావరణంలో కలిసి మెలిసి జీవించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత దూషణలు, విద్వేషపూరిత వ్యాఖ్యలు లేదా కల్లోలాలు సృష్టించే విధంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.
ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, మున్సిపల్ కమిషనర్ యాదయ్య, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రుతుపవనాల రాక నేపథ్యంలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 06(భారత శక్తి )** మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాల్లో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను



ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి వరి కొనుగోలు ప్రక్రియ, ఈ నెల 9న నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం, అలాగే నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు.

తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా మిల్లులు, గోదాములకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఖాళీ అయ్యాయని, మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుంచి లబ్ధిదారులను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రూ.27 వేల 400 ఆర్థిక సహాయం అందజేసిన టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్.

మహబూబాబాద్, జూన్ 06(భారత శక్తి): ఇటీవల ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన బోడ రమేష్ కు శనివారం కేసముద్రం మండల టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిలుముల మహేష్ ఆధ్వర్యంలో పరామర్శించి రూ.27 వేల 4 వందల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యూనియన్ సభ్యులందరికీ అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ మనోధైర్యాన్నిచ్చారు. పెద్ద మనసుతో ఆర్థిక సహాయం చేసిన యూనియన్ సభ్యులందరికీ బోడ రమేష్ కుటుంబ సభ్యులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిలుముల మహేష్, ఉపాధ్యక్షులు పింగిలి సంతోష్, ప్రధాన కార్యదర్శి నాగుల్ మీరా, సహాయ కోశాధికారి నాగేల్లి సురేందర్, కార్యవర్గ సభ్యులు గొట్టం లక్ష్మీనారాయణ, నాగుల్ పాషా పాల్గొన్నారు.







## ఈవీఎంల గోదామును తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



మహబూబాబాద్, జూన్ 06(భారత శక్తి): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కురవి రోడ్ కలెక్టరేట్ దగ్గరలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు (ఈవీఎంలు), వివిప్యాట్‌లు భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు. గోదాములో పటిష్ట భద్రత నడుమ భద్రపరిచిన ఈవీఎంలు, వివిప్యాట్‌లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామగ్రి నిల్వ ఉంచిన గదులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, గోదాం భద్రతా వ్యవస్థలను సమీక్షించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించి, నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సంతకాలు చేశారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు అందజేసిన జగ్గారెడ్డి

**సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, జూన్ 6:** టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు విడతలవారీగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు 400 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి శనివారం మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. చిన్నారుల్లో ఉత్సాహం, ఆరోగ్యం, చదువు పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జగ్గారెడ్డి ఈ కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక పిఎస్సార్ గార్డెన్ లో ఈ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతీ ఒక్క చిన్నారికి జగ్గారెడ్డి స్వయంగా సైకిల్ అందజేశారు. ఐదు సంవత్సరాలు మొదలుకుని 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు సైకిళ్ళు అందజేశారు. చిన్నారులకు, బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్ళు అందజేశారు. గత వారం టోకెన్ లు ఇచ్చిన వారికి శనివారం సైకిళ్ళు పంపిణీ చేశారు. టోకెన్ లు లేని చిన్నారుల కు మరోసారి సైకిల్ లు పంపిణీ చేసేందుకు వీలుగా అందరి చిన్నారుల ఆధార్ కార్డు, పేరెంట్స్ ఫోన్ నెంబర్స్ తో కూడిన వివరాలు తీసుకోవాలని జగ్గారెడ్డి నిర్వాహకులకు సూచించారు. సైకిళ్ళు రాని చిన్నారులు ఎవరు ఆందోళన పడవద్దని, పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సైకిళ్ళు పంపిణీ చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ , సుదీప్ తదితరులు పాల్గొన్నారు.



# పెమ్మసాని ఔట్...

**గుంటూరు,** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విషయంలో మంత్రి నారాయణ మాత్రమే అంతా చూసుకుంటారు. ఆయన పర్యవేక్షణలోనే పనులు జరగాలి. మంత్రి నారాయణ కూడా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారులను ఆదేశిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాత్రం ఇక్కడ కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. పెమ్మసాని తప్పుకున్నారా?. తప్పించారా? అన్న చర్చ టీడీపీ వర్గాల్లోనే జరుగుతుంది. అమరావతి రాజధాని లో రైతుల నుంచి భూమిని సేకరించాలంటే కేంద్ర మంత్రి పెమ్మసాని వచ్చి రైతులకు కొంత నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయితే నారాయణ మాత్రం పెమ్మసాని జోక్యాన్ని పెద్దగా ఇష్టపడటం లేదని తెలిసింది. ఈ విషయాన్ని గ్రహించిన నాయకత్వం పెమ్మసానికి ఏవైనా పరోక్షంగా ఆదేశాలిచ్చిందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. 2014లోనూ మంత్రి నారాయణ అంతా తానే అయి అమరావతి పనులను చూశారు. నాడు రాష్ట్రమంత్రి పత్తిపాటి పుల్లారావు కూడా తోడుగా ఉన్నారు. మరొక విషయం ఏంటంటే...మంత్రి నారాయణపై చంద్రబాబు, లోకేశ్ పై అపార నమ్మకం ఉంది. ఆయన తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా పూర్తి చేస్తారన్న విశ్వాసం ఉంది. మంత్రి నారాయణకు, చంద్రబాబు కుటుంబానికి సంబంధం ఈనాటిది కాదు. కొన్ని దశాబ్దాలుగా వారి మధ్య నమ్మకమైన మైత్రి నడుస్తుంది. అయితే అమరావతి రాజధాని నిర్మాణంలో మరొకరు క్రెడిట్ కొట్టేయడానికి మంత్రి నారాయణ ఇష్టపడటం లేదని తెలిసింది. మంచైనా, చెడైనా తానే చూసుకుంటానన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేసినట్లు తెలిసింది. చంద్రబాబు, లోకేశ్ లు కూడా రాజధాని అమరావతి పనుల విషయంలో మంత్రి నారాయణకే పూర్తి బాధ్యతలను అప్పగించారు. అలాగే ఏ విషయం ఉన్నా నారాయణతోనే చర్చిస్తున్నారు. అందుకే అమరావతి రాజధాని పనుల పర్యవేక్షణ, భాద్యతలనుండి నుంచి, కేందమంత్రి పెమ్మసాని తెలివిగా తప్పుకున్నారా? అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. అధికారులు కూడా మంత్రి నారాయణ మాటకు మాత్రమే విలువ ఇస్తుండటంతో ఇక తన అవసరం ఇక్కడ లేదని పెమ్మసాని చంద్రశేఖర్ తనంతట తానుగానే అమరావతి పర్యవేక్షణ బాధ్యతల నుంచి తప్పుకున్నారన్న చర్చ టీడీపీ వర్గాల్లోనూ నడుస్తుంది. అందుకే అమరావతి రాజధాని ప్రాంతాలలో కేంద్ర మంత్రి పెమ్మసాని హడావుడి పూర్తిగా కన్పించడం మాయమైందంటున్నారు. మరి ఇందులో నిజానిజాలు మాత్రం తెలియదు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
ద.మ రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్
website : www.scr.indianrailways.gov.in

**TENDER NOTICE NO. 63 TO 74 _ DRM_W_HYB_26. Dt.:04/06/2026**

PUB/345

భారత రాష్ట్రపతి తరపున, డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు, 29/06/2026 తేదీన 15.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా క్రింది పనుల కొరకు ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నెం. : 63_DRM_W_HYB_26. పని పేరు: HYB విభాగం: ADEN/Estates-I/HYB యొక్క SSE/W/NLGD మరియు SSE/W/RN అధికార పరిధిలోని నివాస గృహాలు మరియు సేవా భవనాలకు ఒక సంవత్సరం కాలానికి (2026-2027) వార్షిక మరమ్మతులు/నిర్వహణ. సుమారు విలువ (రూ.): 3,19,21,672 EMD (రూ.): 6,38,400

టెండర్ నెం: 64_DRM_W_HYB_26. పని పేరు: HYB విభాగం: ADEN/Estates-I/HYB అధికార పరిధిలోని SSE/W/S.O-II మరియు SSE/W/WW/SLGD యొక్క నివాస మరియు సేవా భవనాలకు ఒక సంవత్సరం (2026-2027) కాలానికి వార్షిక మరమ్మతులు/నిర్వహణ. సుమారు విలువ (రూ.): 2,26,22,271 EMD (రూ.): 4,52,500

టెండర్ నెం: 65_DRM_W_HYB_26. పని పేరు: న్దీ విభాగం: ADEN/Estates-I/HYB అధికార పరిధిలోని SSE/W/SLGD యొక్క నివాస మరియు సేవాభవనాలకు ఒక సంవత్సరం (2026-2027) కాలానికి వార్షిక మరమ్మతులు/నిర్వహణ. సువమారు విలువ (రూ.): 2,27,59,869 EMD (రూ.): 4,55,200

టెండర్ నెం: 66_DRM_W_HYB_26. పని పేరు: HYB విభాగం: ADEN/Estates-II/HYB యొక్క SSE/W/KCG మరియు SSE/W/WW/SC అధికార పరిధిలోని క్వార్టర్లు మరియు సేవా భవనాలకు ఒక సంవత్సరం (2026-2027) కాలానికి వార్షిక మరమ్మతులు/నిర్వహణ. సుమారు విలువ (రూ.): 2,97,07,003 EMD (రూ.): 5,94,200

టెండర్ నెం. : 67_DRM_W_HYB_26. పని పేరు: ADEN/Estates-II/HYB అధికార పరిధిలోని SSE/W/MLY సేవా భవనాలు మరియు నివాసాల యొక్క 2026-2027 ఒక సంవత్సరం కాలానికి వార్షిక నిర్వహణ సుమారు విలువ (రూ.): 2,38,39,094 EMD (రూ.): 4,76,800

టెండర్ నం.: 68_DRM_W_HYB_26. పని పేరు: ADEN/ESTATES-II/HYB అధికార పరిధిలోని SSE/W/GOC, SSE/W/WW/SC సేవా భవనాలు మరియు క్వార్టర్ల యొక్క ఒక సంవత్సరం (2026-2027) వార్షిక నిర్వహణ. సుమారు విలువ (రూ.): 4,02,98,823 EMD (రూ.): 8,06,000

టెండర్ నం. : 69_DRM_W_HYB_26. పని పేరు: HYB విభాగం: ADEN/Estates-I/HYB యొక్క SSE/W/IRISET & SSE/W/SO-I అధికార పరిధిలోని క్వార్టర్లు మరియు సేవా భవనాల యొక్క ఒక సంవత్సరం (2026-2027) వార్షిక మరమ్మతులు/నిర్వహణ. సుమారు విలువ (రూ.): 2,04,86,564 EMD (రూ.): 4,09,700

టెండర్ నం: 70_DRM_W_HYB_26. పని పేరు: HYB విభాగం: ADEN/KCG ADEN/KCG అధికార పరిధిలోని క్వార్టర్లు మరియు సర్వీస్ భవనాలు, స్టేషన్లు, సర్క్యులేటింగ్ ప్రాంతాలు, యార్డులు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు, తోటలు/పార్క్‌లతో సహా వాటికి 01.07.2026 నుండి 30.06.2027 వరకు వార్షిక మరమ్మతులు/నిర్వహణ. సువమారు విలువ (రూ.): 2,80,71,992 EMD (రూ.): 5,61,400

టెండర్ నం: 71_DRM_W_HYB_26. పని పేరు: HYB విభాగం: ADEN/KRNT ADEN/KRNT అధికార పరిధిలోని క్వార్టర్లు మరియు సర్వీస్ భవనాలకు, స్టేషన్లు, సర్క్యులేటింగ్ ప్రాంతాలు, యార్డులు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు, తోటలు/పార్క్‌లతో సహా, 01.07.2026 నుండి 30.06.2027 వరకు వార్షిక మరమ్మతులు/నిర్వహణ. సువమారు విలువ (రూ.): 2,54,09,998 EMD (రూ.): 5,08,200

టెండర్ నం: 72_DRM_W_HYB_26. పని పేరు: HYB విభాగం: ADEN/MED- ADEN/MED అధికార పరిధిలోని స్టేషన్లు, ప్రసరణ ప్రాంతాలు, యార్డులు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు, తోటలు/పార్క్‌లతో సహా క్వార్టర్లు మరియు సేవా భవనాల వార్షిక మరమ్మతులు/నిర్వహణ, 01.07.2026 నుండి 30.06.2027 వరకు. సుమారు విలువ (రూ.): 2,11,74,999 EMD (రూ.): 4,23,500

టెండర్ నం: 73_DRM_W_HYB_26. పని పేరు: HYB విభాగం: ADEN/NZB ADEN/NZB అధికార పరిధిలోని స్టేషన్లు, ప్రసరణ ప్రాంతాలు, యార్డులు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు, తోటలు/పార్క్‌లతో సహా క్వార్టర్లు మరియు సేవా భవనాల వార్షిక మరమ్మతులు/నిర్వహణ, 01.07.2026 నుండి 30.06.2027 వరకు. సుమారు విలువ (రూ.): 2,10,53,994 EMD (రూ.): 4,21,100

టెండర్ నెం: 74_DRM_W_HYB_26. పని పేరు: న్దీ డివిజన్:- 2026-27 సంవత్సరానికి న్దీ డివిజన్‌లో వంతెన పనుల కోసం వార్షిక జోనల్ కాంట్రాక్ట్ సుమారు విలువ (రూ.): 60,00,000 EMD (రూ.): 1,20,000

మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in ని సందర్శించండి

**డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్),**
**హైదరాబాద్**



**NOTICE INVITING e-TENDER (through https://ireps.gov.in)**

PUB/346

భారత రాష్ట్రపతి తరపున, కింది పనుల కోసం సిఇ/సి-111/ఎస్‌సి కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ఎస్.సి. రైల్వే, సికింద్రాబాద్ వారు ఈ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు:

క్ర.సం.: 01. NIT No. : 30-CAO-C-SC-2026 తేది: 30/05/2026 పని పేరు: SCR నిర్మాణం సంస్థ: కాటపాడి-తిరుపతి డబ్లింగ్ కాటపాడి మరియు తిరుపతి స్టేషన్ల మధ్య ఎస్ఎస్ఇ/వర్క్స్, ఎస్ఎస్ఇ/పి.వే, ఎస్ఎస్ఇ/ఎస్&టి, ఎడిఇఎన్, ఎడిఇఇ/టిఆర్డి కార్యాలయాలు మరియు ట్రాక్ మెషీన్ సిబ్బంది విశ్రాంతి గృహం యొక్క ప్రతిపాదిత నిర్మాణం. అంచనా వ్యయం(రూ.): 7,92,62,201.29 ఇఎండి (రూ.): 15,85,300/- పూర్తి చేసే కాలం: 12 (పన్నెండు) నెలలు ప్రారంభ తేదీ: 26.06.2026 15:00 గంటలు.

క్ర.సం.: 02 NIT No. : 31-CAO-C-SC-2026. తేదీ: 30/05/2026. పని పేరు: SCR కన్స్ట్రక్షన్ సంస్థ: గూడూరు-రేణిగుంట ట్రిప్లింగ్ నిర్మాణం: గూడూరు మరియు రేణిగుంట స్టేషన్ల మధ్య ఎస్ఎస్ఇ/వర్క్స్, ఎస్ఎస్ఇ/పి.వే, ఎస్ఎస్ఇ/ఎస్&టి, ఎస్ఎస్ఇ/టిఆర్డి, ఎడిఇఇ/టిఆర్డి కార్యాలయ భవనాలు మరియు గూడూరు స్టేషన్ వద్ద ఆఫీసర్స్ రెస్ట్ హౌస్ నిర్మాణం. అంచనా వ్యయం (రూ.): 9,29,76,324.64 ఇఎండి (రూ.): 18,59,500/- పూర్తి చేసే కాలం: 12 (పన్నెండు) నెలలు ప్రారంభ తేదీ: 26.06.2026 15:00 గంటలు.

క్ర.సం.: 03. NIT No. : 33-CAO-C-SC-2026 తేదీ: 30/05/2026 పని పేరు: SCR కన్స్ట్రక్షన్ సంస్థ: గుంతకల్ డివిజన్ గూడూరు-రేణిగుంట-తిరుపతి డబ్లింగ్-రేణిగుంట యార్డ్ యొక్క నాన్ ఇంటర్లాక్డ్ వర్కింగ్ పీరియడ్ కింద ప్లాట్ఫాం నెం. 6 & 7 ప్రతిపాదిత నిర్మాణం, ప్లాట్ఫాం నెం. 4 & 5 విస్తరణ, విఐపి సైడింగ్ ప్లాట్ఫాం మరియు రేణిగుంట స్టేషన్‌లో సి&డబ్ల్యు కార్యాలయ భవన నిర్మాణం. అంచనా వ్యయం (రూ.): 8,66,20,806.04 ఇఎమ్‌డి (రూ.): 17,32,400- పూర్తి కాలం: 12 (పన్నెండు) నెలలు ప్రారంభ తేదీ: 26.06.2026 15:00 గంటలు.

i) బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కోసం, దయచేసి https://ireps.gov.in వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వండి.
ii) టెండర్ గడువు ముగియడానికి పదిహేను రోజుల ముందు ఉండే టెండర్ సమర్పణ కాలంలో టెండరర్లు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు.
iii) టెండర్ సమర్పణ గడువు ప్రారంభమయ్యే తేదీ వరకు, టెండర్దారులు ఏవైనా సవరణల కోసం (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడతాయి) గమనిస్తూ ఉండాలి.

**ప్రధాన పరిపాలనా అధికారి,**
A413 **కన్‌స్ట్రక్షన్, సికింద్రాబాద్**

మరిన్ని టెండర్ నిబంధనలు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి,
https://www.ireps.gov.in
లేదా
www.scr.indianrailways.gov.in
వెబ్‌సైట్‌ను సందర్శించండి

## నిబంధనలకు విరుద్ధంగా రెండు పేర్లతో నడిపిస్తున్న విశ్వ భారతి పాఠశాలను సీజ్ చేయాలి.

- యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.
- ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈఓకి వినతిపత్రం అందజేత.






**రాజన్న సిరిసిల్ల, జూన్ 6,(భారత శక్తి )** ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి వేములవాడ పట్టణంలోని విశ్వభారతి పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా రెండు పేర్లతో నడిపిస్తున్నారని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్ మాట్లాడుతూ విశ్వభారతి పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రెండు పేర్లతో నడిపిస్తున్నారని విశ్వ భారతి గా ఉన్న పాఠశాలను విశ్వభారత్ అని ఫ్లెక్సీ మరియు కరపత్రాలు ముద్రించారని తెలిపారు గతంలోనే పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా ఉందని విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని అన్నారు వెంటనే విద్యాశాఖ అధికారులు పాఠశాలకు వెళ్లి సందర్శించి పాఠశాల సంబంధిత పత్రాలు తనిఖీ చేయాలని , లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు రెండు పేర్లు పెడుతూ విద్యార్థులను, తల్లిదండ్రులను ,విద్యాశాఖ అధికారులను మోసం చేస్తున్న యాజమాన్యంపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు.

## కేసముద్రం మున్సిపల్ వార్డ్‌లలో

# కార్డన్ అండ్ సెర్చ్

- ఎస్పి శబరీష్ ఆదేశాలు, డిఎస్పీ తిరుపతిరావు ఆధ్వర్యంలో పోలీసుల సోదాలు.
- గంజాయి వినియోగం, గుడుంబా రవాణాపై ప్రత్యేక నిఘా.
- అక్రమార్జన కోసం ప్రజల ప్రాణాలతో చెలగటమాడవద్దు: కేసముద్రం సిఐ సత్యనారాయణ.



**మహబూబాబాద్, జూన్ 06(భారత శక్తి):** కేసముద్రం సర్కిల్ పరిధిలో గంజాయి, గుడుంబా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాటుపడితే కఠిన చర్యలు తప్పవనీ, అక్రమార్జన కొరకు ఇతరుల ప్రాణాలను పణంగా పెడితే చూస్తూ ఊరుకునేది లేదని కేసముద్రం సర్కిల్ ఇన్స్ పెక్టర్ వై.సత్యనారాయణ గంజాయి వినియోగం, అక్రమ రవాణా, గుడుంబా తయారీ, రవాణా దారులను హెచ్చరించారు. మహబూబాబాద్ ను గంజాయి, గుడుంబా రహిత జిల్లాగా మార్పులో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పి శబరీష్ ఐపిఎస్ ఉత్తర్వులు, మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు ఆధ్వర్యంలో కేసముద్రం సీఐ సత్యనారాయణ, సర్కిల్ ఎస్ఐలు క్రాంతి కిరణ్, కరుణాకర్, నరేష్, సర్కిల్ సిబ్బందితో కేసముద్రం మున్సిపల్ పరిధిలోని 15, 16 వ వార్డ్ లలో శనివారం కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ముఖ్యంగా గంజాయి త్రాగేవాళ్ళని, రవాణా చేసేవాళ్ళని, గుడుంబా తయారు చేసేవాళ్ళని, నల్ల బెల్లం అమ్మేవాళ్ళని టార్గెట్ చేసుకొని సెర్చ్ నిర్వహించినట్లు సిఐ తెలిపారు. ఈ సెర్చ్ లో 200 లీటర్ల గుడుంబా, 2 క్వింటాల నల్లబెల్లం, 24 లీటర్ల ఐఎంఎఫ్ఎల్, 4 వేల లీటర్ల బెల్లం పానకం సీజ్ చేసి, వాటిని తయారు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయికి సంబంధించిన సమాచారం 8712656999 నెంబర్ కి ఫోన్ చేసి తెలిపితే రూ.5 వేల రూపాయలు బహుమతి ఇవ్వబడునని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుననీ తెలిపారు.

## అంగన్వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి.

- సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత.



మహబూబాబాద్, జూన్ 06(భారత శక్తి):రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తున్న టీచర్లు, సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రాకేష్ కు సిఐటియు అనుబంధ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ గత 50 సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులు ఉన్నారని, నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన అంగన్వాడీల జీవితాల్లో ఎలాంటి మార్పులు లేవని, చాలీచాలని వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు నెలకు రూ.18 వేల రూపాయల వేతనం చెల్లిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా, నేటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. గతం, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ప్రీ ప్రైమరీ, పీఎంశ్రీ కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలనీ, ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, జీవో నెంబర్ 14 సవరించి అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలనీ, అత్యున్నత న్యాయస్థానం చెప్పిన విధంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని, ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించి, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆదేశాల ప్రకారం బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేసి ఐసిడిఎస్ కు సంబంధం లేని అదనపు పనులు చేయించకూడదన్నారు. పెండింగ్ లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, 24 రోజుల సమ్మె ఒప్పందం ప్రకారం ఈ మధ్యకాలంలో చనిపోయిన అంగన్వాడి టీచర్స్, హెల్పర్ల కు రెండు లక్షల ప్రమాద భీమా డబ్బులు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు అన్నిటిని ఒకేసారి భర్తీ చేయాలని, 2017 నుండి టీఏ, డీఏలు ఇంక్రిమెంట్ ఇన్చార్జి అలవెన్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని, మంత్రి హామీ ప్రకారం కారుణ్య నియామకాలు త్వరగా చేపట్టాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే సలీమా, కొమ్ము రజిని తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- జూన్ 9న హైదరాబాద్‌కు మహిళా సమాఖ్య బస్సులు: సీఎస్ రామకృష్ణారావు..




రాజన్న సిరిసిల్ల, జూన్ 6 (భారత శక్తి): వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ధాన్యం సేకరణ, జూన్ 9న హైదరాబాద్‌లో జరగనున్న మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే కార్యక్రమానికి ప్రతి జిల్లాకు కేటాయించిన బస్సులను నిర్ణీత సమయానికి తరలించాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులు సాయంత్రం 4 గంటల లోపు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకునేలా చూడాలని, వారికి మార్గమధ్యలో భోజన, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అలాగే, జిల్లాలో సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులు, గోదాములకు



తరలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తాటి చెట్టును కూల్చిన వ్యక్తులపై నాన్ బెలబుల్ కేసులు రిజిస్టర్ చేయాలి

## కేజీకెఎస్ జిల్లా కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య

**జనగామ(భారత శక్తి)జూన్ 6:** దేవరుప్పుల మండలం చౌడూర్ గ్రామంలో తాటి చెట్లను నరికివేసిన పట్టేదారు రచ్చ చంద్రమౌళి పై నాన్ బెలబుల్ కేసులు పెట్టి కల్లుగీత వృత్తిని కాపాడి గీత కార్మికుల్ని ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కడానికి పోయేవరకు ఆరు కల్లు పారే తాడిచెట్లు కింద పడి ఉన్నాయి, ఎవరు లేని సమయంలో చౌడూర్ గ్రామానికి చెందిన పట్టే దారు రచ్చ చంద్రమౌళి అనే వ్యక్తి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అలాగే చెట్లు కటింగ్ మిషన్ తో కోసిన వ్యక్తి కోలు కొండ గ్రామానికి చెందిన మాచర్ల కుమార్ అనే వ్యక్తి పైన చట్టపరమైన చర్య తీసుకోవాలి. ఇలాంటి సంఘటన జిల్లాలో పునరవృతం కాకుండా ఉండాలంటే ఎక్కడైనా తాడి చెట్లు నరికిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పరిదులభాస్కర్, దేవరుప్పుల మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి వృత్తిని దెబ్బతీసేన వారి పైన చర్యలు తీసుకోవాలని. పాలకుర్తి ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి కి అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి తాటి చెట్లను కూల్చివేసిన వ్యక్తి పైన కఠిన చర్యలు తీసుకొని ఎక్సైజ్ చట్టాల ప్రకారం నాన్ బేలబుల్ కేసులు నమోదు చేసి కల్లుగీత కార్మిక వృత్తికి రక్షణ కల్పించాలని పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా సరే తాటి చెట్లు నరికిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈకార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మిట్ట బిక్షపతి, మండల కార్యదర్శి ఉడుగుల ప్రభాకర్ ,మండల గౌరవ సలహాదారులు బుసి గంపల పరుశరాములు, ముస్త్యాలముత్తయ్య, టిసిఎస్ అధ్యక్షులు దోశీతూరి సత్తయ్య , కోల నరసయ్య బుశిగంపల భాస్కర్ దొంతూరి చిన్న శ్యామ్ దొంతూరి ఉపేందర్ ,బట్టి పెల్లి కొమురయ్య బొడిగె రాములు,కన్న అబ్బసాయిలు,రాజారాం గీత కార్మికులు తదితరులు, పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం కావాలి

- అగస్త్య హాస్పిటల్స్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం - పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ: ప్రపంచ పర్యావరణ సంస్థ




**భారత శక్తి ప్రతినిధి, హైదరాబాద్ జూన్ 5:** పెరుగుతున్న కాలుష్యం మానవ జీవనానికే కాకుండా వైద్య రంగానికి కూడా సవాలుగా మారుతోందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ (ఔజూ) ఆధ్వర్యంలో సాగర్ రింగ్ రోడ్‌లోని అగస్త్య హాస్పిటల్స్‌లో గురువారం పర్యావరణ అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ సీనియర్ ఉపాధ్యక్షురాలు శిల్పిక అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కాలుష్య నిర్మూలనపై విస్తృతంగా చర్చించారు.

### కాలుష్యంపై సమిష్టి పోరాటం అవసరం

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్. భద్ర మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్యం భూమిపై జీవజాతుల మనుగడకు ప్రధాన శత్రువుగా మారిందని హెచ్చరించారు. ఈ భూభాగాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

### పచ్చదనానికి పెద్దపీట: అగస్త్య హాస్పిటల్స్

అగస్త్య హాస్పిటల్స్ సీఎండీ డాక్టర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో డబ్ల్యూఈఓ (ఔజూ) చేస్తున్న కృషిని అభినందించారు. తమ ఆసుపత్రిలో పచ్చదనాన్ని పెంపొందిస్తూ, రోగులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తున్నట్లు వివరించారు. మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రామ్ కమల్ మాట్లాడుతూ.. పాఠశాలలు, ఆలయాలు, ఆసుపత్రులను పర్యావరణ అవగాహన కేంద్రాలుగా మార్చాలన్న సంస్థ నిర్ణయానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ప్రకటించారు. "స్వచ్ఛ హాస్పిటల్ -- స్వచ్ఛ భారత్" లక్ష్యంతో ఆసుపత్రి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ మాదాటి పేర్కొన్నారు.

### లక్ష మంది ఆదివాసీ మహిళలకు అవగాహన లక్ష్యం

సంస్థ సీనియర్ ఉపాధ్యక్షురాలు శిల్పిక మాట్లాడుతూ, సామాజిక బాధ్యతలో భాగంగా ఇప్పటికే 15 వేల మంది విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించి, బయోడిగ్రేడబుల్ శానిటరీ న్యాప్కిన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆదివాసీ ప్రాంతాల్లోని లక్ష మందికి పైగా మహిళలకు ఆరోగ్య, పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

### ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటాలి

పర్యావరణ సంరక్షణ దేశ సంరక్షణతో సమానమని సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాదాటి పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి కనీసం పది మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. ప్రకృతిని కాపాడితేనే సమాజానికి ఆరోగ్యం, ఆనందం లభిస్తాయని సంస్థ గౌరవ సలహాదారు విశ్వ గురు గల్లా ప్రకాష్ అభిప్రాయపడ్డారు.

లిప్లాస్టిక్ రహిత సమాజం కోసం 20 ఏళ్ల ప్రస్థానం

గత రెండు దశాబ్దాలుగా ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం జూట్, క్లాత్ బ్యాగుల వినియోగంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు సీనియర్ ఉపాధ్యక్షుడు వడ్లకొండ పవన్ కుమార్ తెలిపారు. జాతీయ కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ.. దేశ, విదేశాల్లో సంస్థ తరఫున ఇప్పటివరకు సుమారు 10 వేల మొక్కలు నాటినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి తులసి మొక్కలు, జూట్ బ్యాగులను పంపిణీ చేశారు.

లివైభవంగా ముగిసిన వేడుకలు

ఈ సదస్సులో ప్రపంచ పర్యావరణ సంస్థ ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్లు సురేష్, శ్రీధర్‌లతో పాటు అగస్త్య హాస్పిటల్స్ సీఈవో విజయ్ కుమార్ పాశం, వైద్యులు హరీష్, సురేష్, హేమలత, వినోద్ బాబు, దివ్య, అశ్విన్, వరుణ్ రెడ్డి, నాగరాజు, సుధాకర్ రెడ్డి, ఆర్. రాహుల్, హరిప్రసాద్, భాను ప్రకాష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారందరూ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని సంయుక్తంగా ప్రతిజ్ఞ చేశారు.

# అక్రమ పాఠశాలలపై కొరడా ఝులిపించాలి

- నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఎబివిపి డిమాండ్.

భారత శక్తి న్యూస్,రాజన్న సిరిసిల్ల, జూన్ 6: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద వంశీకృష్ణ డిమాండ్ చేశారు. అనుమతి లేని పాఠశాలలు ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు లేని పాఠశాలలు నడపడం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి పాఠశాలల్లో చదివే విద్యార్థులకు భవిష్యత్తులో టీసీ, బోనఫైడ్, పదో తరగతి ధృవీకరణ పత్రాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేటు యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ఆయా పాఠశాలలను మూసివేయాలని, విద్యార్థులను గుర్తింపు ఉన్న పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. లేనిపక్షంలో ఎబివిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రానికి తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి. అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలను వెంటనే సీజ్ చేయాలి. విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా గుర్తింపు పొందిన పాఠశాలల్లో అడ్మిషన్లు కల్పించాలి. తల్లిదండ్రుల నుంచి అక్రమంగా వసూలు చేసిన ఫీజులను తిరిగి ఇప్పించాలి. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.



### పుప్పాలగూడలో 198 ఎకరాల

# ప్రభుత్వ భూమికి కంచె

**హైదరాబాద్,** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా ఒక భారీ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా వివాదాల్లో నలుగుతూ, కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదంలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ-ఖాజాగూడ సరిహద్దుల్లో ఉన్న 198 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం హైడ్రా తన ఆధీనంలోకి తీసుకుంది. సుమారు రూ.30,000 కోట్ల విలువ చేసే ఈ భూమిలో 250 కోట్ల సంవత్సరాల నాటి అరుదైన చారిత్రక రాతి గుట్టలు కూడా ఉండటం విశేషం. ఈ ఆపరేషన్‌తో అమూల్యమైన ప్రకృతి, చారిత్రక సంపదకు హైడ్రా రక్షణ కవచం ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌ఎండీఏకు కేటాయించిన ఈ భూమిలో అద్భుతమైన రాతి శిలలు, గుహలు, పచ్చని చెట్లు ఉన్నాయి. ఈ చారిత్రక సంపదను కాపాడాలంటూ 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు దశాబ్దాలుగా న్యాయపోరాటం చేస్తున్నారు. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, 2019లోనే ఈ రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించాలని మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. అయితే, హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జాప్యం జరగడంతో భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. దీంతో 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యటించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించి, భూమిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించుకున్నారు. అనంతరం శుక్రవారం పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఓవర్‌ల్యాప్ సమస్యల కారణంగా 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా గుర్తించి, మిగిలిన భూమిలో దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించగా, నికరంగా 200 ఎకరాల హెచ్‌ఎండీఏ భూమిని హైడ్రా కాపాడింది.ఈ ఆపరేషన్‌పై 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సహజ సిద్ధమైన వ్యూ పాయింట్లు, చారిత్రక గుట్టలను కాపాడి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసినందుకు హైడ్రాను అభినందించారు. స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సైతం ప్రభుత్వ చొరవను కొనియాడారు. ఇదే సమయంలో, ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒకవైపు ఎత్తైన కొండలు, మరోవైపు జలకళతో నిండిన చెరువుతో ఈ ప్రాంతం భవిష్యత్తులో ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## తీవ్ర స్థాయికి 'మెగా డీఎస్సీ' రాజకీయ పోరు

ఆంధ్రప్రదేశ్‌లో 'మెగా డీఎస్సీ' నియామకాల చుట్టూ జరుగుతున్న రాజకీయ పోరు తీవ్ర స్థాయికి చేరింది. ఉపాధ్యాయ నియామకాలు పూర్తయి అభ్యర్థులు విధుల్లో చేరిన తొమ్మిది నెలల తర్వాత, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా ఈ అంశాన్ని తెరపైకి తెచ్చింది. పేపర్ లీకులు, స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయని, అర్హులకు అన్యాయం చేసి ఉద్యోగాలు అమ్ముకున్నారంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు దిగింది. అయితే, ఈ రాజకీయ దాడిని అధికార తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ఎదుర్కొంటున్న తీరు, క్షేత్రస్థాయిలో అందుతున్న పారదర్శక వివరణలు వైరల్ అవుతున్నాయి. ఉద్యోగ నియామకాలు ముగిసి, విద్యావ్యవస్థ సాఫీగా సాగుతున్న తరుణంలో వైసీపీ ఈ వివాదాన్ని లేపడం వెనుక పక్కా రాజకీయ కార్యాచరణ ఉందనేది స్పష్టమవుతోంది. స్పోర్ట్స్ కోటా కింద 421 పోస్టుల భర్తీలో నిబంధనలు ఉల్లంఘించారని, జీవోలను మార్చడం ద్వారా తప్పుడు సర్టిఫికేట్లు ఉన్నవారికి లబ్ధి చేకూర్చారని మాజీ మంత్రి పేర్ని నాని వంటి సీనియర్ నేతలు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయ ఉద్యోగం రాని నిరుద్యోగుల్లో ఉన్న అసంతృప్తిని క్యాష్ చేసుకుని, కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచాలనే ఉద్దేశంతోనే ఈ పేపర్ లీక్, అక్రమాల అస్త్రాన్ని ఆ పార్టీ ప్రయోగించిందని భావిస్తున్నారు.సాధారణంగా ఇలాంటి భారీ ఆరోపణలు వచ్చినప్పుడు ప్రభుత్వాలు డిఫెన్స్‌లో పడటం లేదా ఎదురుదాడికి దిగడం చూస్తుంటాం. కానీ, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ విషయంలో వ్యూహాత్మక ఓపికను ప్రదర్శిస్తోంది. స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి, వైసీపీ చేస్తున్న ప్రతి ఆరోపణకూ సుదీర్ఘంగా, ఓపిగ్గా వివరణ ఇచ్చారు. స్పోర్ట్స్ కోటా భర్తీ అంతా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కేటగిరీలు, గైడ్‌లైన్స్ ప్రకారమే జరిగిందని, ఆరోపణలు చేసేవారికి కనీసం అందులోని క్రీడల పేర్లు కూడా తెలియవంటూ సీఎం గట్టి కౌంటర్ ఇచ్చారు. అలాగే విద్యాశాఖ ఉన్నతాధికారులు కూడా ప్రెస్ మీట్లు పెట్టి ప్రతి అంశాన్ని లెక్కలతో సహా నిరూపిస్తున్నారు.వైసీపీ అనుకూల మీడియా , సోషల్ మీడియా హ్యాండిల్స్ ఎక్కడ ఏ అభ్యర్థి పేరుతో తప్పుడు ప్రచారం ప్రారంభించినా, టీడీపీ సోషల్ మీడియా విభాగాలు గంటల వ్యవధిలోనే ఆ అభ్యర్థికి సంబంధించిన హాల్ టికెట్ నంబర్, మెరిట్ మార్కులు, ర్యాంకు వివరాలను ఆధారాలతో సహా ఆన్‌లైన్‌లో పెడుతున్నాయి. మెరిట్ జాబితాలో లేని వారు, క్వాలిఫై కాని వారు కేవలం నిరుద్యోగులను తప్పుదోవ పట్టించడానికి చేస్తున్న ప్రయత్నాలను డిజిటల్ సాక్ష్యాలతో తిప్పికొడుతున్నారు. ప్రభుత్వం డీఎస్సీ డేటాను, సెలక్షన్ లిస్టులను పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడం, ఎవరికి ఏ అనుమానం ఉన్నా వెరిఫై చేసుకునే వీలు కల్పించడంతో సాధారణ అభ్యర్థులకు సైతం వాస్తవాలు కళ్లెదుటే కనిపిస్తున్నాయి. దీంతో ఒకప్పుడు క్షేత్రస్థాయిలో సంచలనం సృష్టిస్తుందనుకున్న వైసీపీ డీఎస్సీ స్కామ్ వాదన.. డేటా ముందు నిలబడలేక క్రమంగా పస కోల్పోతోంది. ఉపాధ్యాయులుగా ఎంపికైన రూరల్ బ్యాక్‌గ్రౌండ్ అభ్యర్థులు, క్రీడాకారులు కూడా స్వయంగా వీడియోలు విడుదల చేస్తూ.. తాము కష్టపడి మెరిట్ ద్వారానే ఉద్యోగాలు సాధించామని, తమను రాజకీయంలోకి లాగొద్దని అంటున్నారు. ఈ మొత్తం ఎపిసోడ్‌ను గమనిస్తే, రాజకీయంగా ప్రస్తుతానికి కూటమి ప్రభుత్వానిదే పైచేయిగా కనిపిస్తోంది. వైసీపీ ఆరోపణల తీవ్రతతో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని చూసినప్పటికీ, టీడీపీ ప్రభుత్వం ఆవేశం కంటే డేటా ప్రదర్శన మిన్న అనే సూత్రాన్ని నమ్మింది. అయితే, కోర్టుల్లో నడుస్తున్న కొన్ని పిటిషన్లు, విచారణల వల్ల భవిష్యత్తులో ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది చూడాలి. కానీ ప్రస్తుతానికి మాత్రం పారదర్శకత అనే కేడర్ ద్వారా ప్రభుత్వం ఈ పొలిటికల్ దాడిని విజయవంతంగా తిప్పికొట్టిందనే చెప్పవచ్చు.

## జనసేన తరపున తొలి రాజ్యసభ సభ్యుడి లింగమనేని

**హైదరాబాద్** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిగా లింగమనేని రమేష్ అసెంబ్లీలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. జనసేన పార్టీ తరపున రాజ్యసభ రేసులోకి ఒక అభ్యర్థి అధికారికంగా ఎంట్రీ ఇవ్వనుండటం ఇదే తొలిసారి కావడం విశేషం.ఈ నామినేషన్ ప్రక్రియ అధికార ఎన్డీఏ కూటమిలోని మూడు భాగస్వామ్య పార్టీల మధ్య ఉన్న బలమైన ఐక్యతను స్పష్టం చేసింది. లింగమనేని రమేష్ నామినేషన్‌ను సమర్థిస్తూ ఆరుగురు జనసేన ఎమ్మెల్యేలు, ముగ్గురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఒక బీజేపీ ఎమ్మెల్యే సంతకాలు చేశారు.నామినేషన్ దాఖలు చేసే సమయంలో కూటమికి చెందిన ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా పెద్ద సంఖ్యలో అసెంబ్లీకి తరలివచ్చారు. వీరిలో నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, బొలిశెట్టి శ్రీనివాస్ నాయక్, వంశీకృష్ణ శ్రీనివాస్, పులపర్తి రామాంజనేయులు, దేవా వరప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, నక్కా ఆనంద్ బాబు, బీజేపీ ప్రతినిధి ఎన్. ఈశ్వర్ రావు తదితరులు ఉన్నారు. మరోవైపు, మిగిలిన మూడు రాజ్యసభ స్థానాలకు టీడీపీ అభ్యర్థులు నామినేషన్ వేయనున్నారు. టీడీపీ అభ్యర్థుల పేర్లు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.

## అంగుళూరులో అక్రమంగా గ్యాస్ రీ ఫీల్లింగ్

**దేవి పట్నం** మండలంలో పూడిపల్లి పంచాయితీ అంగుళూరు గ్రామంలో గ్యాస్ అక్రమ విక్రయాలకు అడ్డాగా మారింది. నిత్యం పదుల సంఖ్యలో సిలిండర్లు వ్యాపారం జోరుగా సాగుతోంది. పక్కా సమాచారంతో విజిలెన్స్ ఎస్పి రామ్ కుమార్ ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారంతో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శనివారం అక్రమ గ్యాస్ రీ ఫిల్లింగ్ పై ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో అంగుళూరు గ్రామానికి చెందిన అప్పన్న బాబు నుంచి సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమ నిల్వలు ఉంచి గ్యాస్‌ను రీఫిల్లింగ్ చేస్తూ అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారు. డొమెస్టిక్ సిలిండర్ నుంచి వాణిజ్య సిలిండర్లకు గ్యాస్ రీఫిల్లింగ్ చేసేందుకు అవసరమైన ఒక మోటారు , ఒక వెయింగ్ మిషన్ కూడా అక్రమార్కులు ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. యంత్రపరికరాలను కూడా అధికారులు పట్టుకున్నారు.

అక్రమ గ్యాస్ సిలిండర్లు వ్యాపారం ఎన్నో రోజులుగా ఒక కుటీర పరిశ్రమలా నిర్వహిస్తూ నెలనెలా వేలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో అక్రమ సిలిండర్లు వ్యాపారంపై అధికారులు ప్రత్యేక నిఘాపెట్టారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు బయటపడడంతో అధికారులు కంగుతిన్నారు. ఈనేపథ్యంలో పక్కా సమాచారంతో షాప్ పై దాడి చేశారు. ఎస్ఐ షరీఫ్ తన సిబ్బందితో గ్రామానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు. ఎట్టకేలకు అక్రమ గోడౌన్ వ్యవహారం బయటపడడం మండలంలో చర్చనీయాంశమైంది. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ టి నాగ వెంకటరాజు, విజిలెన్స్ ఏజీ లక్ష్మీనారాయణ,ఆర్ ఐ బులక్ష్మి,వీఆర్వో సాలీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.బ్లాకులో రూ.2500 అమ్మకంయుద్ధం నేపథ్యంలో సిలిండర్ ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. గతంలో ఇంటి అవసరాల సిలిండర్ బ్లాకులో రూ.1200 ఉండేది. ఇప్పుడు అదే సిలిండర్ సుమారు రూ.2500 వరకు పెంచి అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.

# స్కూల్ పిల్లలతో గ్రీన్ ర్యాలీ




**సిద్దిపేట** స్ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు ను పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, ఇందిరానగర్ కాలనీ స్కూల్ పిల్లలకు నాటు యూస్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి అనంతరం స్కూల్ పిల్లలతో గ్రీన్ ర్యాలీ తీయడం జరిగింది. ఈ ర్యాలీలో సేనో టు ప్లాస్టిక్ ప్లాస్టిక్ లిట్టర్ మరియు ఎన్విరాన్మెంటల్ అవేర్నెస్ స్లొగన్స్ చెప్పుకుంటూ ఇందిరానగర్ కాలనీ మరియు మార్కెట్ రోడ్ లో ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల ఏ. రాజ ప్రభాకర్ రెడ్డి టి. రవీందర్ కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ శాస్త్రవేత్త,ఎన్జీవో సభ్యుడు, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ శాస్త్రవేత్త రవీందర్ మాట్లాడుతూ. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం నేటి బాలలే రేపటి పౌరులు కావున స్కూల్ లోనే వారికి ఈ ప్లాస్టిక్ మహమ్మారిపై అవేర్నెస్ కల్పించడం వల్ల అనర్ధాలు తెలుసుకొని దానికి ఆల్టర్నేట్ నార సంచులు బట్ట సంచులు మరియు విస్తీరాకులతో చూసిన ప్లేట్లు వుడెన్ గ్లాసెస్ వుడెన్ స్కూల్స్ మరియు క్లే పాత్రలు ఇలా పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబిస్తూ భావితరాలకు మంచి గాలి, నీరు, నేల అందించాలని ఆయన తెలిపారు. అనంతరం అందరికీ క్యాపులు మరియు బట్ట సంచులు అందజేశారు.

## పిల్లల్లో వృద్ధి లోపాలు గుర్తించేందుకు ఏ ఐ టెక్నాలజీ..




చాగలమర్రి .. అంగన్వాడీలకు మండల స్థాయి శిక్షణ శిక్షణ ఇస్తున్న డాక్టర్ ప్రత్యూష

ఆళ్లగడ్డ ప్రాజెక్టు పరిధిలోని చాగలమర్రి మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఏఐ ఆధారిత ఈ సి డి స్క్రీనింగ్ పై మండల స్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలో డాక్టర్ ప్రత్యూష పలు సూచనలు ఇచ్చారు. 0-6 ఏళ్ల పిల్లల్లో వయసుకు తగిన వృద్ధి లేని పిల్లలను గుర్తించి నవ చైతన్య యాప్ ద్వారా ఏఐ ఆధారిత ఈసిడి స్క్రీనింగ్ చేయాలని అంగన్వాడి టీచర్లకు తెలియజేశారు. చిన్నారుల్లో అభివృద్ధి సంబంధిత సమస్యలు, వైకల్యాలను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందించే విధానంపై అవగాహన కల్పించారు.0-6 వయసుగల పిల్లల బర్త్ డిఫెక్ట్స్, వృద్ధిలో లోపాలు గుర్తించి నమోదు చేయాలని తెలిపారు. భాషా బుద్ధి వికాసం, సామాజిక భావోద్వేగా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పిల్లల వయసుకు తగిన అభివృద్ధిని పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, వివిధ అంగన్వాడి కేంద్రాల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

### హోంగార్డు నాగిని రాజేందర్‌కు

# సీపీ గౌస్ ఆలం ఘన వీడ్కోలు



**కరీంనగర్** పోలీసు శాఖలో హోంగార్డుగా చేరి,35 సంవత్సరాలుగా నిస్వార్థంగా సేవలందించిన నాగిని రాజేందర్ పదవీ విరమణ సందర్భంగా శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, రాజేందర్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ. కమీషనరేట్ కేంద్రంలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించిన నాగిని రాజేందర్, తన 35 ఏళ్ల సర్వీసులో ఎంతో అంకితభావంతో, నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన రాజేందర్ శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడవాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది సమక్షంలో నాగిని రాజేందర్ కు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. తన సర్వీసు కాలంలో తోటి సిబ్బందితో స్నేహపూర్వకంగా ఉంటూ,విధుల్లో క్రమశిక్షణ పాటించిన ఆయనను పలువురు అధికారులు అభినందించారు.ఈ వీడ్కోలు కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ హోంగార్డ్స్ శ్రీధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవి, కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీసు అధికారులు, హోంగార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### స్వచ్ఛ నంద్యాల కోసం

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- ''ఆపరేషన్ క్లీన్ స్వీప్'' ద్వారా పట్టణ పరిశుభ్రతకు ప్రత్యేక కార్యాచరణ**

**- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**

**నంద్యాల,** నంద్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా, ప్రజలకు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా నగర్ (గవర్నమెంట్ హాస్పిటల్ లైన్) ప్రాంతంలో నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో ఎక్కడెక్కడ చెత్త కుప్పలు పేరుకుపోయాయో గుర్తించి వాటిని పూర్తిస్థాయిలో తొలగించడం, పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. పరిశుభ్రతను కేవలం ప్రభుత్వ బాధ్యతగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో సాధించాల్సిన సామూహిక కర్తవ్యంగా భావించాలని సూచించారు. పట్టణ పరిధిలో రోజువారీగా అధిక మొత్తంలో వ్యర్థాలను ఉత్పత్తి చేసే ఆసుపత్రులు, హోటళ్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, అపార్ట్‌మెంట్లు మరియు గేటెడ్ కమ్యూనిటీల వంటి బల్క్ వేస్ట్ జనరేటర్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ వివరించారు. ఇటువంటి సంస్థలు తప్పనిసరిగా తడి చెత్త, పొడి చెత్తలను విడివిడిగా సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని సూచించారు. తడి చెత్తను స్థానికంగా కంపోస్టింగ్ చేయడం ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చని, అలా చేయలేని పరిస్థితుల్లో మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన బయోడైజెస్టర్ యూనిట్లకు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత సంస్థలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన మార్గదర్శకాలు అందిస్తున్నామని చెప్పారు."ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం ఒక ప్రత్యేక థీమ్‌ను ఎంపిక చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ వారం "బల్క్ వేస్ట్ జనరేటర్లకు అవగాహన కల్పించడం" అనే అంశాన్ని ప్రధాన థీమ్‌గా తీసుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తోందని పేర్కొంటూ, దాని వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా బయోడిగ్రేడబుల్ సంచులు, మొక్కజొన్న ఆధారిత పర్యావరణహిత కవర్లు మరియు ఇతర ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. ఈ విషయమై సంబంధిత సంస్థలకు అడ్వైజరీ నోట్లు కూడా జారీ చేసినట్లు తెలిపారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, అందమైన నంద్యాల నిర్మాణానికి ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో వేయాలని, ఇంటి వద్దనే తడి-పొడి చెత్తను వేరు చేయాలని కలెక్టర్ సూచించారు.

# పకడ్బందీగా నీట్ 2026 పరీక్ష

**సిద్ధిపేట** ఈనెల 21 న జరగనున్న నీట్ 2026 పరీక్ష పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లు మరియు అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. రద్దయిన నీట్ 2026 పరీక్షను దేశవ్యాప్తంగా ఈనెల 21 న నిర్వహించడం జరుగుతుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వరిధాన్యం కనుగోలు రాష్ట్ర వ్యాప్తంగా 96% పూర్తయిందని మిగతా ధాన్యాన్ని రెండు,మూడు రోజుల్లో గా పూర్తి స్థాయిలో కొనాలని అన్నారు. ఈనెల 9 న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యుల బస్సులను ప్రారంభిస్తారని జిల్లాల నుండి బస్సులను ఎస్ హెచ్ జి మహిళలతో కలిసి పంపించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ లను అందించేందుకు త్వరలో జిల్లాలకు క్లాత్ లు పంపిస్తామని వాటిని కుట్టేందుకు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఈ నెల 21 న నీట్ 2026 పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ మరియు ఇతర శాఖల సహకారంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. జిల్లాలో పరిధాన్యం కొనుగోలును ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.

## యోగాంధ్ర కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి..

**- ఎంపీడీవో**



**చాగలమర్రి** కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో యోగేంద్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, ప్రణాళిక బద్ధంగా సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేద్దామని ఎంపీడీవో, ప్రత్యేక అధికారి తాహిర్ హుస్సేన్ మండల కార్యదర్శులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ, శారీరక మానసిక శ్రేయస్సుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగ వ్యాసానికి ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. యోగ పట్ల అవగాహన పెంపొందించి ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చే లక్ష్యంతో జూన్ 7 నుంచి 21 వరకు యోగ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

సమావేశం నందు అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా అభ్యాసకుల పేర్లు నమోదుపై ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది కి తగు సూచనలు ఇచ్చారు. 3875 నిరక్షరాశులను గుర్తించి వారి పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. యోగ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 17 సచివాలయాలకు 11675 మంది శిక్షకులకు గాను 289 ట్రైనర్స్ తో ఈనెల 21 వరకు యోగాంధ్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య సూపర్వైజర్ మాధవ్, ఏవో రాజేంద్రప్రసాద్, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, వెలుగు ఏపీఎం నాగమ్మ, రాజకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# బోయిన్ పల్లిలో మీా సురక్ష

**సికింద్రాబాద్..** మల్కాజ్ గిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మీా సురక్ష పేరిట బోయిన్ పల్లి లో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మహిళా విభాగ డీజీ చారు సిన్హా,మల్కాజిగిరి సిపి సుమతి, తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ హెడ్ శ్రీదేవి తదితరులు హాజరయ్యారు. కలిసి ఉంటే కలదు సుఖం అనే నినాదంతో భార్యాభర్తల మధ్య జరిగే వివాదాలను, గొడవలను సర్ది చెబుతూ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ సెంటర్ల నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించి వారిని సత్కరించారు. మారుతున్న జీవన ప్రమాణాలు, ప్రస్తుత సమాజ తీరుతెన్నుల నేపథ్యంలో దంపతుల మధ్య మనస్పర్థలు బేధాభిప్రాయాలు వస్తున్నట్లు తెలిపారు. దంపతుల మధ్య వచ్చే వైరుధ్యాలను మహిళా పోలీస్ స్టేషన్లలో పరిష్కరించడంతోపాటు, కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి తిరిగి వారి దాంపత్య జీవితాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా కౌన్సిలింగ్ సెంటర్లు భరోసా కేంద్రాలతో పాటు దేశంలో ఎక్కడా లేనివిధంగా షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళల శాంతిభద్రతల పట్ల ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. నాలుగు కమిషనరేట్ల పరిధులలో గత పది సంవత్సరాలుగా 30 కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి 50 వేల కౌన్సిలింగ్ సెషన్ లో నిర్వహించి 6700 మంది దంపతుల దాంపత్యాన్ని కాపాడినట్లు తెలిపారు. నేటి తరానికి చెందిన భార్యాభర్తలు అహంభావంతో గొడవలు పడుతూ ప్రతి చిన్న విషయానికి విడిపోయేంత దూరం వెళ్ళిపోతున్నారని ఆయన అన్నారు. దంపతుల మధ్య మనస్పర్థలను, ఇబ్బందులను దూరం చేసి వారి మధ్య ఏర్పరిచేందుకు కౌన్సిలింగ్ కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. దంపతుల మధ్య అన్యోన్య జీవితానికి ఒకరినొకరు అర్థం చేసుకుంటూ గొడవలు జరిగినప్పుడు కోపోద్రిక్తులు కాకుండా సహనంతో వ్యవహరిస్తే భార్యాభర్తల మధ్య దూరం తగ్గుతుందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు మల్కాజ్ గిరి కమిషనరేట్ సిపిని, మహిళా విభాగ పోలీసు సిబ్బందిని అభినందించారు.

# మరో భూదొంగ అరెస్టు

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాలలో పెట్టుబడుల పేరుతో హైదరాబాద్ కొల్లూరులో వివాదాస్పద భూములు తమవంటూ ప్రీ లాంచ్ కింద సుమారు రూ.100 కోట్ల రూపాయలు వసూలు చేసి పరారీలో ఉన్న మెసార్స్ డెవలపర్ అధినేత మారెళ్ళ పెంచల సుబ్బారెడ్డిని మాదాపురం పోలీసులు అరెస్టు చేశారు.సుబ్బారెడ్డి శనివారం ఉదయం హైటెక్ సిటీలో ఒక హోటల్లో బ్రేక్ ఫాస్ట్ చేస్తుండగా సమాచారం తెలుసుకున్న బాధితులు, మాదాపురం పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సుబ్బారెడ్డి బ్రేక్ ఫాస్ట్ చేస్తున్న హోటల్ కి వెళ్లిన పోలీసులు, సుబ్బారెడ్డిని అరెస్టు చేశారు. ఏపీలో కూడా సుబ్బారెడ్డి పై కేసులు నమోదై ఉన్నాయి.నెల్లూరు జిల్లాలో పెంచల సుబ్బారెడ్డి పై పలు కేసులు నమోదయ్యాయి. తెలంగాణ రాష్ట్రం వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్పను కూడా కోటి రూపాయలు మోసం చేసిన దాంట్లో సుబ్బారెడ్డి పై గద్వాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. ఇతను గత రెండేళ్లుగా వివాదాస్పద భూములపై ప్రీ లాంచ్ వెంచర్లంటూ అందమైన బ్రోచర్లతో వందలాదిమందిని ముంచి సుమారు 100 కోట్లకు పైగా దోచుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఎట్టకేలకు బాధితులకు చిక్కిన మారెళ్ళ పెంచల సుబ్బారెడ్డి మాదాపురం పోలీసులు అదుపులో ఉన్నాడు. లేని భూమిని ఉన్నట్టు చూపించి కోట్ల రూపాయలు వసూలు చేసి పరారీలో ఉన్న సుబ్బారెడ్డి ఇప్పుడు అరెస్టు అయ్యాడు.

# తిరుమలలో ఘర్షణ

**తిరుమల** తిరుమల టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డులో అర్ధరాత్రి ఘర్షణ చెలరేగింది. గుర్తుతెలియని వ్యక్తుల మధ్య పరస్పర దాడులు జరిగాయి. మారణాయుధాలతో దాడి చేసినట్లు సమాచారం. తలపై దాడులతో రక్తస్రావం అయినట్లు స్థానికులు వెల్లడించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద అనధికార కూల్డ్రింక్స్ విక్రేతల మధ్య గొడవగా అనుమానాలు వున్నాయి. ఒకరిపై ఒకరు విచక్షణారహితంగా దాడులకు పాల్పడ్డారు. గంజాయి మత్తులో దాడులు జరిగినట్లు స్థానికుల అనుమానం. ఘటనతో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భక్తులు భయాందోళనలతో పరుగులు తీసారు. సమాచారం అందుకున్న విజిలెన్స్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకోక ముందే గ్యాంగ్ పరారయింది. అధికారులు ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. దాడులకు పాల్పడిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు

### కేటీఆర్, మంత్రి పొన్నం ప్రభాకర్ నోరు

# అదుపులో పెట్టుకోవాలి

**- కవిత.. తీహార్ జైల్లో చిప్ప కూడు తినింది**

**- జనసేన ఆర్కే సాగర్**

**హైదరాబాద్** కేటీఆర్, మంత్రి పొన్నం ప్రభాకర్ నోరు అదుపులో పెట్టుకోవాలి. తెలంగాణ నీ అయ్యా జాగీరా అనిన పవన్ కల్యాణ్ మాటలను వక్రీకరించారని జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్ అన్నారు. గద్దర్ కూతురు వెన్నెల పవన్ కళ్యాణ్ గురించి బాగా తెలుసు. జాగీరా అని పవన్ కళ్యాణ్ అన్నది రాజకీయ నాయకులు, పాలకులను ఉద్దేశించి. నిజంగా పవన్ కళ్యాణ్ చెరువును కబ్జా చేస్తే.. ప్రభుత్వం సీజ్ చేసుకోవచ్చని అయన అన్నారు.
తీహార్ జైల్లో చిప్పకూడు తినిన వాళ్ళు కూడా నీతులు చెప్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో జాగృతి పేరుతో కవిత కోట్లు వసూళ్ళు చేసింది. అమెరికా నుంచి కవిత హియామత్ నగర్ లో బ్యూటీ పార్లర్ నడిపింది నిజం కాదా?పవన్ కళ్యాణ్ పై మాట్లాడే కవిత సహా.. ఇతర నేతలు వారి ఆస్తులను బయట పెట్టాలి. గద్దర్ ను ఉద్దేశించి.. తెలంగాణ వ్యతిరేకి అని స్వయంగా కేసీఆర్ అన్నారు. ఈ విషయం వెన్నెల తెలుసుకోవాలి. పవన్ కళ్యాణ్ ను అంటే తెలంగాణ బిడ్డలను అన్నట్లే. పవన్ కళ్యాణ్ పక్కన ఉన్నది తెలంగాణ బిడ్డలమే. కోడి చెరువు గురించి కవిత మాట్లాడటం హాస్యాస్పదం. గెటప్ లు మార్చుకుని ప్రెస్ మీట్స్ నిర్వహిస్తున్నారు. గద్దర్ కు కారు కొనిస్తే.. దానిపై కూడా విమర్శలా? గద్దర్ ను రోడ్డుపై నిలబెట్టిన ఘనత కవిత కుటుంబానిదే అని అన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

**- విచారణకు హాజరయిన ఎంపి చామల**

**హైదరాబాద్** ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్రెడ్డి శనివారం సిట్ అధికారుల ఎదుట హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "2023 జులైలో నేను టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్గా ఉన్న సమయంలో నా ఫోన్ ట్యాప్ అయిందని అధికారులు చెప్పారు. అప్పుడు పీసీసీ చీఫ్ రేవంత్రెడ్డికి సన్నిహితంగా ఉన్నాను. ఆయన టీమ్ సభ్యుడిగా ఉన్నందుకు నా ఫోన్ ట్యాప్ చేశారు.

# ఘనంగా ఇకబెనా దినోత్సవాలు

**హైదరాబాద్** ఇకబెనా ఇంటర్నేషనల్ హైదరాబాద్ ఛాప్టర్ ప్రపంచ ఇకబెనా దినోత్సవ వేడుకలను ఐటీసీ కాకతీయ హోటల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. అవాంట్ గార్డె థీమ్తో నిర్వహించిన ఈ వేడుకల్లో పలువురు మహిళలు ఇంట్లోని చిన్న వస్తువులతో, వ్యర్థాలతో అందమైన పూల మొక్కలను, ఆకృతులు తయారు చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణి ప్రసాద్ ప్రారంభించి మహిళలను అభినందించారు. కళాత్మకంగా తయారు చేసిన పలు ఆకృతులను చూసి ఆమె మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఇకబెనా హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షురాలు హోకా సుకన్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షి టీమ్ అవగాహన సదస్సు

**- ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ ఎస్.రష్మి పెరుమాళ్**







**సిద్దిపేట** పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. సీపీ రష్మి పెరుమాళ్ అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సిద్దిపేట జిల్లా షి టీమ్ ఆధ్వర్యంలో సురభి మెడికల్ కాలేజీలో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ.బి. దుర్గ, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీబాబు ,కళాశాల ఏఓ అమృత్ పాల్ సింగ్, మరియు ఎంబీబీఎస్, నర్సింగ్ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ వైద్యులు, పోలీసులు 24 గంటలూ ప్రజల కోసమే శ్రమిస్తారని, నిరంతరం బాధల్లో ఉన్న ప్రజలను చూస్తూ,ఎల్లప్పుడూ అలర్ట్గా ఉండాల్సిన బాధ్యత ఈ రెండు రంగాలపై ఉందన్నారు. ప్రస్తుతం 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని సాధ్యమైనంత తక్కువగా పంచుకోవాలని, ఆన్లైన్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తపడాలని కోరారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే, డబ్బులు లేదా డేటా దుర్వినియోగం కాకుండా ఉండటానికి ముందే సిమ్ కార్డ్ను మరియు బ్యాంకు ఖాతాలను బ్లాక్ చేయాలని సూచించారు. విద్యార్థి జీవితంలో ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకోవాలని పిలుపునిచ్చారు. జీవితంలో డ్రగ్స్కు ఎట్టిపరిస్థితుల్లోనూ 'నో' చెప్పాలని స్పష్టం చేశారు. సిద్దిపేటలో డ్రగ్స్ బారిన పడిన వారి కోసం డీ-అడిక్షన్ సెంటర్ అందుబాటులో ఉందని, ఎవరైనా వ్యసనపరులు ఉంటే అక్కడ చేర్పించేలా సమాచారం ఇవ్వాలన్నారు.

## ఖైదీలు తక్కువగా ఉన్నారనే నెపంతో బద్వేల్ సబ్ జైలును మూసి వేయడం దుర్మార్గం

**- బద్వేల్ సబ్ జైలును యధావిధిగా కొనసాగించాలని ఆర్డీవో కి వినతిపత్రం సమర్పించిన లిబరేషన్ పార్టీ నాయకులు.**




**బద్వేలు** నియోజకవర్గ కేంద్రమైన బద్వేల్ పట్టణంలోని సబ్ జైలును మూసివేయాలని ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకొని సబ్ జైలును యధావిధిగా కొనసాగించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో బద్వేలు రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు సంఘట చంద్రశేఖర్ మాట్లాడుతూ, దశాబ్దాల కాలం నుండి బద్వేల్ పట్టణంలో కొనసాగుతున్న సబ్ జైలు సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తూ సబ్ జైలును మూసివేయాలని ఉత్తర్వులు ఇవ్వడం దుర్మార్గమని, బద్వేల్ పట్టణంలో ఉన్న సివిల్ కోర్టు సముదాయాలలో రోజువారీగా బద్వేలు నియోజకవర్గంలో ఏడు మండలాలైన కాశి నాయన కలసపాడు పోరుమామిళ్ల బి కోడూరు బద్వేల్ గోపవరం అట్లూరుతో పాటు బీ మఠం మండలాలలోని వివాదాలపై కేసులు, తీర్పులు జరుగుతుంటాయని ఈరోజు ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా అకస్మాత్తుగా బద్వేల్ సబ్ జైలు మూసివేతకు ఆదేశాలు ఇవ్వడం సరి కాదని ఈ విషయంపై పునరాలోచించి మూసివేత ఉత్తర్వులను మరియు సిబ్బంది బదిలీ ఉత్తర్వులను ఉపసంహరించుకొని సబ్ జైలును, సిబ్బందిని యధావిధిగా కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ దిశగా సబ్ జైలును యధావిధిగా కొనసాగించేలా కూటమి ప్రభుత్వ పెద్దలు దృష్టి పెట్టి జైళ్ల శాఖ ఉన్నతాధికారులతో చర్చించి యధావిధిగా ఉండేలా కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య అనిల్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శిఖామణి, లిబరేషన్ పార్టీ ఏరియా కమిటీ సభ్యులు బాబు విజయరావు జయరామరాజు నారాయణ గంటా మహబూబ్బాషా పట్టణ కమిటీ సభ్యులు రమణ నరసింహ శాంసన్ తదితరులు పాల్గొన్నారు

### ఐటీ కారిడార్లో బైక్ స్టంట్లు, రేసింగ్లపై

# పోలీస్ ఉక్కుపాదం

**- ఐదుగురు అరెస్ట్, 5 బైక్లు, కారు సీజ్....**

ఐటీ కారిడార్, టీ-హబ్ పరిసర ప్రాంతాల్లో వీకెండ్స్లో బైక్ స్టంట్లు, ప్రమాదకర రేసింగ్లతో హల్చల్ చేస్తున్న పోకిరీలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. రీల్స్ పిచ్చితో రోడ్లపై ప్రాణసంకటంగా మారుతున్న వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, కఠిన చర్యలు చేపట్టారు. ఈ డ్రైవ్కు సంబంధించిన వివరాలను కూకట్పల్లి డీసీపీ రితి రాజ్ మీడియాకు వెల్లడించారు.ఐటీ కారిడార్, టీ-హబ్, ఐకియా (ఎఐఇం) పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా అర్ధరాత్రి, వీకెండ్స్ సమయంలో యువత ప్రమాదకర రీతిలో బైక్ స్టంట్లు, రేసింగ్లకు పాల్పడుతున్నారు. దీనివల్ల స్థానిక నివాసితులకు, సాఫ్ట్వేర్ ఉద్యోగులకు తీవ్ర అసౌకర్యం కలగడమే కాకుండా, సాధారణ ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. పైగా, అక్కడ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసుల విధులకు కూడా కొందరు పోకిరీలు ఆటంకం కలిగిస్తున్నారు,తాజా డ్రైవ్లో భాగంగా ప్రమాదకరంగా బైక్ స్టంట్లు చేస్తున్న ఐదుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. వారి వద్ద నుండి రేసింగ్కు ఉపయోగిస్తున్న 5 బైక్లను, ఒక కారును స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు డీసీపీ తెలిపారు. కేవలం ఇన్స్టాగ్రామ్, ఇతర సోషల్ మీడియా ప్లాట్ఫామ్లలో రీల్స్ చేసి, వ్యూస్ సంపాదించడం కోసమే సిటీ చుట్టుపక్కల ప్రాంతాల నుండి యువత ఇక్కడికి వస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు.ఇలాంటి ప్రమాదకరమైన స్టంట్ల వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ, తోటి యువతను తప్పుదోవ పట్టిస్తున్న 35 సోషల్ మీడియా ఖాతాలను పోలీసులు ప్రత్యేకంగా గుర్తించి ఖాతాల నిర్వాహకులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోనున్నామని తెలిపారు.పట్టుబడిన నిందితులపై కేవలం సాధారణ ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు మాత్రమే కాకుండా... భారతీయ న్యాయ సంహిత (ఃఔా), మోటార్ వాహనాల చట్టం (ఓఎ ంఇఃబి) 1988, మరియు ఐటీ యాక్ట్ 2000 లోని వివిధ కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

### కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు

# పేదల కోసమే బతికారు

**- సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్. హుస్సేన్**

**- దాచేపల్లిలో చంద్ర రాజేశ్వరరావు 112 వ జయంతి కి నివాళులు**




**దాచేపల్లి** :పేదల కోసం తన యావత్ జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి కీర్తిశేషులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. శనివారం రాజేశ్వరరావు 112వ జయంతిని మరియు ప్రత్తిపాటి రోశయ్య 69వ జయంతిని నారాయణపురం సిపిఐ మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు చిత్రపటానికి సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ ప్రత్తిపాటి రోశయ్య చిత్రపటానికి వేముల వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ, 1914 జూన్ 6న కృష్ణా జిల్లా దివిసీమలోని మంగళాపురం గ్రామంలో జన్మించిన చంద్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకునిగా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ప్రముఖ నాయకులుగా గుర్తింపు గౌరవం పొందారన్నారు అని అన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శిగా 1969-70 ప్రాంతంలో దేశవ్యాప్త భూ పోరాటానికి నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలు సాగు భూమి నివేశస్థలాలు పంపిణీ చేశారు అని అన్నారు. అన్నారు రాజేశ్వరరావు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. రాజేశ్వరరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగాను సిపిఐ జాతీయ కార్యదర్శిగాను 24 సంవత్సరాలు పనిచేశారన్నారు అని అన్నారు. రాజేశ్వరరావు జమిందారీ కుటుంబంలో జన్మించి తనకున్న ఆస్తిని పేదలకు పంపిణీ చేశారు అని అన్నారు. అన్నారు నేటి తరం నాయకులు రాజేశ్వరరావు ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఆర్డర్ ఆఫ్ లెనిన్, ఆర్డర్ ఆఫ్ డెమిట్రోవ్ వంటి ప్రతిష్టాత్మక అవార్డులు రాజేశ్వరరావు అందుకున్నారన్నారు.ప్రత్తిపాటి రోశయ్య: సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రత్తిపాటి రోశయ్య పెదగార్లపాడు గ్రామంలో పేద కుటుంబంలో జన్మించారన్నారు. సిపిఐ మాజీ శాసనసభ్యులు మందపాటి నాగిరెడ్డి ద్వారా కమ్యూనిస్టు పార్టీలో చేరి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి గుంటూరు జిల్లాలో అనేక గ్రామాలలో సాగుభూమి నివేశ స్థలాలు పంపిణీ చేశారు. పలనాడు ప్రాంతంలో పిడుగురాళ్ల, దాచేపల్లి, కేసనపల్లి, సిపిఐ కాలనీ, జెట్టిపాలెం, పాలువాయి, మంచికల్లు గ్రామాలలో పేదలకు నివేశ స్థలాలను పంపిణీ చేయడంలో రోశయ్య ప్రధాన పాత్ర వహించారు అని అన్నారు. జిల్లా కమిటీ సభ్యునిగా ఏపీయూడబ్ల్యూజే నాయకునిగా మరియు ఐజేయు జాతీయ కమిటీ సభ్యునిగా పనిచేశారన్నారు. విలేకరుల సమస్యల మీద అనేక పోరాటాలలో పాల్గొని వారి హక్కులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, మురికిపూడి సర్వయ్య, ఎడ్ల భాస్కర్, ఆనంద్ కుమార్, సయ్యద్ సైదా, తమ్మిశెట్టి శ్రీరాములు, రామయ్య, ఎన్ కొండలు, పీ. కొండలు, సుబ్బారావు కోళ్లూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలతో ప్రజా సమస్యలు పరిష్కారం

**- కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్** పచ్చదనం-పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ సభలతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. దీనికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారమవుతాయని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పైపులైన్ల మరమ్మత్తులు, ఓ నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి తొలగించాలన్నారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటూ వర్షపు నీటిని సంరక్షించాలన్నారు. పచ్చదనం, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్యం వంటి వంటి చిన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన గ్రామాలే జాతీయస్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,వసతులను సద్వినియోగం చేసుకొని సుస్థిర అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. నిబంధనల మేరకుచెత్త నిర్వహణ చేపట్టాలన్నారు.అవెన్యూ ప్లాంటేషన్,బడిబాట గురించి వివరించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఇన్చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ సర్ లో భాగంగా ఓటరు నమోదు జాబితా, మ్యాపింగ్ ప్రక్రియ గురించి వివరించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గణపవరం డంపింగ్ యార్డు లో మంటలు

**- వెంటనే స్పందించిన టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు**

**పల్నాడు** చిలకలూరిపేట నాదెండ్ల మండలం గణపవరం శివారులో ఉన్న శివాలయం వద్ద. డంపింగ్ యార్డులో అర్ధరాత్రి మంటలు అక్కడి స్థానికులు ఫోన్ చేయగా వెంటనే స్పందించిన గణపవరం గ్రామ టీడీపీ నాయకులు, మాజీ మున్సిపల్ టీడీపీ పక్ష నాయకులు గంగా శ్రీనివాసరావు స్వంత వాటర్ ట్యాంకర్ తీసుకొని వచ్చి దగ్గర ఉండి మంటలు ఆర్పించడం జరిగింది.. డంపింగ్ యార్డు లో మంటలకు ఆకతాయిల పని అయ్యివుంటుందని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేశారు

# రెండు లారీలు ఢీకొని దగ్ధం..!!

**పుంగనూరు:** ముంబై-చెన్నై జాతీయ రహదారిపై సుగాలిమిట్ట వద్ద శుక్రవారం రాత్రి రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొని పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో చెన్నైకి చెందిన సయ్యద్ అలీ (39) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే రెండు లారీల్లో మంటలు చెలరేగడంతో అవి పూర్తిగా దహనమయ్యాయి. స్థానికులు స్పందించి క్షతగాత్రుడిని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వీఆర్వో ఆత్మహత్య

**- ఆలస్యంగా వెలుగులోకి సూసైడ్ నోట్**

**- అనారోగ్య సమస్యలతో మృతుడు విఆర్ఓ, ఉన్నతాధికారులే మృతికి కారణం**

**కర్నూలు** నగరం పరిధిలో అర్బన్ 30వ సచివాలయం గాంధీనగర్ వీఆర్వో సూసైడ్ చేసుకొని మరణించిన సంఘటన కర్నూల్ లో చోటు చేసుకుంది. తను అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాను అని, తనకు పని ఒత్తిడి తగ్గించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో తాను మృతి చెందుతున్నట్లు అధికారుల పేర్లతో సహా సూసైడ్ నోట్లో వివరించి ఆత్మహత్య చేసుకున్నారు. తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## నీటి గుంతలో పడి ఇద్దరు అక్కాచెల్లెళ్లు మృతి



ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వనం సంజన (18), వనం అర్చన (14) అనే అక్కాచెల్లెళ్లు నీటి గుంతలో పడి మృతి చెందారు.పందుల పెంపకమే జీవనాధారంగా ఉన్న వీరు ప్రతిరోజులాగే తమ తల్లి శివవాణి, తమ్ముళ్లు గౌతమ్, కార్తీక్లతో కలిసి పందులను మేపేందుకు గ్రామ శివారులోని నీటి గుంత వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు సంజన, అర్చన నీటి గుంతలో పడి మునిగిపోయారు.సమాచారం అందుకున్న గ్రామస్థులు వెంటనే సహాయక చర్యలు చేపట్టినా అప్పటికే ఇద్దరూ మృతి చెందినట్లు తెలిసింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కుమార్తెలు దుర్మరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఉప్పుగూడా కాళికమాత ఆలయ భూమిపై అక్రమ నిర్మాణాలు, అక్రమ వసూళ్లపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్** పాతబస్తీ ఉప్పుగూడా ప్రాంతంలోని శ్రీ కాళికమాత ఆలయ భూమిని గతంలో రాష్ట్రీయ వానరసేన పోరాటం చేసి ఆక్రమణల నుండి కాపాడి తిరిగి దేవాలయానికి అప్పగించింది.అయితే ప్రస్తుతం కొంతమంది స్థానిక నాయకులు ఆలయ భూమిని తమ ఆధీనంలో ఉంచుకొని సుమారు 300 ఉఊఓఅ వాహనాలను పార్కింగ్ చేయిస్తూ లక్షల రూపాయల ఆదాయాన్ని పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా పార్కింగ్ పేరుతో ఎటువంటి పారదర్శక అనుమతులు లేకుండా బౌండరీ వాల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు సమాచారం అందుతోంది.ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పనులు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఆలయ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ శాఖలపై ఉన్న నేపథ్యంలో వెంటనే సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలి.ఆలయ భూమి ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉంటే, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధంగా టెండర్లు నిర్వహించి వచ్చే ఆదాయం పూర్తిగా దేవాలయ అభివృద్ధికి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ వానరసేన డిమాండ్ చేస్తోంది.అలాగే అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఆలయ భూమిని పూర్తిగా పరిరక్షించాలని రాష్ట్రీయ వానరసేన ప్రభుత్వాన్ని కోరుతోంది.

## సొంత పార్టీ ఎమ్మెల్యే అరెస్టు చేయించాడు

**రంగారెడ్డి** రైతులకు న్యాయం చేయమని అడిగినందుకు సొంత పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అరెస్టు చేయించారని స్థానిక నేతలు ఆరోపించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కోహెడలో ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం కోసం రైతుల నుండి ప్రభుత్వం భూసేకరణ చేస్తుంది. భూమి కోల్పోతున్న రైతులకు న్యాయపరమైన పరిహారం ఇవ్వాలని ఆందోళనకు దిగిన కోహెడ కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసారు. గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం, మల్రెడ్డి రంగారెడ్డి కోసం పనిచేశామని, ఇప్పుడు రైతులకు న్యాయం చేయమని అడిగినందుకు మమ్మల్నే అరెస్ట్ చేస్తున్నారని న బాధిత కాంగ్రెస్ కార్యకర్తలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అందోళనకు కాక్రోచ్ పార్టీ సిద్ధం

**న్యూఢిల్లీ** కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అమెరికా నుండి ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ, సియూఈటీ, ఎస్ఎస్సి జీడీ పరీక్షల అవకతవకలపై నిరసన తెలుపుతున్నారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాక్రోచ్ పార్టీ ఖ డిమాండ్ చేస్తోంది.

### పవన్ కళ్యాణ్ ఓజీ సినిమా చూపిస్తూ

## మహిళకు బ్రెయిన్ సర్జరీ



**ఒంగోలు** ప్రకాశం జిల్లా దర్శికి చెందిన కోటేశ్వరమ్మకు మెలకువలో ఉండగా డాక్టర్లు శస్త్ర చికిత్స చేసారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ, కోటేశ్వరమ్మ ఇటీవల మూర్ఛతో కింద పడిపోయింది. ఎంఆర్ఐ స్కాన్ చేసి మెదడులో గడ్డ ఉందని గుర్తించి, ఆమె మెలకువలో ఉన్నప్పుడే గడ్డ తొలగించాలని వైద్యులు నిర్ణయించుకున్నారు. దీంతో ఆమె అభిమాన నటుడు పవన్ కళ్యాణ్ నాఉ సినిమాను చూపిస్తూ శస్త్రచికిత్స చేసి గడ్డను తొలగించారు.

## లిక్కర్ వ్యాను బోల్తా.. బాటిళ్ల కోసం ఎగబడిన జనం


**చిత్తూరు** చిత్తూరు జిల్లా ఎస్.ఆర్ పురం మండలం బసిరెడ్డిపల్లి వద్ద మద్యం వ్యాన్ బోల్తా పడింది. సుమారు రూ.10 లక్షల విలువ చేసే మద్యం బాటిళ్లను స్థానికులు తీసుకెళ్లిపోయారు. చిత్తూరు నుంచి కార్వేటినగరం మండలానికి మద్యం లోడ్ తో వెళ్తున్న వ్యాన్ టైర్ పగిలిపోవడంతో వ్యాన్ బోల్తా పడింది. మద్యం సీసాలు రోడ్డుపై పడటంతో ఎగబడిన జనం, అందినకాడికి మద్యం బాటిళ్లను తీసుకుపోయారు. కొందరు బాక్సులు ఎత్తుకుపోగా, మరికొందరు లుంగీలు, టవళ్లలో తీసుకెళ్లరు.

## లవ్ బ్రేకప్ చెప్పిందని ఆఫీస్లోనే ప్రియురాలి హత్య

**ఛండీఘర్** కత్తితో యువతిని యువకుడు దారుణంగా పొడిచి చంసాడు. పంజాబ్ రాష్ట్రం మొహాలీలో ఘటన జరిగింది. ఒకే కంపెనీలో పనిచేస్తూన్న డింపుల్(30), హర్జిందర్ సింగ్ (39) మూడేళ్లుగా ప్రేమలో ఉన్నారు. యువతి లవ్ బ్రేకప్ చెప్పడంతో ఆఫీసులోనే ప్రియుడు వెంటపడి కత్తితో దాడి చేసి చంపేసాడు. ఆ తర్వాత తనను తాను పొడుచుకొని సూసైడ్ అటెంప్ట్ చేసాడు.

### అత్యాచారం కేసు.. పోలీసుల ఎదుట

## లొంగిపోయిన మాజీ సీఐ..చిన్న మల్లయ్య




**పల్నాడు** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన అత్యాచారం కేసులో మాజీ సీఐ చిన్న మల్లయ్య పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ రోజు (శనివారం) తెల్లవారుజామున వినుకొండ పోలీస్ స్టేషన్‌లో ఆయన సరెండర్ అయ్యారు. వినుకొండ మండలానికి చెందిన ఓ మహిళ తనపై సీఐ చిన్న మల్లయ్య అత్యాచారం చేసినట్లు ఈ ఏడాది ఏప్రిల్ 29న పోలీసులకు ఫిర్యాదు చేసింది. నాటు కోళ్ల ఫారం వ్యవహారంలో సీఐతో పరిచయం ఏర్పడిందని.. ఆ తర్వాత తనను బెదిరించి లైంగిక దాడికి పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై సీరియస్ అయిన ఉన్నతాధికారులు తొలుత చిన్న మల్లయ్యను సస్పెండ్ చేయగా.. అనంతర పరిణామాలతో ఐజీ త్రిపాఠి ఆయన్ని విధుల నుంచి తొలగించారు. మరోవైపు, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే, అప్పటి నుంచి చిన్న మల్లయ్య అజ్ఞాతంలోకి వెళ్లారు. ముందస్తు బెయిల్ కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. కోర్టుల నుంచి ఎదురుదెబ్బ తగలడంతో నిందితుడు అజ్ఞాతం వీడాల్సి వచ్చింది. అరెస్టు తప్పదని తెలుసుకున్న చిన్న మల్లయ్య నేడు వినుకొండ పోలీసుల ఎదుట లొంగిపోయారు.

### మానసిక వికలాంగ బాలికపై

## పలు మార్లు అత్యాచారం

**- యువకుడిపై పోక్సో కేసు నమోదు**


**పల్నాడు** పిడుగురాళ్లతుమ్మలచెరువు గ్రామానికి చెందిన యువకుడు, మండలంలోని ఓ గ్రామానికి చెందిన మానసిక వికలాంగ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఆరోగ్యం బాగోలేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లగా, ఆమె గర్భం దాల్చినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు శుక్రవారం పట్టణ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, ఎస్సై డి.శివనాగరాజు పోక్సో కేసు నమోదు చేశారు. గురజాల డీఎస్పీ మహేశ్వరరావు ఈ కేసుపై విచారణ చేపట్టారు. బాలికను నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

### 60 తులాల బంగారం దోపిడీ కేసు ఛేదించిన

## మల్కాజిగిరి పోలీసులు

**సికింద్రాబబాద్** మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని జవహర్నగర్ పోలీస్ స్టేషన్లో నమోదైన భారీ గృహ దోపిడీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. మే 12, 2026న కౌకూర్లోని మొహన్స్ గోల్ఫ్ ఎన్క్లేవ్లో నివాసం ఉంటున్న అంతర్జాతీయ ఆర్బిట్రేటర్ మురళీ మోహన్ నర్సిపురం ఇంట్లో దోపిడీ జరిగింది. ఇంట్లో పనిచేసే నేపాలీ కార్మికులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పథకం రచించి ఈ నేరానికి పాల్పడ్డారు. ఇంటి పనిమనిషిగా సబీనా అలియాస్ సునీతను నియమించి, ఆమె భర్తగా రాజేష్ను పరిచయం చేశారు. తరువాత మే 11 రాత్రి పుట్టినరోజు వేడుక పేరుతో ఇంట్లోకి ప్రవేశించిన ఐదుగురు నిందితులు దంపతులను బంధించి, మత్తు పదార్థం ఇచ్చి అపస్మారక స్థితికి చేర్చారు. ఆ తర్వాత అల్మారాలు పగులగొట్టి సుమారు 60 తులాల బంగారం, 15 కిలోల వెండి వస్తువులు, 3 వేల అమెరికన్ డాలర్లు, రెండు మొబైల్ ఫోన్లు సహా విలువైన వస్తువులను అపహరించారు. కేసు దర్యాప్తు కోసం లా అండ్ ఆర్డర్, ఎస్ఓటీ, సీసీఎస్ విభాగాలకు చెందిన ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు 255 సీసీ కెమెరాల ఫుటేజీలను విశ్లేషించారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, లక్నోతో పాటు నేపాల్ సరిహద్దుల్లోనూ గాలింపు చేపట్టారు. నేరం జరిగిన ఐదు రోజుల్లోనే నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు, గత 20 రోజులుగా కొనసాగించిన సాంకేతిక నిఘా, ఫీల్డ్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పరారీలో ఉన్న మరో నలుగురు ప్రధాన నిందితులను కూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి దోచుకున్న బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితులలో కొందరికి గతంలో కూడా చోరీ కేసుల్లో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసును ఛేదించడంలో విశేష కృషి చేసిన పోలీసు అధికారులకు తగిన బహుమతులు సిఫారసు చేయనున్నట్లు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి తెలిపారు. అలాగే "మీ సురక్ష" కార్యక్రమం ద్వారా ఇంటి పనివారు, డ్రైవర్లు, వాచ్మెన్లు, కేర్టేకర్ల వివరాలను సేకరించి ధృవీకరించే ప్రత్యేక కార్యక్రమాన్ని మల్కాజిగిరి కమిషనరేట్ అమలు చేస్తోంది. ఇప్పటివరకు 39,270 మంది గృహ సిబ్బంది వివరాలను నమోదు చేయగా, వారిలో 1,276 మంది నేపాలీ జాతీయులు ఉన్నారు. కేసును ఛేదించిన మల్కాజ్గిరి కమిషనర్ పోలీస్ సిబ్బందికి క్యాష్ రివార్డులను ఆమె చేతుల మీదుగా అందజేశారు.

## లిఫ్ట్ గుంతలో పడి ఒకరి మృతి



**హైదరాబాద్** లిఫ్ట్ గుంతలో పడి మహిళ మృతి చెందిన ఘటన సైఫాబాద్ ఠాణా పరిధిలో జరిగింది. మనవడిని రక్షించి తాను ప్రాణాలు వదిలింది. పోలీసుల కథనం ప్రకారం, విశాఖపట్నానికి చెందిన కె. రాధ (57) ఆనంద్నగర్ కాలనీలో భావన అపార్ట్మెంట్ నాలుగో అంతస్తులోని 404 ఫ్లాట్లో ఉంటున్నారు. శుక్రవారం సాయంత్రం తన 15 నెలల మనవడు జాయ్ను ఎత్తుకుని కిందికి వెళ్లేందుకు లిఫ్ట్ వద్దకు వచ్చారు. లిఫ్ట్ నాలుగో అంతస్తులోనే ఉందనుకుని గ్రిల్స్ తెరచి అడుగు వేయగా గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న లిఫ్ట్పై పడిపోయారు. అగ్నిమాపక, డీఆర్ఎఫ్, పోలీసులు చేరుకుని వారిని బయటకు తీశారు. రాధను నిమ్స్కు, బాలుడిని కేర్ ఆసుపత్రికి తరలించారు. రాధ అప్పటికే మృతి చెందారు. గుంతలో నుంచి వెలికి తీసేటప్పుడు ఆమె మనవడికి ఏమీ కాకుండా పట్టుకుని ఉండడం కనిపించిందని స్థానికులు చెప్పారు.

## భూ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు

**బద్వేలు** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ఒక నెల ? ఒక నియోజకవర్గం ? నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా బద్వేలు పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కార సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. బద్వేలు ప్రాంతంలో ప్రభుత్వ, డీకేటి భూములు అధికంగా ఉండటంతో భూ సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని తెలిపారు.బద్వేల్ పట్టణంలోని రాఘవేంద్ర గ్రాండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ ,జాయింట్ కలెక్టర్ నిధి మీనన్ బద్వేల్ ఆర్డీవో చంద్ర మోహన్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నాలుగు వారాల వ్యవధిలో నమోదైన ప్రతి ఫిర్యాదును పూర్తిస్థాయిలో పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు.ఇప్పటివరకు 200కు పైగా వివిధ రకాల రెవెన్యూ సంబంధిత సమస్యలు నమోదు అయ్యాయని, వాటన్నింటినీ మరో మూడు వారాల్లో పరిష్కరించే విధంగా రెవెన్యూ అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు న్యాయం చేకూర్చే దిశగా అధికారులు సమర్థవంతంగా పనిచేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రాజ్యసభ ఎంపి అభ్యర్థిగా లింగమనేని రమేష్ నామినేషన్

**అమరావతి, 06, జూన్ :** రాజ్యసభ ఎంపి అభ్యర్థిగా జనసేన పార్టీ తరుపున లింగమనేని రమేష్ నామినేషన్ దాఖలు చేశారు.

ఈమేరకు శనివారం అమరావతి అసెంబ్లీ భవనంలో లింగమనేని రమేష్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణికి అందచేశారు.ఈ నామినేషన్ దాఖలు ప్రక్రియలో కూటమి పార్టీ నేతలు పాల్గొని ప్రతిపాదకులుగా సంతకాలు చేశారు.రాజ్యసభ ఎంపి అభ్యర్థిగా లింగమనేని రమేష్ ఒక సెట్ నామినేషన్ ను సమర్పించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎం. అఖిల్ కుమార్, పి.విజయ కుమారి,అదే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర,ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు,ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు,పులవర్తి రామాంజనేయులు(అంజిబాబు) ఎన్.ఈశ్వరరావుతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

### ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి

## తక్షణ చర్యలు అవసరం

**వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు**

**అమరావతి, జూన్ 6:** రాష్ట్రంలోని ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం, ఆక్వా రంగ అభివృద్ధి మరియు రైతుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆక్వా రంగంలో అగ్రగామి రాష్ట్రంగా నిలిచి, ఏటా సుమారు రూ.40 వేల కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని సమకూరుస్తోందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 4.5 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతుండగా, 1.70 లక్షల మంది రైతులు, దాదాపు 20 లక్షల మంది కుటుంబ సభ్యులు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు.

ఆక్వా రైతులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డీబీటీ) విధానంలో నేరుగా ఇన్‌పుట్ సబ్సిడీలు అందించాలని, ఫీడ్ ధరలను నియంత్రించాలని, ఆక్వా ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన కోరారు. అలాగే కొద్ది కంపెనీల గుత్తాధిపత్యాన్ని అరికట్టడంతో పాటు మార్కెట్ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఆక్వా ఫ్రీజింగ్ యూనిట్లు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించడం, జలాశయ స్థాయి కమిటీల ఏర్పాటు, ఆక్వా బీమా పథకాల అమలు, తక్కువ వడ్డీ రుణాల కల్పన వంటి అంశాలను ప్రభుత్వం ప్రాధాన్యంగా పరిగణించాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధుల కారణంగా నష్టపోతున్న రైతులకు తగిన పరిహారం అందించడంతో పాటు, ప్రతి జిల్లాలో ఆక్వా పరీక్షా ప్రయోగశాలలను ఏర్పాటు చేసి వ్యాధుల నిర్ధారణ, నీటి పరీక్షలు మరియు సాంకేతిక సహాయాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి, ఎగుమతుల పెరుగుదల మరియు లక్షలాది కుటుంబాల జీవనోపాధికి ఆక్వా రంగం కీలకంగా మారిన నేపథ్యంలో, రైతుల సంక్షేమం కోసం అవసరమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు గారిని ఎమ్మెల్సీ సోము వీర్రాజు కోరారు.

## 'దున్నేవాడిదే భూమి' నినాదాన్ని సాకారం చేసిన ప్రజానాయకుడు చంద్ర

**- చంద్ర స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి**

**- సీపీఐ - సామాజిక న్యాయ సాధనకు చంద్ర ఆశయాలే మార్గదర్శకం**

నరసరావుపేటలో చంద్ర రాజేశ్వరరావు 112వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**నరసరావుపేట** :చంద్ర రాజేశ్వరరావు ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకాలని, యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సామాజిక న్యాయం, ప్రజా హక్కుల సాధన కోసం కృషి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహంకాళి సుబ్బారావు పిలుపునిచ్చారు. భూ పోరాట యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు, భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 112వ జయంతి సందర్భంగా శనివారం నరసరావుపేట పట్టణంలోని అవ్వారి భవన్నారాయణ భవన్ నందు సీపీఐ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ, పేదల హక్కులు, భూమిలేని రైతుల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన మహానేత చంద్ర రాజేశ్వరరావు అని కొనియాడారు. "దున్నేవాడిదే భూమి" అనే నినాదంతో లక్షలాది ఎకరాల భూమిని పేదలకు అందించేందుకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా 28 సంవత్సరాలపాటు సేవలందించి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రాజేశ్వరరావు సామ్రాజ్యవాద వ్యతిరేక, శాంతి ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా "ఆర్డర్ ఆఫ్ లెనిన్" సహా పలు అంతర్జాతీయ పురస్కారాలు లభించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చంద్ర రాజేశ్వరరావు ఆశయాలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని, వాటి సాధన కోసం యువత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. దేశంలో పెరుగుతున్న ధరలు, రైతు వ్యతిరేక విధానాలు, ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన నరసరావుపేట పట్టణంలో రాస్తారోకో జరిగే కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీను నాయక్, ఎఐటియుసి సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ చిన్న జాన్ షైదా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏరియా కార్యదర్శి చేపూరి నాగేశ్వరరావు, గిరిజన సమాఖ్య నాయకులు కొయ్య శీను, రాంబాబు నాయక్, సిపిఐ నాయకులు దుర్గి బ్రహ్మయ్య, ఎస్ శాంసన్, అబ్రహం, ముప్పాళ్ళ గురుస్వామి, గుందా మరియ బాబు, చందు, సూర్య, హేమంత్ తదితరులు పాల్గొన్నారు

## ఒంటరి మహిళపై అత్యాచారం

**- నిందితులు ఇరువురు అన్నదమ్ముల అరెస్ట్**

**నకరికల్లు** పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చేజర్ల గ్రామ శివారులో ఒంటరి మహిళపై పలుమార్లు అత్యాచారం చేసిన కేసులో నిందితులైన కొత్తపల్లి సుధాకర్, అతని సోదరుడు శ్రీనును పోలీసులు అరెస్ట్ చేశారు. సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సీఐ పి. కిరణ్ ఆధ్వర్యంలో నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. ప్రధాన నిందితుడు సుధాకర్‌పై గతంలోనూ మహిళల వేధింపులు, మోసం కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ కిరణ్ హెచ్చరించారు.

### బొల్లా బ్రహ్మనాయుడు అరెస్టుపై కాసు ఖండన

**నరసరావుపేట** పల్నాడు జిల్లా వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా అరెస్టుపై గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాసు మహేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, బొల్లా బ్రహ్మనాయుడు స్వయంకృషితో ఎదిగిన వ్యక్తి అని, ఎమ్మెల్యేగా విశేష సేవలు అందించిన వ్యక్తి అని అన్నారు. బ్రహ్మనాయుడు అరెస్టు వెనుక ఆంధ్ర మంత్రుల వత్తిళ్లు ఉన్నాయని కాసు మహేష్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. బొల్లా బ్రహ్మనాయుడు అరెస్టు వెనక జరిగిన కుట్రలన్నీ బయటకు వస్తాయని అన్నారు. కుట్రలన్నీ ఛేదించుకొని త్వరలోనే బొల్లా బ్రహ్మనాయుడు నిర్దోషిగా బయటికి వస్తారని కాసు మహేష్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

### మానసిక వికలాంగ బాలికపై

## యువకుడు అత్యాచారం

**- యువకుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు**

**పిడుగురాళ్ల** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన యువకుడు మండలంలోని ఓ గ్రామానికి చెందిన మానసిక వికలాంగ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఆరోగ్యం బాగో లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లగా, ఆమె గర్భం దాల్చినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఈ ఘటనపై కుటుంబ సభ్యులు శుక్రవారం పిడుగురాళ్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై బి. శివ నాగరాజు ఫోక్సో కేసు నమోదు నమోదు చేసి బాలికను నరసారావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. గురజాల డీఎస్పీ ఉమామహేశ్వరరావు ఈ కేసు పై విచారణ చేపట్టారు.

### హాస్పిటల్ భవనంపై నుంచి పడి

## కార్మికుడు మృతి

**పిడుగురాళ్ల** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం కామేపల్లి గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనంపై నుండి కింద పడి మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు కారణంగా అదుపు కోల్పోయి పైకప్పు నుంచి కింద పడిపోయిన తాడికొండకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఆకుతోట గోపి ( 29) అక్కడకక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పిడుగురాళ్ల పట్టణ ఎస్ ఐ ఎం. మోహన్ తెలిపారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు"

**- మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్వర్యంలో వైసీపీ నిరసన**

**దేవీపట్నం మండలం.** టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో వైసీపీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. దేవీపట్నం మండల కేంద్రంలో వందలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ "ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీల పేరుతో ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రజలను నిలువునా మోసం చేశారు. తల్లికి వందనం ఏది? రైతు భరోసా ఏమైంది?

ఉచిత బస్సు హామీ మరిచారా? ఫీజు రీయింబర్స్‌మెంట్, అమ్మ ఒడి పథకాలను నీరుగార్చి పేదలను రోడ్డున పడేశారు. ఇది ముమ్మాటికీ ప్రజలకు చేసిన వెన్నుపోటే" అని ధ్వజమెత్తారు.ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపిస్తూ కార్యకర్తలు ప్రభుత్వ మేనిఫెస్టో ప్రతులను దహనం చేశారు. "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళు" అని రాసి ఉన్న బ్యానర్లతో, ప్లకార్డులతో నిరసనకారులు ర్యాలీ నిర్వహించారు. ధనలక్ష్మి డిమాండ్ చేస్తూ "పెరిగిన విద్యుత్ చార్జీలు, నిత్యావసర ధరలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు వెంటనే అమలు చేయాలి. లేకపోతే వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, మహిళలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'సత్తెంద్రుడు మారుదు వానిలై'

# మూవీ రివ్యూ!



కోలీవుడ్ కథానాయకులలో 'జై' తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నాడు. తన బాడీ లాంగ్వేజ్ కి తగిన పాత్రలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. తమిళంలో ఆయన చేసిన సినిమానే 'సత్తెంద్రుడు మారుదు వానిలై'. మీనాక్షి గోవిందరాజన్ కథానాయికగా నటించిన ఈ సినిమా, ఒక రొమాంటిక్ థ్రిల్లర్. బాబు విజయ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, మే 15వ తేదీన థియేటర్లకు వచ్చింది. ఈ నెల 5వ తేదీ నుంచి 'ఆహా'లో స్ట్రీమింగ్ అవుతోంది. జానకి (మీనాక్షి గోవిందరాజన్) మంచి విద్యావంతురాలు .. అందమైన యువతి. ఆమెపై ఒక రాజకీయనాయకుడి కన్ను పడుతుంది. దాంతో అతను తెలివిగా ఒక పథకం వేస్తాడు. జానకి తండ్రికి కూడా పదవిని కట్టబెట్టి, అందుకు బదులుగా ఆమెను తనకిచ్చి పెళ్లి చేయమని కోరతాడు. అందుకు జానకి తండ్రి సిద్ధమవడంతో, అది ఇష్టం లేని ఆమె ఇల్లొదిలి వెళ్లిపోతుంది. ఆ సమయంలోనే ఆమెకి దగ్గర కావడానికి రణేశ్ ప్రయత్నిస్తూ ఉంటాడు. జానకి పేరుతో 300 ఎకరాల భూమి ఉంటుంది. అందుకోసమే రణేశ్ ఆమెను వలలోకి లాగే ప్రయత్నం చేస్తుంటాడు. అతను స్వార్థంతోనే తన పట్ల ప్రేమను నటిస్తున్నాడని గ్రహించిన జానకికి, అదే సమయంలో రామచంద్రన్ (జై) పరిచయమవుతాడు. రణేశ్ టార్చర్ నుంచి తప్పించుకోవడం కోసం ఆమె రామచంద్రన్ ను వివాహం చేసుకుంటుంది. రామచంద్రన్ అనాథగా ఒక శరణాలయంలో పెరుగుతాడు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తూ ఉంటాడు. జానకితో హనీమూన్ కి వెళ్లిన అతను అక్కడ సరదాగా గడుపుతాడు. అక్కడే అతను తొలిసారిగా 'చక్రవర్తి' (గరుడ రామ్) ను చూస్తాడు. చక్రవర్తి చేతిలో చాలా రిసార్ట్స్ ఉంటాయి. కొత్త జంటలకు ఆఫర్ పేరుతో రిసార్ట్స్ నిర్వహిస్తూ ఉంటాడు. పడక గదుల్లోని శృంగార సన్నివేశాలను రహస్య కెమెరాలతో చిత్రీకరించి, ఆ వీడియోస్ తో కోట్ల రూపాయల బిజినెస్ చేస్తుంటాడు. చక్రవర్తి చేసే బిజినెస్ .. అతని చేతిలో తమ వీడియో కూడా ఉందనే విషయం రామచంద్రన్ కి తెలుస్తుంది. అప్పుడు అతను ఏం చేస్తాడు? అతని కారణంగా జానకి ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటుంది? అనేది మిగతా కథ.

వయసుమళ్లిన ఒక రాజకీయనాయకుడికి రెండో భార్యగా వెళ్లడం ఇష్టం లేని జానకి, ఇల్లొదిలి వెళ్లిపోతుంది. ప్రేమ పేరుతో మోసం చేయడానికి ప్రయత్నించిన ఒక యువకుడి నుంచి తప్పించుకోవడం కోసం, ఆమె రామచంద్రన్ చేయందుకుంటుంది. అతను అనాథ అని తెలిసి ఆమె పెద్దగా ఆశ్చర్యపోదు. కానీ ఆమె ఒక రాజకీయనాయకుడి కూతురని తెలిసి అతను షాక్ అవుతాడు. హనీమూన్ కి వెళ్లిన ఈ జంట ఎలాంటి చిక్కుల్లో పడతారనే ఒక ఆసక్తికరమైన అంశం చుట్టూ ఈ కథ నడుస్తుంది. అందం కోసం .. ఆస్తుల కోసం తనకి ఎరవేసిన వారి బారి నుంచి తప్పించుకున్న ఒక యువతి, ఒక అనాథ యువకుడిని నమ్మి పెళ్లి చేసుకుంటుంది. అయితే అనుకోకుండా ఈ కొత్త జంట ఒక ఉచ్చులో చిక్కుకుంటుంది. అందులో నుంచి బయటపడటానికి వాళ్లు ఏం చేస్తారు? ఎలా చేస్తారు? అనే ఆసక్తికరమైన మలుపులతో ఈ కథను అల్లుకుంటూ వెళ్లారు. ఈ కథలో .. పదవి కోసం కూతురికి వయసుమళ్లిన వ్యక్తితో పెళ్లి చేయడానికి సిద్ధపడిన జానకి తండ్రి ఒక విలన్ గా కనిపిస్తాడు. ఆస్తిపాస్తుల కోసం జానకి చుట్టూ వల పన్నడానికి ప్రయత్నించిన రణేశ్ మరో విలన్ గా అనిపిస్తాడు. ఇక కొత్త జంటల శృంగార సన్నివేశాలను రహస్యంగా చిత్రీకరించి, సొమ్ము చేసుకునే అసలైన ప్రతినాయకుడిగా చక్రవర్తి కనిపిస్తాడు. నిజానికీ ఈ మూడు ట్రాకులు ఆసక్తికరమైనవే. కానీ తెరపై వాటి ఆవిష్కరణ ఉత్కంఠభరితంగా జరగలేదని అనిపిస్తుంది. హీరో - హీరోయిన్ మధ్య ప్రేమ కుదరడానికీ .. ముదరడానికే ఎన్నో రకాల సన్నివేశాలను డిజైన్ చేసుకోవచ్చు. కానీ అలాంటి కొత్తదనంతో పనిలేకుండా .. వాళ్ల ప్రేమాయణం మొదలవకుండానే పెళ్లైపోతుంది. హీరో గతం తాలుకు పరిస్థితులు .. హీరోయిన్ .. ఆమె తండ్రి, హీరోయిన్ ఆమె బాయ్ ఫ్రెండ్ .. హీరో - విలన్ .. ఈ పాత్రల మధ్య బలమైన ఘర్షణ .. సంఘర్షణకి అవకాశం ఉంది. కానీ దర్శకుడు ఆ విషయాలను గురించి పెద్దగా పట్టించుకోలేదు. ఆఫీసులో తనకి రావలసిన ప్రమోషన్ ను కొట్టేసిన హీరోపై అక్కసు చూపించే పాత్రలో యోగిబాబుతో మంచి కామెడీని క్రియేట్ చేయవచ్చు. కానీ ఆ పాత్ర కూడా చప్పగా సాగుతూ, ఉత్సాహంతో ఎదురుచూస్తున్న ప్రేక్షకులను నీరు గార్చేస్తూ ఉంటుంది. కథ ఏదైనా క్లైమాక్స్ లో కాస్త హడావిడి చేయడం సాధారణమైన విషయమే కాబట్టి, అలాంటి ఒక హడావిడి ఇందులోనూ కనిపిస్తుంది. కాకపోతే ఇది కూడా ప్రభావితం చేయలేకపోతోంది. రిచర్డ్ ఫొటోగ్రఫీ .. డార్లింగ్ రిచర్డ్ సన్ ఎడిటింగ్ ఓ మాదిరిగా అనిపిస్తాయి. గిరీశ్ గోపాలకృష్ణన్ నేపథ్య సంగీతం, సన్నివేశాలతో .. సందర్భాలతో సంబంధం లేకుండా కొనసాగుతుంది. ఇక నటీనటుల నటన గురించి చెప్పుకునే స్థాయిలో వాళ్ల పాత్రలను డిజైన్ చేయలేదు. లవ్ .. రొమాన్స్ .. కామెడీ .. యాక్షన్ .. ఇలా ఏ కోణం లో నుంచి చూసినా మెప్పించ లేకపోయిన కంటెంట్ గా ఈ సినిమాను గురించి చెప్పుకోవలసి ఉంటుంది.



# 'పెద్ది' సినిమాలో గ్లామర్ అరాచకం

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ.. సినిమాలో హీరోయిన్ పాత్రను చూపించిన విధానంపై సోషల్ మీడియాలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. సినిమాలో హీరోయిన్ జాన్వీ కపూర్ (అచ్చియమ్మ పాత్ర)ను కేవలం గ్లామర్ వస్తువుగా, అత్యంత అసభ్యకరమైన కెమెరా యాంగిల్స్‌తో చూపించారంటూ ప్రేక్షకులు మండిపడుతున్నారు. ఈ వివాదం నడుస్తుండగానే.. గతంలో హైపర్‌సెక్సువలైజేషన్, మహిళల అంగీకారంపై జాన్వీ కపూర్ చేసిన పాత ఇంటర్వ్యూ వ్యాఖ్యలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.జూన్ 4న విడుదలైన 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్ నటన, ఏఆర్ రెహమాన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కు మంచి మార్కులు పడినప్పటికీ.. లవ్ ట్రాక్, హీరోయిన్ పాత్ర రాసిన విధానంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా ఒక సీన్‌లో హీరో ఆమె కళ్లు, పెదాలను వర్ణిస్తుంటే.. కెమెరా మాత్రం ఆమె ఎద భాగం, నడుమును క్లోజప్‌లో చూపించడంపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "కళ్లు, పెదాలు అంటే ఏంటో తెలియని అంత క్లూలెస్ ఎడిటరా మీరు?" అంటూ నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.ఈ బ్యాక్‌లాష్ మధ్య, గత ఏప్రిల్‌లో రాజ్ శమాని పాడ్‌కాస్ట్‌లో జాన్వీ కపూర్ మాట్లాడిన వీడియో క్లిప్ తెరపైకి వచ్చింది. "నా ప్రమేయం లేదా అంగీకారం లేకుండా నన్ను కేవలం సెక్సువలైజ్డ్ (లైంగిక వస్తువుగా) మార్చడాన్ని నేను అస్సలు అంగీకరించను. అది నా వ్యక్తిగత పరిధిని ఉల్లంఘించడమే. సెట్స్‌లో ఉన్నప్పుడు 'ఇది కుదరదు' (యే నహీ చలేగా) అని మన సరిహద్దులను గట్టిగా చెప్పగలగాలి" అని జాన్వీ ఆ ఇంటర్వ్యూలో పేర్కొంది. ఈ పాత వ్యాఖ్యలను ఇప్పుడు 'పెద్ది' సినిమా సీన్లతో పోలుస్తూ నెటిజన్లు మేకర్స్‌ను కడిగిపారేస్తున్నారు.మరోవైపు, ఇన్స్టాగ్రామ్‌లో "భారతీయ సినిమాలో ఒక లీడ్ హీరోయిన్‌కు జరిగిన అత్యంత ఖరీదైన అవమానం 'పెద్ది'" అంటూ వచ్చిన ఒక సుదీర్ఘమైన పోస్ట్‌ను స్వయంగా జాన్వీ కపూర్ 'లైక్' చేయడం విశేషం.

పోస్ట్ ప్రొడక్షన్ సమయంలో ఈ సీన్ల గురించి జాన్వీ అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. డైరెక్టర్ బాక్సాఫీస్ నంబర్ల కోసం ఆమె అంగీకారాన్ని పక్కనపెట్టి ఫైనల్ ఎడిట్‌లో ఆ సీన్లను ఉంచేశారని ఆ పోస్ట్‌లో రాశారు. దీనిని జాన్వీ లైక్ చేయడంతో ఆమె కూడా దర్శకుడిపై అసంతృప్తితో ఉందనే విషయం స్పష్టమైంది.ఈ వివాదంపై దర్శకుడు బుచ్చిబాబు స్పందిస్తూ.. ప్రేక్షకుల నుంచి ఈ స్థాయిలో వ్యతిరేకత వస్తుందని తాను అస్సలు ఊహించలేదని అంగీకరించారు. "మేము స్క్రీన్‌పై చూపించాలనుకున్న రొమాన్స్ ట్రాక్ వేరు.. కానీ అది థియేటర్లలో ప్రేక్షకులకు వేరేలా కన్పించి అసౌకర్యాన్ని కలిగించింది. భవిష్యత్తులో మహిళల పాత్రలను చూపించేటప్పుడు మరింత జాగ్రత్తగా, సెన్సిటివ్‌గా వ్యవహరిస్తాం" అని ఆయన పేర్కొన్నారు.

# 'పెద్ది' వివాదం..

## సినిమాల ప్రభావంపై నటి అనసూయ సంచలన వ్యాఖ్యలు!



రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వచ్చిన 'పెద్ది' సినిమా ఇటీవల వివాదంగా మారిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ పాత్రను కేవలం గ్లామర్ కోసమే వాడరంటూ పెద్ది చిత్రయూనిట్‌పై విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ వివాదంపై ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ పరోక్షంగా స్పందించింది. సినిమా అనేది సమాజానికి ప్రతిబింబం మాత్రమేనని సమాజాన్ని మార్చాల్సిన పూర్తి బాధ్యత సినిమాలపైనే పెట్టకూడదని అనసూయ అన్నారు. సినిమాలో ఏది మంచి, ఏది చెడు అని తెలుసుకునే తెలివి ప్రేక్షకులకు ఉండాలని.. సినిమాలను చూసి పిల్లలను పెంచడం కరెక్ట్ కాదని ఆమె చెప్పారు. అదే సమయంలో, కథలు రాసే రచయితలు, దర్శకులు కూడా తమ బాధ్యతను మర్చిపోకూడదని.. ఎందుకంటే సమాజంలో ప్రజల ఆలోచనలను, ప్రవర్తనను మార్చే శక్తి సినిమాకు ఖచ్చితంగా ఉందని గుర్తుచేశారు. ఒకప్పుడు సినిమాల్లో హీరో అంటే మంచివాడని, విలన్ అంటే చెడ్డవాడని అందరికీ స్పష్టంగా తెలిసేదని.. కానీ ఈ రోజుల్లో పాత్రలు చాలా గందరగోళంగా మారిపోయాయని ఆమె ఆందోళన పడ్డారు. సినిమాలో ఒక చెడును కేవలం చూపించారా? లేక ఆ చెడునే గొప్పగా చేసి చూపించారా? అనే తేడా ప్రేక్షకులకు అర్థం కాకుండా పోతోందని అన్నారు. తాను ఇలాంటి విషయాలపై మాట్లాడినప్పుడు కొందరు తనను తప్పుబడుతుంటారని.. కానీ తన ఉద్దేశం సినిమాలను ఆపడం కాదని, సమాజం పట్ల అందరికీ ఒక బాధ్యత ఉండాలనేదే తన తాపత్రయమని చెప్పారు. సినిమా తీసేవాళ్లకు, చూసేవాళ్లకు అందరికీ ఈ బాధ్యత వర్తిస్తుందన్నారు. తాను ఎప్పుడూ ఇలాంటి సిద్ధాంతాలనే నమ్ముతానని.. గతంలో ఒక పెద్ద టీవీ షో నుండి తప్పుకోవడానికి కూడా ఇదే కారణమని అనసూయ చెప్పారు. తన అభిప్రాయాల వల్ల షో టీమ్ క్రియేటివిటీ దెబ్బతింటుందని కొందరు అన్నారని.. ఆ తర్వాత ఇండస్ట్రీలో తనకు టాలెంట్ ఉన్నా కూడా సరైన అవకాశాలు రాక ఎన్నో ఇబ్బందులు పడ్డానని తెలిపారు. అయినా సరే తాను నమ్మిన నిజం కోసం నిలబడటంలో ఎప్పుడూ వెనకడుగు వేయలేదని స్పష్టం చేశారు. సినిమాల్లోని తప్పులను ఎత్తిచూపుతూ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్న నెటిజన్లను ఆమె మెచ్చుకున్నారు. తప్పును ప్రశ్నించడం అంటే సినిమా స్వేచ్ఛను అడ్డుకోవడం కాదని, అది సమాజంలో ఒక మంచి మార్పుకు దారితీస్తుందని చెప్పారు. సినిమా తీసే స్వేచ్ఛ ఎంత ముఖ్యమో, సమాజం పట్ల బాధ్యత కూడా అంతే ముఖ్యమని.. ఇకనైనా సినిమా వాళ్లు, చూసే ప్రేక్షకులు అందరూ మరింత బాధ్యతగా ఉంటారని ఆశిస్తున్నట్లు అనసూయ చెప్పారు.

# జెన్‌జీ ప్రేమకథగా మొహబ్బత్



సంతోష్ కల్వచర్ల, శ్రేయాసి సేన్ జంటగా రూపొందుతున్న యువతరం ప్రేమకథ 'మొహబ్బత్'. మ్యాక్ దర్శకత్వంలో అఫ్రోజ్ షేక్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది.

ముహూర్తపు సన్నివేశానికి శాసనసభ్యుడు నవీన్ యాదవ్ క్లాప్‌నివ్వగా, చిత్రనిర్మాత అఫ్రోజ్ షేక్ కెమెరా స్విచాన్ చేశారు. నవీన్ యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్ సినిమాకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని లాంచ్ చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఎమోషనల్ యూత్‌ఫుల్ జెన్‌జీ సినిమా ఇదని దర్శకుడు మ్యాక్ తెలిపారు. నిర్మాతగా తన తొలి ప్రయత్నం తప్పక సఫలం అవుతుందనే నమ్మకాన్ని నిర్మాత అఫ్రోజ్ షేక్ వ్యక్తం చేశారు. ఇంకా హీరోహీరోయిన్లతో పాటు రచయిత కలాం కూడా మాట్లాడారు. అజయ్ ఘోష్, సాత్విక్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: వైఎస్ కృష్ణ, సంగీతం: సునీల్ కశ్యప్, నిర్మాణం: ఏబీఎస్ ప్రొడక్షన్స్.

# అదే అలవాటుగా మారింది!



వింత పోకడలు, విచిత్రమైన అభిరుచులు మనుషుల్లో కామన్. బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ ఆహారపు అలవాట్లు వింటే మరీ విడ్డూరం అనిపించక మానదు. ఈ ముద్దుగుమ్మ అన్నంలో ఐస్‌క్రీమ్ కలుపుకొని తింటుందట. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని తానే స్వయంగా చెప్పింది. 'ఈ అలవాటు నా ఫ్రెండ్ నుంచి నాకు వచ్చింది. తను ఓ సారి రైస్‌లో ఐస్‌క్రీమ్ కలుపుకొని తినడం చూశాను. చూసిన దాన్ని చూసినట్టుగా ఉండక, ఇంటికెళ్లి ట్రై చేశాను. నిజం చెబుతున్నాను.. ఆ టేస్ట్ చాలా కొత్తగా అనిపించింది. నిదానంగా అది అలవాటుగా మారింది. నాకు నచ్చిందని అందరికీ నచ్చాలని లేదు' అంటూ చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్. ఇది విన్నవారంతా 'అన్నంలో ఐస్‌క్రీమ్ కలుపుకొని తినడమేంటి?.. పిచ్చికాకపోతే..' అంటూ కామెంట్లు పెడుతున్నారు. కొందరైతే.. 'ట్రై చేస్తే తప్పేంటి?' అని కూడా అంటున్నారు. జిహ్వాకో రుచి, పుర్రెకో బుద్ధి అని ఊరికే అనలేదు!

# నాణ్యమైన విత్తనాలే రైతులకు అందించాలి.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను సరఫరా చేయాలి: మంత్రి సీతక్క.



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 06 (భారత శక్తి): నాణ్యమైన విత్తనాలే రైతులకు అందించాలని, విత్తనాల నాణ్యతపై రాజీ పడే ప్రసక్తే లేదని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, రైతులను నష్టాలకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తప్పవని, ఎరువులు, విత్తనాల సరఫరాలో పారదర్శకత పాటిస్తూ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను సరఫరా చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనములు, ఎరువులు, పురుగు మందుల డీలర్ల శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విత్తన కంపెనీలు, డీలర్లు, ఆర్గనైజర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రైతులకు విక్రయించే విత్తనాల నాణ్యతపై ఎలాంటి రాజీ పడకూడదని, ప్రతి లావాదేవీకి సంబంధించి పూర్తి వివరాలతో పారదర్శక ఒప్పందాలు ఉండాలని తెలిపారు. గతంలో కల్తీ విత్తనాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయిన ఘటనలు జిల్లాలో చోటుచేసుకున్నాయని గుర్తు చేస్తూ, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కంపెనీ యాజమాన్యాలు, డీలర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. రైతుల నష్టాలకు కారణమయ్యే నాసిరకం, నకిలీ విత్తనాల విక్రయాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. విత్తనాల చట్టం ప్రకారం అన్ని నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, వ్యవసాయ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. విత్తన కంపెనీలు జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా స్థానిక స్థాయిలో నియామకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని, వారి జీవితాలతో ముడిపడిన వ్యవసాయ రంగంలో నిర్లక్ష్యానికి తావులేదని పేర్కొన్నారు.

రైతులకు నష్టం కలిగించే చర్యలు చివరికి సమాజానికే నష్టాన్ని కలిగిస్తాయని, అందరూ నైతిక బాధ్యతతో వ్యవహరించి రైతుల విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. వర్షాకాల వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రైతులకు ఎరువులు, విత్తనాలు ఎలాంటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పట్టాలు లేని రైతుల పరిస్థితిని ప్రత్యేకంగా గుర్తించి, వారికి కూడా ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టాలు లేని రైతుల సంఖ్యపై మండలాల వారీగా అంచనా వేసి వారిని కూడా వ్యవసాయ సేవల పరిధిలోకి తీసుకురావాలని అన్నారు. రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ విధానాలు, తాత్కాలిక నమోదు వంటి సౌకర్యాలపై విస్తృత అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో రైతులకు పూర్తి సమాచారం చేరేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో ఎరువుల కొనుగోళ్ల విషయంలో అపోహలు, అనవసర నిల్వలు ఏర్పడిన నేపథ్యంలో ఈసారి ముందస్తు ప్రణాళికతో అవసరాలను అంచనా వేసి సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే మండలాల వారీగా డీలర్లు, వ్యవసాయ అధికారులతో సమావేశాలు నిర్వహించి రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాలు, ఎరువుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల వారీగా పంటల విస్తీర్ణం, రైతుల సంఖ్య, అవసరమైన ఎరువుల పరిమాణంపై స్పష్టమైన వివరాలు సిద్ధం చేసి, ఎలాంటి కొరత లేదా కృత్రిమ కొరత పరిస్థితులు తలెత్తకుండా పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో పారదర్శకత, సమన్వయం, ముందస్తు ప్రణాళిక ఎంతో ముఖ్యమని రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతుల సంక్షేమం, పంటల విజయవంతమైన సాగు ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

**అనంతరం మంత్రి సీతక్క జిల్లా ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.**

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లాలో చేపడుతున్న సీసీ రోడ్లు, మహిళా సంఘాల భవనాలు తదితర అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, మహిళా సంఘాల భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేసి బిల్లుల అప్‌లోడ్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని, అలాగే రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధికి కేటాయించిన ప్రతి రూపాయి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా వినియోగించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

ముందుగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ డీలర్లకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, నకిలీ పురుగుల మందులు అమ్మ వద్దని , ప్రతి మండలంలో విత్తనాలు, ఎరువుల సరఫరాను పర్యవేక్షించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వానకాలం సాగును విజయవంతం చేయడమే అందరి ఉమ్మడి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ., సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, డీలర్లు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ ఏజెంట్స్ శిక్షణ కార్యక్రమం




జనగామ (భారతశక్తి) జూన్ 6: రఘునాథపల్లి మండలం నీడిగొండ లోని సత్య సాయి కన్వెన్షన్ లో నిర్వహించిన స్టేషన్ నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవల్ ఏజెంట్స్ శిక్షణ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ఎన్నికల పైనే ఆధారపడి ఉందని ఎన్నికలు సక్రమంగా జరిగితేనే ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం కలుగుతుందని అన్నారు. అప్పుడే ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు చేసి ప్రభుత్వాలను ఎన్నుకుంటారని తెలిపారు. కానీ కేంద్రంలో ఉన్న ఎన్డిఏ ప్రభుత్వం అధికారాన్ని నిలబెట్టుకోవడానికి కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుందని ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రతీ పక్షాల అనుకూల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ జరిగిన మూడు రాష్ట్రాలలో ఎన్నికలలో ముగ్గురు ముఖ్యమంత్రులు ఓడిపోయారని వెల్లడించారు. దీని ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రతిపక్షాల అనుకూల ఓట్లను తొలగించి బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తోందని తెలిపారు. ఈ మధ్య తెలంగాణ బీజేపీ నాయకులు మా తర్వాత టార్గెట్ తెలంగాణ అని అంటున్నారని దానికి కారణం మన తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ జరగడమేనని పేర్కొన్నారు. ఈ ఓటర్ల జాబితా సవరణ పట్ల ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా బూత్ లెవల్ ఏజెంట్స్ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తోందని ఈ రోజు రాష్ట్రంలోని ఏ గ్రామానికి వెళ్లిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కనిపిస్తున్నాయని తెలిపారు. అలాగే పేద ప్రజల ఆకలిని గుర్తించి దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే నని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ బలం పెరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికల తర్వాత జరిగిన ఎంపీ, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకకు నిదర్శనం అని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి 1420కోట్ల నిధులతో పనులు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో సాగునీరు, విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పని చేస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక వరి ధాన్యం దిగుబడి వచ్చిన నియోజకవర్గం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అని దీనికి కారణం దేవాదుల ద్వారా ప్రతీ గ్రామానికి సాగు నీరు అందించడమేనని తెలిపారు. ఒకప్పుడు తాగు నీరు లేక వలసలు వెళ్లిన నియోజకవర్గం ఇప్పుడు అత్యధిక ధాన్యం దిగుబడి అందించే నియోజకవర్గంగా ఎదగడం గర్వంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టేందుకు 7 33/11 కేవి సబ్ స్టేషన్లు నిర్మాణం చేపట్టినట్లు వీటికి ఈ నెల 9న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క గారు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధిగా అవకాశం వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తూ అవినీతి లేకుండా ప్రజలకు సేవ చేసినప్పుడే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండే గుణాన్ని అలవార్చుకోవాలని సూచించారు. కొంతమంది పదవులలో ఉన్నవారే పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారని అలాంటి వారిని పక్కన పెట్టి పార్టీ జెండా మోసే వారికే అవకాశాలు దక్కుతాయాన్ని స్పష్టం చేశారు. మండల, గ్రామ, ఇందిరమ్మ కమిటీలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. నేను తప్పు చేయను తప్పు చేసేవారిని సహించనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దుద్దిళ్ల శ్రీనివాస్, బూత్ లెవల్ ఏజెంట్స్ ట్రైనర్ పి. రాజశేఖరరెడ్డి, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపాలిటీ ఛైర్మన్ తాటికొండ వినయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, అలాగే జనగామ, హనుమకొండ జిల్లాల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మరియు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, పీఏసీఎస్ ఛైర్మన్లు, దేవస్థాన కమిటీ ఛైర్మన్లు, బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుని కుటుంబనికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం.



రేగొండ, జూన్ 06 (భారత శక్తి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వార్డ్ సభ్యురాలు భర్త కనుకుంట్ల గోపి ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందగా వారి కుటుంబనికి గ్రామానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మృతుడు గోపి కుటుంబం సభ్యులకి ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు. ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందిన గోపి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసే వాడని గోపి మృతి చెందడం చాలా బాధ కరంగా ఉందన్నారు. తండ్రి కొడుకులు రెండు రోజుల్లో మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, తీవ్రంగా చింతిస్తున్నారని తెలిపారు. కనుకుంట్ల గోపి కుటుంబనికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో మద్ది శంకర్, ముదుతన పల్లి శంకర్, ముదుతన పల్లి శ్రీనివాస్, ముదుతన పల్లి శంకరయ్య, మద్ది సురేంద్రర్, నాగపూరి శంకరయ్య, నాగపూరి శ్రీధర్, ముదుతన పల్లి రాజు, తోట రఘు, గుర్రల రవి, కానుగంటి కర్ణాకర్, మొట్టే కుమార స్వామి, మొట్టే దేవేందర్, బుద్దె రఘు, అల్లే దేవేందర్, గటికే ప్రకాష్, మద్ది రమేష్ బాబు, మంచిపెల్లి రవి బండారి జనార్ధన్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

**- జూన్ 9న జరిగే వామపక్షాల రాస్తారోకోను జయప్రదం చేయండి:వామపక్షాలు**

**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు పట్టణంలో కేంద్ర ప్రభుత్వం నిరంతరం పెంచుతున్న పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరల వల్ల సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెరిగిన ఇంధన ధరల ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరిగి ప్రజల జీవనం భారంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టనున్న రాస్తారోకో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శనివారం సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న అధ్యక్షతన జరిగిన సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకుల సమావేశం పిలుపునిచ్చింది. సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు గోవిందు,పంపన్న గౌడు,రాజు, మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఆ ప్రయోజనం అందించకుండా అధిక పన్నుల ద్వారా కోట్లాది రూపాయలు వసూలు చేస్తోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు పెరిగి, దాని భారం అన్ని వర్గాల ప్రజలపై పడుతోందన్నారు. అందువల్ల పెంచిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని, గ్యాస్ సిలిండర్ ధరను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం జూన్ 9న నిర్వహించే రాస్తారోకో కార్యక్రమంలో రైతులు, కార్మికులు, మహిళలు, యువత, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు మద్దిలేటి నాయుడు, వీరేష్, మల్లికార్జున, విజయేంద్ర, నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం


**నర్సాపూర్** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో నర్సాపూర్ లోని ఆర్య వైశ్య సంఘం కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణము లో శ్రీ లక్ష్మి సౌభాగ్యవతి కల్వకుంట్ల జ్యోతి మిత్ర బృందం పర్యవేక్షణలో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప, దీప ,నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించి మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను ఈనెల 23వ తారీకు స్థాపన చేయ దలచినామని, మరియు ఆసక్తి గల ఆర్యవైశ్య సంఘం మహిళా బృందం వారు 9948332032 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. నర్సాపూర్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు శ్రీ మల్లేశం మాట్లాడుతూ అధిక మాసంలో పంచమి తిథి రోజు ప్రదోషకాలంలో శివార్చన పార్థివలింగార్చన చేయడం , చేయించడం మిక్కిలి ఆనందం కలగజేసిందని, బాసర క్షేత్రంలో ఈనెల 23న జరిగే మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు హోమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధశర్మ ను నిర్వాహకులు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. దేవాలయ పరిసర కాలిని వాసులు మరియు దేవాలయ ప్రధాన అర్చకులు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హిందూ ఐక్య సంఘం ఆధ్వర్యములో మన గుడి - మన బాధ్యత

**చాగలమర్రి** 500 ఏళ్ల నాటి శ్రీ తిరు వెంగళనాథ దేవాలయం కంపచెట్లతో ముళ్లపదలతో నిండిన చారిత్రాత్మక ఆలయం పరిసరాలు శుభ్రం చేసిన హిందూ ఐక్య సంఘం సభ్యులు. చాగలమర్రి,ఇడమడక పరిసర ప్రాంతాల్లోని శ్రీ తిరువెంగళ నాథ స్వామి వైష్ణవ పురాతన ఆలయం ముళ్ళ కంపలతో చెట్ల పొదలతో నిండిపోయి ఉండటంతో హిందూ ఐక్య సంఘం, ఎస్ఎస్ఎఫ్ , ఆర్ఎస్ఎస్ సభ్యుల పిలుపుమేరకు చాగలమర్రి, ఇడమడక, నగళ్లపాడు గొడిగనూరు, తోడేళ్లపల్లి గ్రామాల ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొని స్వచ్ఛందంగా గుడి పరిసరాలను , ముళ్ళ కంపలను, పొదలను పరిశుభ్రం చేసి గుడికి సున్నం రంగులతో అలంకరించి పండితులు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవ ఫౌండేషన్ జిల్లా సహ కన్వీనర్ సల్లా నాగరాజు , రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు శివశంకర్ దేవాలయ కమిటీ సభ్యులు రమణ , ధర్మకర్తలు చక్రపాణి, జయదేవరెడ్డి, రవీంద్రారెడ్డి , దస్తగిరి , హిందూ సంఘం అధ్యక్షుల జెట్టి రమేష్ , గుత్తి నరసింహులు, వీరంరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, నరసింహారెడ్డి, ఓబులేసు, బాలదస్తగిరి , నవీన్ , పసుల ప్రసాద్ , విజయ్ పాల్గొన్నారు. జెసిబి మరియు డోజర్ ను సహాయంగా పంపించిన గొడిగనూరు ప్రతాపరెడ్డి, ఇడమడక మోహన్ , భోజన వసతులు మరియు రంగుల వసతులు చక్రపాణి, ఉల్లి ప్రసాద్, అశ్వర్ధ నారాయణ కు , సోషల్ మీడియ ఇన్ఫ్లుయన్సర్ తెలుగు అబ్బాయ్ కాంత్ , దర్శన్ వల్లంకొండు , కార్యనిర్వహకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ దేవాలయ పరిశుభ్రత కార్యక్రమాన్ని చూసి కొంతమంది భక్తులు నీటి వసతి కొరకు బోరు , ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు విరాళాలు ప్రకటించారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయించిన బ్లాక్ మార్కెట్ కు తరలించిన కఠిన చర్యలు

**– వ్యవసాయ అధికారి సుమతి.**



**రుద్రవరం** మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న ఎరువులు దుకాణాలలో అధిక ధరలకు వికరించిన బ్లాక్ మార్కెట్ కు తరలించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. శనివారం ఆమె మండలం లోని ఎరువులు పురుగు మందులు విత్తనాల డీలర్స్ కి మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని డీలర్స్ కుడా రైతులకు బిల్లులు ఇవ్వాలని తెలియచేసారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్ లో ఏపీ ఏఐ ఎంఎస్ యాప్ ద్వారానే ఎరువులు పంపిణి చేయాలనీ డీలర్స్ కి తెలియచేసారు. ప్రతి డీలర్ తప్పనిసరిగా బిల్లు బుక్స్ స్టాక్ రిజిస్టర్ ధరల పట్టిక తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. అధిక ధరలకు అమ్మిన బ్లాక్ మార్కెట్ కి తరలించినవారి యొక్క లైసెన్స్ లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎరువులు సరిపడేంత అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని సూచించారు. ఈనెల 8-06-2026 తేదీనుంచి యూరియా మరియు డియేపి డీలర్స్ దగ్గర తమ పొలంలో లో వేసే పంటను అనుగుణంగా ఎరువుల పంపిణి జరుగుతుంది అని తెలిపారు, ప్రతి ఒక్క రైతు తమ ఆధార్ కార్డు ను మరియు రైతు విశిష్ట గుర్తింపు ద్వారా తమకు కేటాయించిన ఎరువులను తీసుకొనుటకు వెసులుబాటు కల్పించారని రైతులు ఇబ్బంది పడకుండా విడతల వారిగా ఎరువులను తీసుకుని తమ పంటలను సాగుచేసుకోవటానికి వ్యవసాయ శాఖ రూపొందించన ఏపీఎంఐపీ యాప్ రైతులకు సులభతరంగా ఎరువులను పంపిణికి సిద్ధం చేసారు. ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారి రాజు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వాసవి పాల్గొన్నారు

## బ్లాక్‌మెయిల్‌తో బలవంతపు వివాహం..

గర్భం దాల్చాక బలవంతపు గర్భస్రావం..

"మాల మాదిగోళ్ల పిల్ల కోడలిగా మాకు వద్దు" అంటూ వేధింపులు..

సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు



ఎల్బీనగర్, జూన్ 06 (భారత శక్తి): నిన్ను గాడంగా ప్రేమించానని, నువ్వు తప్ప ప్రపంచంలో నాకెవ్వరు లేరని, నువ్వు లేకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటూ కల్లబోల్లి మాటలు చెప్పి, కపట ప్రేమతో బ్లాక్‌మెయిల్ చేసి దళిత మహిళను వివాహం చేసుకున్న భర్త రావుల హేమంత్, కొన్నాళ్ళు ఆమెతో కాపురం చేసిన అనంతరం గర్భం దాల్చిన తర్వాత తనను భయపెట్టి, బలవంతపు గర్భస్రావానికి పాల్పడ్డాడని ఓ దళిత మహిళ సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తాను మాదిగ సామాజిక వర్గానికి చెందినందున "మాదిగ పిల్లను మా ఇంటి కోడలిగా అంగీకరించం" అంటూ భర్త కుటుంబ సభ్యులు అవమానాలు, వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించింది. అనంతరం భర్త తనను విడిచి పెట్టి వెళ్లిపోయాడని, వివాహ బంధాన్ని తెంచుకోవాలని డబ్బులు ఆఫర్ చేశారని ఫిర్యాదులో పేర్కొంది.

భర్త రావుల హేమంత్‌తో పాటు అతని కుటుంబ సభ్యులపై మోసం, కుల వివక్ష, వేధింపులు, బలవంతపు గర్భస్రావం తదితర ఆరోపణలతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది.

## సర్కిల్ 12 డీసీ శ్రీకాంత్ ను సత్కరించిన ఆర్కేపురం కాంగ్రెస్ నేతలు



ఎల్బీనగర్, జూన్ 06 (భారత శక్తి): సరూర్ నగర్ జిహెచ్ఎంసి సర్కిల్ 12 డిప్యూటీ కమిషనర్ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన శ్రీకాంత్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్చం అందించి శాలువతో సత్కరించిన ఉమ్మడి శ్రీ రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత యువజన కాంగ్రెస్ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ కి ఉమ్మడి శ్రీ రామకృష్ణాపురం డివిజన్లో ఉన్న సమస్యలను సమస్య పరిశీలించి శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా చూడాలని శానిటేషన్ విషయంలో స్వీపర్ల సంఖ్యను పెంచాలని కోరడం జరిగింది అందుకు డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గట్ల రవీంద్ర శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ కుమార్, ముప్పిడి లింగ స్వామి గౌడ్ ,జెల్లా జగన్నాథం, ఎస్.కె మమ్మద్, పగిళ్ల భూపాల్ రెడ్డి ,బొడ్డుపల్లి మహేందర్, నబీ , రఫీ, రామకృష్ణ గౌడ్, కిరణ్ కుమార్, సాయికుమార్, మంచుకొండ శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, దోర్నాల చంద్రమౌళి, కృష్ణారావు, వెంకట రమణారెడ్డి, ప్రేమ్ నాయక్, కందుకూరి సుదర్శన్, గుణగంటి రమేష్ గౌడ్, మోహన్ రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 06(భారత శక్తి)ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారులకు ఎస్ఐఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై సంబంధిత అధికారులు అందరికీ పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లకు తావు ఉండరాదని చెప్పారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను మొత్తం పారదర్శకంగా నిర్వహించి, నిజమైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలి ఉన్న వారి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి రక్షణ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

### - విద్యా రంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది: సోషల్ జస్టిస్ పార్టీ ధ్వజం.

హయత్ నగర్, జూన్ 6: భారత శక్తి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల అత్యంత నిర్లక్ష్యపూరిత వైఖరి అవలంబిస్తోందని సోషల్ జస్టిస్ పార్టీ ఆరోపించింది. సోమవారం నిర్వహించనున్న 'విద్యార్థుల రక్షణ దీక్ష' కార్యక్రమ పోస్టరును శనివారం ఉదయం హయత్ నగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద ఆవిష్కరించారు.

**- ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి**

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేయడం లేదని విమర్శించారు. ఒక విద్యా సంవత్సరానికి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, జీవో నెంబర్ 7ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం అమలు కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

**- సంక్షోభంలో విద్యా రంగం**

పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కె.వి. గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పాఠశాల, ఉన్నత విద్యలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులో లేకుండా పోతోందని పేర్కొన్నారు. ఫీజుల నియంత్రణ కోసం ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక కమిటీని వేయాలని డిమాండ్ చేశారు.

**- విద్యా రక్షణ పోరాటంలో సోషల్ జస్టిస్ పార్టీ నాయకుల పిలుపు.**




విద్యా రక్షణ పోరాటంలో భాగంగా రూపొందించిన ఒక పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు బోయిని రాఘవేందర్ ముదిరాజ్, కార్యదర్శి ఏర్పుల బాలస్వామి మరియు సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ మహర్షి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. వీరితో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు ఎల్లయ్య, హైడ్రా ఏరియా ఇంచార్జ్ వరంగల్ రమేష్, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ రాపాక వెంకట్, మరియు విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు శ్రీరాముల ప్రదీప్ కూడా ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం రాబోయే సోమవారం నాడు చేపట్టబోయే దీక్షను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# నర్సాపూర్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై సమీక్ష సమావేశం

**-జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి**

**-ఎం.హేమలత...జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, నర్సాపూర్**

మెదక్ జిల్లా నర్సాపూర్, జూన్ 6 (భారత శక్తి న్యూస్): మెదక్ జిల్లా నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో, జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఎం. హేమలత మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన నర్సాపూర్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజీ చేయదగిన కేసుల్లో కక్షిదారులు పరస్పర అవగాహనతో రాజీ కుదుర్చుకునేందుకు అవసరమైన చర్యలపై సంబంధిత పోలీస్ అధికారులతో చర్చించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నర్సాపూర్ కోర్టు పరిధిలో ఉన్న రాజీ చేయదగిన కేసుల్లో ఇరువర్గాలు పరస్పర సహకారంతో సమస్యలను పరిష్కరించుకొని ప్రేమ, అనురాగాలతో కలిసిమెలిసి జీవించాలని ఆమె సూచించారు. లోక్ అదాలత్ ద్వారా వెలువడే తీర్పు అంతిమ తీర్పుగా పరిగణించబడుతుందని తెలిపారు. అలాగే, లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా పోలీస్ అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో నర్సాపూర్ ఎస్ఐ ఏ. రంజిత్ రెడ్డి, కౌడిపల్లి ఎస్ఐ అమరేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎక్సైజ్ ఎస్ఐ అరుణ, చిలప్‌చేడు హెడ్ కానిస్టేబుల్ ఎలియాస్ రెడ్డి, న్యాయవాది బి. స్వరూప రాణి, కోర్టు కానిస్టేబుళ్లు, లీగల్ సర్వీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మహిళల రక్షణకు భరోసా.. 'షీ టీమ్స్': డీసీపీ ఎ.భాస్కర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 6 (భారత శక్తి) మహిళల భద్రత, రక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా షీ టీంను ఏర్పాటు చేసిందని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ తెలిపారు.శనివారం రోజున లక్షట్ పట పట్టణంలోని ఎల్‌కే గార్డెన్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీపీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు, స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి వారం వివిధ శాఖల అధికారులను క్షేత్రస్థాయికి

పంపుతున్నట్లు తెలిపారు.అత్యవసర పరిస్థితులు లేదా భద్రతాపరమైన సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే 100 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.కాల్ వచ్చిన ఐదు నిమిషాల్లోపు పోలీసులు స్పందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రస్తుతం కొంతమంది యువతులు ప్రేమ పేరుతో లేదా ఇతర కారణాలతో మోసపోతున్న ఘటనలు పెరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మహిళలపై వేధింపులు, అసభ్య ప్రవర్తన వంటి ఘటనలు ఎదురైనప్పుడు షీ టీంను సంప్రదించాలని కోరారు.మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేసిన డీసీపీ, ఇటీవల గంజాయి నిల్వ,విక్రయం, వినియోగానికి సంబంధించిన కేసుల్లో సుమారు 70 మందిపై చర్యలు తీసుకున్నట్లు



తెలిపారు.గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న డీసీపీని మున్సిపల్ చైర్‌పర్సన్ దొంత అంజలి నరసయ్య, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్,లక్షెట్టిపేట ఎస్ఐ గోపతి సురేష్, షీ టీం ఎస్ఐ హైమ, ఏవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై సమగ్ర చర్చ

జనగామ (భారతశక్తి) జూన్ 6: దేవరుప్పుల మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆద్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలను భాగస్వామి చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందజేసేలా క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా మన పనితీరు ఉండాలని, గ్రామ అభివృద్ధి, గ్రామ సమస్యల గుర్తింపు, పదకాల అమలులో పారదర్శకత పెంపుకోసం సమగ్ర చర్చ జరిపారు.ఈ కార్యక్రమంలో విద్య శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఆరోగ్యశాఖ అధికారులు,ఉప సర్పంచ్ నర్రా కోమలత, పంచాయతీ సెక్రెటరీ, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9550336688,94405 08078 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy,Executive Editor: M.Venugopal Reddy